అస్సాంలో బీటలు వారిన రహదారి

దేశంలోని పలుచోట్ల భూకంపాలు.. పరుగులు తీసిన జనం

లోపలి పేజీలో..

PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 193 | విజయవాడ, మంగళవారం 14 ఫిబ్రవరి 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 14 February 2023 | Rs

రైల్వే రాయితీలు ఎందుకు ఇవ్వడం లేదు?

- కేంద్రాన్ని ప్రశ్నించిన హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

కోవిడ్ తగ్గిపోయిన తర్వాత కూడా రైళ్లల్లో వృద్ధులకు రాయితీల కల్పనకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కేంద్ర ప్రభుత్వాన్ని హైకోర్టు నిలదీసింది. దీనిపై కౌంటర్ వేయాలని ఆదేశించింది. రైల్వేశాఖ కార్యదర్శికి నోటీసులు జారీ చేసింది. విచారణను ఈ నెల 27కు వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ పికె మిశ్రా, జస్టిస్ ఎన్ జయసూర్యతో కూడిన డివిజన్ బెంచ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. కరోనా సమయంలో వృద్ధులకు టిక్కెట్ల రాయితీలను ఆర్‌టిసి, రైల్వేల్లో రద్దు చేయడంపై శ్రీకాకుళానికి చెందిన జిఎన్ కుమార్ పిల్ దాఖలు చేశారు. కరోనా తగ్గిన తర్వాత రాయితీలను పునరుద్ధరణ చేయలేదన్నారు. సాధారణ పరిస్థితులు నెలకొన్న తర్వాత కూడా రాయితీ ఎందుకు ఇవ్వలేదో కౌంటర్ వేస్తామని కేంద్ర ప్రభుత్వం తరపున డిప్యూటీ సొలిసిటర్ జనరల్ హరినాథ్ పేర్కొన్నారు.

ఆకట్టుకుంటున్న ఏరో ఇండియా

ఆసియాలోనే అతిపెద్ద వైమానిక ప్రదర్శన ప్రారంభించిన ప్రధాని

బెంగళూరు : కర్ణాటకలోని బెంగళూరు వేదికగా ఏరో ఇండియా-2023 ప్రదర్శన అంగరంగ వైభవంగా మొదలైంది. 'ద రన్ వే టు ఏ బిలియన్ ఆపర్చునిటీస్' పేరిట ఈ నెల 17 వరకూ ఐదు రోజులపాటు జరగనున్న ఆసియాలోనే అతిపెద్ద వైమానిక ప్రదర్శనను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సోమవారం ప్రారంభించారు. ఈ ఏడాది రికార్డు స్థాయిలో 98 దేశాలు ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నాయి. 809 రక్షణ, వైమానిక రంగ ప్రదర్శనకారులు తమ విన్యాసాలను ప్రదర్శిస్తున్నారు. భారత్‌లో తయారైన యుద్ధ విమానాలు, తేలికపాటి హెలికాప్టర్ 'ప్రచండ్' అందరి దృష్టిని ఆకట్టుకున్నాయి. యుద్ధవిమానాలు, హెలికాప్టర్‌తో పైలెట్లు చేసిన విన్యాసాలు వీక్షకులను అబ్బురపరిచాయి.

వాయుసేనాధిపతి 'గురుకుల్' ప్రదర్శన

ఈ ఎయిర్‌షోలో భారత వైమానిక దళ అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ విఆర్ చౌదరి పాల్గొన్నారు. స్వయంగా యుద్ధ విమానాన్ని నడిపి 'గురుకుల్' విన్యాసానికి నాయకత్వం వహించారు.

1.25లక్షల కొత్త వ్యవసాయ కనెక్షన్లు

- సమీక్షలో విద్యుత్ శాఖమంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఈ ఏడాది మార్చి నాటికి రాష్ట్రవ్యాప్తంగా 1.25లక్షల వ్యవసాయ కొత్త కనెక్షన్లను ఇవ్వనున్నట్లు విద్యుత్ శాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ఇంధన శాఖ అధికారులతో సచివాలయంలో సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి దరఖాస్తుదారుడికి ఉచిత విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న 100 సబ్‌స్టేషన్లను గడువు నాటికి పూర్తిచేయాలని చెప్పారు. వేసవిలో విద్యుత్ కోతలు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. డిమాండ్‌కు తగినట్లుగా విద్యుత్ ఉత్పాదనకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు. కృష్ణపట్నం, ఎన్టిటిపిఎస్‌లోని కొత్త యూనిట్లను వినియోగంలోకి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు. ప్రస్తుత రోజువారీ డిమాండ్ 210 మిలియన్ యూనిట్లు(ఎంయు) ఉందని తెలిపారు. మార్చి, ఏప్రిల్‌లో ఇది 240 ఎంయుకు చేరుకుంటుందని అంచనా వేశారు. దీనిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ కోతలు లేకుండా విద్యుత్ ఉత్పత్తి, కొనుగోళ్లకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న బొగ్గు నిల్వలను పెంచుకోవాలని చెప్పారు. ప్రైవేట్ సంస్థల నుంచి రావాల్సిన రూ.349కోట్ల బకాయిలపై డిస్కంలు దృష్టి సారించాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 9,979 జగనన్న కాలనీల లేఅవుట్లలో 26.25శాతం విద్యుదీకరణ పూర్తయిందని తెలిపారు.

ప్రజా ఉద్యమాల కేంద్రం

- సిపిఎం రాష్ట్ర కార్యాలయం ప్రారంభంలో ఎం.ఎ.బేబీ, రాఘవులు
- రాష్ట్రంలో సూత్రబద్ధ వైఖరి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పోరాటాలు, ఉద్యమాల నిర్మాణానికి కేంద్రంగా సిపిఎం రాష్ట్ర నూతన కార్యాలయం నిలుస్తుందని పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం.ఎ.బేబీ, బి.వి.రాఘవులు అన్నారు. విజయవాడ రాఘవయ్యపార్కు సమీపంలో నూతనంగా నిర్మించిన సిపిఎం రాష్ట్ర కార్యాలయాన్ని సోమవారం ఉదయం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులుతో కలిసి బేబీ ప్రారంభించారు. అంతకు ముందు పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు పి.మధు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బేబీ మాట్లాడుతూ పార్టీ కార్యాలయం ప్రజాతంత్ర, అభ్యుదయ ఉద్యమాలకు చైతన్య వేదిక అన్నారు. దేశం ఫాసిస్టు ఆర్‌ఎస్‌ఎస్ మార్గదర్శకత్వంలోని బిజెపి చేతుల్లోకి వెళుతోందని తెలిపారు. నేడు దేశం ఎదుర్కొంటోన్న అతిపెద్ద సవాల్ ఇదేనని అన్నారు. వాటికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించే ఉద్యమ శక్తులకు ఈ కార్యాలయం కేంద్రం కావాలన్నారు. కేంద్రం నిరంకుశ విధానాలతో అన్ని రాష్ట్రాలూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. దేశం అదానీ, అంబానీ, మాఫియా చేతుల్లోకి వెళుతోందని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా పెద్దఎత్తున పోరాడాల్సిన అవసరం ఉందని వివరించారు. రాష్ట్రాల్లో అధికారాల కోసం బిజెపి కుట్రలు చేస్తోందని పేర్కొన్నారు. త్రిపురలో ఎన్నికలు జరుగుతుంటే అక్కడకు గుజరాత్‌తోపాటు బిజెపి పాలిత రాష్ట్రాల నుండి పోలీసు బలగాలను తీసుకొస్తున్నారని లెఫ్ట్ పార్టీల కార్యాలయాలను వారు టార్గెట్ చేస్తున్నారని వివరించారు. గతంలో భద్రత కోసం బిఎస్ఎఫ్ సిబ్బంది వచ్చేవారని, ఇప్పుడు బిజెపి పాలిత రాష్ట్రాల పోలీసులు రావడం ఏమిటో అర్థం కావడం లేదని అన్నారు. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు మాట్లాడుతూ రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం సూత్ర బద్ధ వైఖరితో పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్రం నేడు క్లిష్టమైన పరిస్థితుల్లో ఉందని అన్నారు. బిజెపి రాష్ట్రంలో బలంగా లేకపోయినా ప్రధాన పార్టీల మెతక వైఖరితో అది పెత్తనం సాగిస్తోందని మిగతా 2లో

సిపిఎం రాష్ట్ర కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంఎ బేబీ, ఫోటోలో రాఘవులు, విల్సన్, శ్రీనివాసరావు,మధు

తీరుమారకుంటే టిక్కెట్ లేదు

పనిచేయని ఎంఎల్‌ఎలపై సిఎం ఆగ్రహం

అన్ని ఎంఎల్‌సి స్థానాల్లో గెలవాలి

మార్చిలో 'జగనన్నే మా భవిష్యత్తు'

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

'ఇప్పటికే చాలా సార్లు చెప్పాను. అయినా గడప గడపకూ లో కొందరు ఎంఎల్‌ఏలు పూర్తిస్థాయిలో పాల్గొనడం లేదు. ఇప్పటికైనా ఈ తీరు మార్చుకోవాలి. ఇదే పద్ధతి కొనసాగితే ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వలేం.' అని రాష్ట్ర ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి అన్నట్లు తెలిసింది. క్యాంపు కార్యాలయంలో వైసిపి ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలు, రీజనల్ కో ఆర్డినేటర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఎల్‌ఏల పనితీరు. ఎంఎల్‌సి ఎన్నికలు, గృహ సారథుల నియమాకంపై చర్చ జరిగినట్లు సమాచారం. ఎంఎల్‌సి ఎన్నికలను నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, అన్ని స్థానాల్లోనూ వైసిపి అభ్యర్థులే గెలుపొందాలని ఆయన దిశా నిర్దేశం చేసినట్లు తెలిసింది. ఎంఎల్‌ఏల పనితీరు ఎంఎల్‌సి ఎన్నికల ఫలితాలు కూడా కొలబద్దలవుతాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నట్లు సమాచారం. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనని ఎమ్మెల్యేలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి దాకా దాదాపు 7,447 సచివాలయాల్లో గడపగడపకూ కార్యక్రమం జరిగిందని తెలిపారు. సగటున నెలలో సుమారు 6 సచివాలయాలను సందర్శించారని అన్నారు. . వచ్చే సమీక్ష సమావేశం నాటికి ఆ ఎమ్మెల్యేలు మెరుగుపడాలని ఆదేశించారు. మళ్ళీ ప్రతి ఎమ్మెల్యే గెలవాలని జూన్‌నాటికి పద్ధతిని మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. గృహసారథుల నియామక ప్రక్రియ ఇంకా పూర్తికాకపోవడంపై కూడా సిఎం అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇప్పటికి 93శాతం గృహసారథుల నియమకాం పూర్తయిందని, వందశాతం పూర్తి చేసి వారికి శిక్షణను ఇప్పించాలన్నారు. గృహసారథులు, సచివాలయ కన్వీనర్లుతో కూడిన 5.65లక్షల వైసిపి సైన్యం ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమపథకాలు అందుతున్న తీరును, గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరించాలన్నారు. ప్రతిపక్షం ప్రజలను తప్పు దోవపట్టించేందుకు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. 'జగనన్నే మా భవిష్యత్' పేరుతో రూపొందించిన ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని మార్చి 18నుండి 26వరకు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, వైవి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛాయుత వాతావరణంలో త్రిపుర ఎన్నికలు

- ఎన్నికల కమిషన్‌కు సిపిఎం విజ్ఞప్తి

లోపలి పేజీలో..

అగస్టా వెస్ట్‌లాండ్ స్కామ్‌తో అదానికి లింక్..!

- సింగపూర్ కంపెనీకి సంబంధాలు
- హిండెన్‌బర్గ్ వెల్లడి

బ్యాంకు వద్ద ఆందోళన చేస్తున్న రైతు కుటుంబీకులు, ఇన్‌సెట్‌లో రైతు రాటాలు (ఫైల్ ఫోటో)

ఉసురు తీసిన ష్యూరిటీ

- బ్యాంకు అధికారుల వేధింపులతో రైతు ఆత్మహత్య
- మృతదేహంతో కుటుంబ సభ్యుల ఆందోళన

ప్రజాశక్తి- ద్వారకాతిరుమల (ఏలూరు జిల్లా)

ష్యూరిటీ ఇవ్వడం రైతు ప్రాణాల మీదకు తెచ్చింది. బ్యాంకు అధికారుల వేధింపులు తాళలేక రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో, మృతదేహంతో బ్యాంకు ఎదుట రైతు బంధువులు ఆందోళనకు దిగారు. ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురంలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి మృతుని కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... గంగుల రాటాలు (54) పామాయిల్ సాగు చేస్తున్నాడు. ఇందుకోసం ద్వారకాతిరుమల స్టేట్ బ్యాంక్ శాఖ నుంచి రూ.2.10 లక్షలు రుణంగా తీసుకొన్నారు. రుణ వాయిదాలను సక్రమంగా చెల్లిస్తున్నారు. ఇదే క్రమంలో అదే గ్రామానికి చెందిన మద్దిపాటి సత్యనారాయణ అదే బ్యాంకు శాఖ నుంచి తీసుకున్న వ్యవసాయ రుణానికి హామీదారునిగా రాటాలు సంతకం చేశాడు. సత్యనారాయణ మిగతా 2లో

ముగిసిన మొదటివిడత

- మార్చి 13కు పార్లమెంటు వాయిదా
- 'అదాని'పై కొనసాగుతున్న ప్రతిష్టంభన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బడ్జెట్ ప్రక్రియలో భాగంగా జరుగుతున్న పార్లమెంటు మొదటి విడత సమావేశాలు ముగిశాయి. జనవరి 31వ తేదిన ప్రారంభమైన ఉభయ సభల సమావేశాలు మార్చి 13వ తేదికి వాయిదా పడ్డాయి. బడ్జెట్ సమావేశాల తొలిరోజు నుండి అదాని అంశంపై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. సోమవారం నాడు కూడా ఇదే అంశంపై ఉభయ సభల్లోనూ ప్రతిపక్షాలు పట్టుపట్టాయి. అదానీ గ్రూపు మోసాలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) వేయడంతో పాటు కాంగ్రెస్ ఎంపి రజనీ పాటిల్ సస్పెన్షన్ ను ఎత్తివేయాలంటూ రాజ్యసభలో ప్రతిపక్ష పార్టీలు ఆందోళన చేపట్టాయి. ఈ నేపథ్యంలో సభను మార్చి 13 వరకు వాయిదా వేస్తున్నట్లు రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధంఖర్ ప్రకటించారు. అంతకుముందు ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడేందుకు చైర్మన్ అనుమతి ఇవ్వాలంటూ ప్రతిపక్ష ఎంపిలు పట్టుబట్టడంతో చైర్మన్ అందుకు అంగీకరించారు. దీన్ని వ్యతిరేకిస్తూ అధికార పార్టీ సభ్యులు నినాదాలు చేయడం మొదలుపెట్టారు. దీంతో ఖర్గే చేసిన వ్యాఖ్యలను తొలగిస్తున్నట్లు చైర్మన్ వెల్లడించారు. దీంతో ప్రతిపక్ష సభ్యులు పోడియం వద్దకు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో సభను వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, రాజ్యసభ నేత పియూష్ గోయల్ మీడియాతో మాట్లాడారు. సభా కార్యకలాపాలను అడ్డుకున్నందుకు ప్రతిపక్ష నేతలు ప్రభుత్వానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దీనికి ప్రతిపక్ష నేతలు కౌంటర్ ఇచ్చారు. తాము సభ సజావుగా నడవాలని కోరుతున్నామని, అదానీ అంశంపై చర్చ జరగాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అయితే ప్రభుత్వం అందుకు సిద్ధపడటం లేదని, పారిపోతుందని విమర్శించారు.

అప్పర్ భద్రతో ఎడారిగా రాయలసీమ

- సిఎం వెంటనే జోక్యం చేసుకోవాలి
- కర్నూలు, కడప కలెక్టరేట్ల వద్ద ధర్నా

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్, కడప అర్బన్

రాయలసీమ ప్రాంతాన్ని ఎడారిగా మార్చే అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ కర్నూలు కలెక్టరేట్ ఎదుట రైతు సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలోనూ, వైఎస్ఆర్ జిల్లా కడప కలెక్టరేట్ వద్ద అఖిలపక్ష రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం ధర్నా జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి వెంటనే జోక్యం చేసుకొని ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని నియంత్రించేలా అఖిలపక్ష పార్టీలతో కలిసి కేంద్రంపై ఒత్తిడి చేయాలని వక్తలు డిమాండ్ చేశాయి. కర్నూలు కలెక్టరేట్ వద్ద ధర్నాలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ, ఎపి రైతు సంఘం జిల్లా సమితి ప్రధాన కార్యదర్శి కె.జగన్నాథం, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు, రైతు స్వరాజ్య వేదిక జిల్లా కన్వీనర్ పోతుల శేఖర్, రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న, చేతివత్తుదారుల సంఘం జిల్లా కన్వీనర్ గురుశేఖర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి.నగేష్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాజకీయ ప్రయోజనం కోసం అప్పర్ భద్ర ప్రాజెక్టుకు బడ్జెట్లో రూ.5300 కోట్లు నిధులు కేటాయించిందని విమర్శించారు. దాని నిర్మాణం పూర్తయితే రాయలసీమ ఎడారిగా మారుతుందని తెలిపారు. ఇప్పటికే కర్నూలు జిల్లాలో హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సికి నీళ్లలేక ఆయకట్టు పూర్తిగా సాగవడం లేదన్నారు. ఎగువన 27 టిఎంసిల సామర్థ్యంతో భద్ర ప్రాజెక్టు వల్ల కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో కొత్తగా ప్రాజెక్టులు నిర్మించినా నీటి లభ్యత ఉండదని, హంద్రీనీవా, కర్నూలు, కడప కాలువలకు నీటి లభ్యత పూర్తిగా తగ్గే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అయినా, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నోరు మెదపకపోవడం ఏమిటని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అప్పర్ భద్ర నిర్మాణాన్ని ఆపించకపోతే రైతు, ప్రజాసంఘాలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కడప కలెక్టరేట్ వద్ద ధర్నాలో టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.నారాయణ మాట్లాడుతూ కెసి కెనాల్, గండికోట, మైలవరం ప్రాజెక్టులకు తుంగభద్ర కీలకమన్నారు. ఇప్పటికే ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి కృష్ణా నదికి నీరు రాకుండా చేశారని గుర్తు చేశారు. టిడిపి, సిపిఎం, కాంగ్రెస్ పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం, ఎపి రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

కర్నూలు కలెక్టరేట్ వద్ద రైతు సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యాన ధర్నా

అంధురాలి దారుణ హత్య

- ఓ దుండగుడి ఘాతుకం

ప్రజాశక్తి- తాడేపల్లి (గుంటూరు జిల్లా)

అంధురాలైన బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడమే కాకుండా ఆమెను వేట కొడవలితో నరికి చంపిన దుర్మార్గుడి దురాగతం సోమవారం ఆలస్యంగా వెలుగు చూసింది. సిఎం నివాసానికి సమీపంలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి పోలీసుల కథనం ప్రకారం... తాడేపల్లిలో ఎన్‌టిఆర్ కట్ట దగ్గర అంధురాలైన ఎస్తేర్‌రాణి (17) తన తల్లితో కలసి ఉంటోంది. పాచిపనులు చేసే ఆమె తల్లి ఆదివారం రాత్రి కూడా ఇళ్లల్లో పని చేయడానికి వెళ్లింది. ఒంటరిగా ఉన్న ఎస్తేర్‌రాణి వద్దకు ఎదురు రోడ్డులో ఉంటున్న నాగపోగు దయానందరాజు వచ్చి అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఇంటికి తిరిగి వచ్చిన తన తల్లికి ఈ విషయాన్ని బాధితురాలు చెప్పింది. దీంతో, దయానందరాజు ఇంటికి ఎస్తేర్‌రాణి తల్లి వెళ్లి నిలదీసింది. అటువంటిదేమీ లేదని, ఆమె తనకు చెల్లిలాంటిదని నమ్మబలికాడు. దీంతో, ఇంటికొచ్చేసిన ఎస్తేర్‌రాణి తల్లి పెరుగు ప్యాకెట్ కోసం సమీపంలోని కిరాణా షాపునకు వెళ్లింది. ఇదే అదునుగా ఎస్తేర్‌రాణి ఇంటికి దయానందరాజు వచ్చి కొడవలితో ఆమెను విచక్షణారహితంగా నరకడంతో మృతి చెందింది. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

గవర్నరుతో సిఎం జగన్ దంపతుల భేటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గవర్నరు విశ్వభూషణ్ హరిచందన్, సుప్రవ హరిచందన్ దంపతులతో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, భారతీరెడ్డి దంపతులు సోమవారం రాజ్‌భవన్‌లో భేటీ అయ్యారు. గవర్నరు విశ్వభూషణ్ హరిచందన్‌ను చత్తీస్‌గఢ్ గవర్నరుగా బదిలీ అయిన నేపథ్యంలో మర్యాద పూర్వకంగానే కలిసినట్లు సిఎంఓ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ గవర్నరుగా విశ్వభూషణ్ హరిచందన్ అందించిన సేవలను గుర్తుంచుకుంటారన్నారు. మచ్చలేని వ్యక్తిత్వంతో, కరోనా విపత్కర పరిస్థితులను అధిగమించి రాష్ట్రం ప్రగతి పథంలో పయనించడానికి ఎంతో సహకారాన్ని అందించారన్నారు. అధికార కార్యకలాపాల నిర్వహణలో ప్రజాస్వామ్య స్ఫూర్తి ఫరిడవిల్లేలా, నిండైన హుందాతనంతో వ్యవహరించారని, అత్యుత్తమ రాజకీయ పరిణతి చూపి రాష్ట్ర ప్రజల హృదయాలను గెలుచుకున్నారని గవర్నరుతో సిఎం అన్నారు. గవర్నరుగా రాష్ట్రానికి అందించిన సేవలను కొనియాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం సాధించి, మంచి సంబంధాలు సజావుగా సాగడంలో కీలక భూమిక పోషించారని, రాష్ట్రం నుంచి వెళ్లాల్సి రావడం బాధాకరమైనా, దేశంలోని మరో రాష్ట్రానికి గవర్నరుగా వెళ్లడం ద్వారా అక్కడి ప్రజలకు మేలు చేయగలుగుతారని సిఎం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నరు సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాష్, ఉప కార్యదర్శి నారాయణస్వామి, రాష్ట్ర ప్రణాళికా బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు, సిఎం రాజకీయ కార్యదర్శి రేవు ముత్యాల రాజు, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరు ఢిల్లీ రావు, నగర పోలీస్ కమిషనరు కాంతిరాణాటాటా, ఉప కమిషనరు విశాల్‌గున్నీ, రాష్ట్ర ప్రొటోకాల్ డైరెక్టరు బాల సుబ్రమణ్యారెడ్డి పాల్గొన్నారు.

ప్రజా తీర్పును కించపరచొద్దు

- లోకేష్‌కు మంత్రి నాగార్జున హెచ్చరిక

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

2019 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును అగౌరవపరిచేలా మాట్లాడొద్దని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను సాంఘిక సంక్షేమ శాఖమంత్రి మేరుగ నాగార్జున హెచ్చరించారు. గత ఎన్నికల్లో టిడిపిని ప్రజలు తిరస్కరించి వైసిపికి ఎందుకు పట్టం కట్టారో లోకేష్ తన తండ్రి చంద్రబాబును అడిగి తెలుసుకోవాలని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కులతత్వం, మోసపూరిత విధానాలు, మితిమీరిన అవినీతి కారణంగానే టిడిపి ఓడిపోయిందని పేర్కొన్నారు. చంద్రబాబు తన కులం వారికి మాత్రమే అత్యధిక సంపదను తెచ్చిపెట్టేలా అమరావతి రాజధానిని ప్రకటించారని విమర్శించారు.

ప్రజల్లో ఉండేందుకు లోకేష్‌కు అర్హత లేదు

వైసిపి అధికార ప్రతినిధి కె రాజీవ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజా జీవితంలో ఉండేందుకు నారా లోకేష్‌కు అర్హత లేదని వైసిపి అధికార ప్రతినిధి కొండా రాజీవ్ విమర్శించారు. లోకేష్ పాదయాత్రకు ప్రజలు రావడం లేదని తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. లోకేష్ చిత్తుగా ఓడిన నాయకుడు అని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ఇష్టానుసారం మాట్లాడితే సహించేది లేదని అన్నారు. పాతికేళ్ల నాటి డిఎస్‌సి సమస్య పరిష్కరించిన ప్రభుత్వం తమది అని అన్నారు.

రాజకీయ వ్యవస్థను దిగజార్చిన ఘనత వైసిపిదే : నాదెండ్ల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో రాజకీయ వ్యవస్థను దిగజార్చిన ఘనత వైసిపిదేనని, కులాలు, ప్రాంతాల పేరిట విద్వేషాలు రగిల్చి పాలన సాగిస్తున్నారని జనసేన పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ విమర్శించారు. ప్రశ్నించే వారిని చూసి ప్రభుత్వం భయపడుతోందన్నారు. విజయవాడలో మూడో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మంత్రులేమో పారిశ్రామిక వేత్తలతో ఫొటోలకు పరిమితమవుతుంటే పెట్టుబడులు పక్కనున్న తెలంగాణకు తరలిపోతున్నాయన్నారు. రాష్ట్రంలో ద్విచక్రవాహన అమ్మకాలు 19 శాతం తగ్గాయన్నారు.

ప్రజా ఉద్యమాల కేంద్రం

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. ఈ నేపథ్యంలో బిజెపికి వ్యతిరేకంగా కలిసొచ్చే వారందరినీ కలుపుకుని విస్తృత పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు. మార్చిలో దేశవ్యాప్తంగా పెద్దఎత్తున రాజకీయ ప్రచారోద్యమం నిర్వహిస్తామని తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్.బాబూరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్ పాల్గొన్నారు.

ఉసురు తీసిన ష్యూరిటీ

(మొదటిపేజీ తరువాయి)

రుణ వాయిదాలను సక్రమంగా చెల్లించడం లేదు. ఈ నేపథ్యంలో ఇటీవల కాలంలో రాటాలుకు పామాయిల్ పంటకు సంబంధించిన సొమ్ము రూ.28 వేలు బ్యాంకు ఖాతాలో జమైంది. దీనిని తీసుకునేందుకు స్టేట్ బ్యాంకు శాఖకు ఆయన వెళ్లారు. రైతు సత్యనారాయణ రుణ వాయిదాలు సక్రమంగా చెల్లించడం లేదని, అందువల్ల నీ ఖాతాలోని సొమ్ము ఇచ్చేది లేదని రాటాలుకు తేల్చి చెప్పారు. దీనిపై ఆయన తాను హామీగా ఉన్న సత్యనారాయణను ప్రశ్నించగా, తాను రుణ బకాయిలు చెల్లించే పరిస్థితిలో లేనని, బ్యాంకు వారితో తర్వాత మాట్లాడతానని చెప్పాడు. శుక్రవారం తుది ప్రయత్నంగా తన చిన్న కూతురు జగదీశ్వరిని తీసుకుని ద్వారకాతిరుమల బ్యాంకుకు రాటాలు వెళ్లి బ్యాంకు అధికారులను బతిమాలినా ఫలితం లేకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. అటునుంచిఅటే బస్సులో విజయవాడ వెళ్లాడు. విజయవాడలో రైలు కింద పడి ఆదివారం బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోస్టుమార్టం తర్వాత సోమవారం అంబులెన్స్‌లో మృతదేహాన్ని గ్రామానికి తీసుకొచ్చి బ్యాంకు ఎదుట కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. దీంతో, బ్యాంకు అధికారులు వారితో చర్చలు జరిపారు. రాటాలుకు ఇంకా బ్యాంకులో మిగిలి ఉన్న రూ.2.02 లక్షల రుణ బకాయిని మాఫీ చేస్తున్నట్లు రాతపూర్వకంగా ఇవ్వడంతో రైతు కుటుంబీకులు ఆందోళన విరమించారు. కాగా, బ్యాంకులో రైతులు తీసుకునే వ్యవసాయ రుణాలకు బీమా ఉంటుంది. రైతు చనిపోతే బీమా ఉండడం వల్ల రుణం మాఫీ అవుతుంది. బ్యాంకు అధికారులు ప్రత్యేకంగా చేసిందేమీ లేదని చెప్పొచ్చు.

కృష్ణా వర్సిటీలో ఎస్‌ఎఫ్‌ఐ నేతలపై దాడి

- రాష్ట్ర నాయకుడు పవన్‌కుమార్‌ను దుస్తులు ఊడేలా ఈడ్చిపడేసిన పోలీసులు
- క్యాంపస్‌లోకి 108 వాహనం రాకుండా అడ్డగింత

కృష్ణా విశ్వవిద్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులు (ఇన్‌సెట్‌లో) ఎస్‌ఎఫ్‌ఐ నాయకుడు పవన్‌కుమార్ బట్టలను లాగేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో కృష్ణా విశ్వవిద్యాలయం విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్‌కు (విసి) వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లిన ఎస్‌ఎఫ్‌ఐ నేతలపై పోలీసులు విరుచుకుపడ్డారు. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర నాయకుడిని దుస్తులు ఊడేలా ఈడ్చిపడేశారు. వర్సిటీ వెయిటింగ్ రూమ్‌లో ఉన్న వారిపై దాడికి తెగబడ్డారు. 108 వాహనాన్ని గంటన్నరకుపైగా వర్సిటీ ఆవరణంలోకి రాకుండా పోలీసులు అడ్డగించారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

కృష్ణా వర్సిటీకి హాస్టల్ వసతి లేకపోవడంతో వెలుపల అద్దెకు ఉంటున్న ఇద్దరు వర్సిటీ విద్యార్థినులు ఇటీవల తమ ఇంట్లో విద్యుదాఘాతానికి గురయ్యారు. తీవ్రంగా గాయపడిన ఈ ఇద్దరు విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలందించాలని, వర్సిటీ ఆవరణంలోనే వసతిగృహ నిర్మాణం వేగవంతం చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం వర్సిటీ వద్ద విద్యార్థులు ఆందోళనకు దిగారు. వీరికి ఎస్‌ఎఫ్‌ఐ మద్దతు తెలిపింది. ఆందోళన చేస్తున్న విద్యార్థుల వద్దకు విసి కె.రామ్మోహనరావు వచ్చి చర్చించారు. సమస్యలపై వినతిపత్రం ఇవ్వాలని సూచించారు. ఈనేపథ్యంలో వినతిపత్రం సిద్ధం చేసిన ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.పవన్‌కుమార్, కృష్ణాజిల్లా కార్యదర్శి సమరం, నాయకులు రాజేష్, కీర్తి తదితరులు వర్సిటీ వెయిటింగ్ రూమ్‌లో వేచి ఉన్నారు. ఇక్కడి నుంచి అందరూ వెళ్లిపోవాలని వారిని పోలీసులు హెచ్చరించారు. వినతిపత్రం ఇచ్చి వెళ్తామని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు చెబుతున్నా పట్టించుకోకుండా దాడి చేశారు. వెయిటింగ్ రూమ్‌లో నుంచి బయటకు ఈడ్చుకుంటూ వచ్చారు. పవన్‌కుమార్‌పై పిడిగుద్దులతో దాడికి పాల్పడ్డారు. దుస్తులు ఊడేలా లాగి పడేశారు. దీంతో ఆయన సొమ్మసిల్లి పడిపోయారు. పవన్‌ను తీసుకెళ్లేందుకు వచ్చిన 108 వాహనాన్ని వర్సిటీ ఆవరణంలోకి రానీవ్వకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తోటి ఎస్‌ఎఫ్‌ఐ నేతలు విసి వాహనంలో క్యాంపస్ ఆవరణం బయటకు పవన్‌ను తీసుకొవచ్చారు. అక్కడి నుంచి 108 వాహనంలో ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై బందరు తాలూకా పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఎఫ్‌ఐ నేతలు ఫిర్యాదు చేశారు.

సిపిఎం ఖండన

విద్యార్థి సంఘ నేతలపై దాడిని సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు ఖండించారు. దాడికి పాల్పడిన ఎస్ఐ డి.వాసు, ఇతర కానిస్టేబుళ్లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై విచారణ చేపట్టి దాడికి పాల్పడిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

సంక్షేమ పథకాల్లో దేశానికే ఆదర్శం: మంత్రి చెల్లుబోయిన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సంక్షేమ పథకాల అమల్లో దేశానికే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని సమాచార, పౌర సంబంధాలు, బిసి సంక్షేమ, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ తెలిపారు. భవిష్యత్తు తరాల జీవితాల మార్పునకు పెట్టుబడే లక్ష్యంగా పలు వినూత్న పథకాలను పెద్దఎత్తున అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు దాదాపు రూ.1.92 లక్షల కోట్లపైనే సంక్షేమాన్ని అందించామన్నారు. మూడున్నరేళ్లలో ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, సంక్షేమ ప్రగతిని సచివాలయంలో సోమవారం విలేకరులకు ఆయన వివరించారు. జగన్ వ్యూహాత్మకంగా అమలు చేస్తున్న పలు కార్యక్రమాలు, విధానాల వల్ల దేశంలోనే అత్యంత వేగంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర జిఎస్‌డిపి 11.43 శాతంగా నమోదై దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థగా గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ నివేదిక ప్రకారం 2022 జులై చివరి నాటికి దేశవ్యాప్తంగా రూ.1,71,285 కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. వీటిల్లో ఇతర రాష్ట్రాలతో పోటీపడి రూ.40,361 కోట్ల మేర పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించి దేశంలోనే రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు.

నగరిలో టైక్స్‌టైల్ పరిశ్రమ

- 'యువగళం' పాదయాత్రలో లోకేష్ హామీ
- ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఫ్లెక్సీలను వెనక్కి తిప్పేసిన పోలీసులు

ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగుతున్న లోకేష్

ప్రజాశక్తి- తిరుపతిబ్యూరో

టిడిపి అధికారంలోకి రాగానే తమిళనాడు తరహాలో 500 యూనిట్ల ఉచిత విద్యుత్తుతో పాటు చిత్తూరు జిల్లా నగరిలో ఓ టెక్స్‌టైల్ పరిశ్రమను ఏర్పాటు చేస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పేరుతో లోకేష్ చేపట్టిన పాదయాత్ర సోమవారం తిరుపతి జిల్లా నగరి నియోజకవర్గంలోని పుత్తూరు మండలం చిన్నరాజకుప్పం గ్రామం నుంచి ప్రారంభమైంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉందని లోకేష్ పాదయాత్రకు పోలీసులు అనుమతి ఇవ్వలేదు. పైగా టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను మున్సిపల్ సిబ్బందితో వెనక్కి తిప్పి కట్టించారు. దీంతో విడిది కేంద్రం వద్ద గల మామిడి తోటలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. తాను నగిరికి వస్తే చీర, గాజులు ఇచ్చి పంపిస్తానని మంత్రి రోజా వ్యాఖ్యానించారని, చీర గాజులు వేసుకున్న వాళ్లు తక్కువేమీ కాదని, అయితే ప్రస్తుతం నగరిలోనే ఉన్నానని కనీసం ఎవరితోనైనా చీరలు గాజులు ఇచ్చి పంపిస్తే వాళ్ళ కాళ్లు మొక్కి చీరలు, గాజులు తాను తీసుకుంటానని సెటైర్ వేశారు. తన చెప్పులు మోయడానికి మంత్రి రోజా ప్రత్యేకంగా ఓ ప్రభుత్వ అధికారిని నియమించుకున్నారని విమర్శించారు. నగరికి మొత్తం ఐదు మంది ఎమ్మెల్యేలు ఉన్నారన్నారని, వడమాలపేటను తన పెద్దన్న కుమారస్వామి రెడ్డికి, పుత్తూరు, విజయపురం, నింద్ర మండలాలను మరో సోదరుడు రాంప్రసాద్‌రెడ్డికి, నగరిని తన భర్త సెల్వమణికి, తమ్ముడు రాజాకి మంత్రి రోజా పంచిపెట్టారని ఆరోపించారు. నియోజకవర్గంలోని భూములను కూడా జబర్దస్తీలా కబ్జా చేశారని ఆరోపించారు. వడమాలపేట టోల్‌గేట్ వద్ద ఉన్న ప్రభుత్వ భూమి దాదాపు 55 ఎకరాలు, విజయపురం మండలంలోని మహారాజపురం, కోసల నగరంలో దాదాపు 65 ఎకరాలు, వడమలపేట మండలం పాదిరేడులోని దళితుల భూములను కబ్జా చేసి మట్టి తవ్వేసి అమ్ముకుంటున్నారని ఆరోపించారు. తన లాగానే జిల్లాకు ఒక సైకోని జగన్మోహన్ రెడ్డి తయారు చేశారని, ఈ జిల్లాకి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనే పెద్ద సైకో ఉన్నారని దుయ్యబట్టారు. తాను అధికారంలోకి వస్తే చేనేత కార్మికులకు 350 యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తానని జగన్ హామీ ఇచ్చారని, నేడు ఆ హామీని విస్మరించారన్నారు. యాత్ర చిన్నరాజకుప్పం గ్రామం మీదుగా నారాయణవనంలోని వెత్తల తడుకు వద్దకు చేరుకుంది. మంగళవారం వెత్తల తడుకు నుంచి యాత్ర ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి, తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

హత్యకు గురైన బాలిక కుటుంబ సభ్యులకు వాసిరెడ్డి పద్మ పరామర్శ

- తెలుగు మహిళల నిరసన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

గుంటూరు జిల్లా తాడేపల్లిలో ఓ యువకుని చేతిలో హత్యకు గురైన అంధ బాలిక మృతదేహాన్ని సోమవారం విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో మహిళా కమిషన్ ఛైర్మన్ వాసిరెడ్డి పద్మ సందర్శించారు. ఆ బాలిక కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి పద్మ మీడియాతో మాట్లాడుతూ వేధింపులపై ప్రశ్నించినందుకుగాను ఈ దారుణానికి పాల్పడిన నిందితుడు రాజును కఠినంగా శిక్షించాలన్నారు. ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందని చెప్పారు. ఇటువంటి ఘటనలు జరుగకుండా పోలీసు అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరనున్నట్లు తెలిపారు. బాధితులను బెదరగొట్టేలా మహిళలను ముందు పెట్టి టిడిపి నాయకులు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. రాజకీయాలకు ఇది వేదిక కాదని, మహిళా కమిషన్‌ను అడ్డుకోవడం సరికాదని అన్నారు.

వాసిరెడ్డి పద్మను అడ్డుకున్న టిడిపి తెలుగు మహిళా నేతలు

మృతురాలిని సందర్శించేందుకు వచ్చిన వాసిరెడ్డి పద్మను తెలుగు మహిళలు, కార్యకర్తలు అడ్డుకున్నారు. నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు. మహిళల హత్యలు పెరిగిపోతున్నాయంటూ విమర్శించారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్తత ఏర్పడింది. ఆందోళనకారులను పోలీసులు పక్కకులాగేయడంలో పద్మ అక్కడి నుండి వెళ్లారు.

దిగ్భ్రాంతి కలిగించింది: చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కంటిచూపులేని బాలికను వేధించడమే కాకుండా దారుణంగా హతమార్చడం తనను దిగ్భ్రాంతి కలిగించిందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తెలిపారు. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి నివాసానికి కూతవేటు దూరంలో జరిగిన బాలిక హత్య తనను షాక్‌కు గురిచేసిందని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సిఎం నివాస ప్రాంతంలో రౌడీషీటర్లు, గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లపై స్వైరవిహారం రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దుస్థితికి నిదర్శమని విమర్శించారు.

గాల్లో దీపంలా మహిళల రక్షణ : అనిత

రాష్ట్రంలో మహిళల రక్షణ గాల్లో దీపమైందని టిడిపి మహిళా అధ్యక్షులు వంగలపూడి అనిత విమర్శించారు. ఇందుకు తాడేపల్లిలో జరిగిన దారుణమే నిదర్శమని పేర్కొన్నారు. తాడేపల్లి ఘటనపై ఆమె జూమ్ ద్వారా విలేకరులతో మాట్లాడారు. మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వైసిపి అధికార ప్రతినిధిలా బాలిక కుటుంబంతో బేరసారాలకు దిగారని ఆరోపించారు.

ఆడబిడ్డలకు కొరవడిన రక్షణ : పవన్ కల్యాణ్

రాష్ట్రంలో ఆడబిడ్డలకు రక్షణ కొరవడిందని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఆరోపించారు. అంధ యువతి హత్యకు గురైన సంఘటన తనను కలచివేసిందని అన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. కంటి చూపు లేని యువతిని వేధింపులకు గురి చేసి కిరాతకంగా నరికి చంపిన వాడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గంజాయికి కేరాఫ్ అడ్రస్‌గా ఎపిని మార్చేశారని, శాంతి భద్రతల వైఫల్యం, ఆడబిడ్డలపై జరుగుతున్న అఘాయిత్యాలపై మహిళా సంఘాలు, మేధావులు, న్యాయ నిపుణులు గళమెత్తాలని పవన్‌కల్యాణ్ పిలుపునిచ్చారు.

సిఎం స్పందించకపోవడం తగదు

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి : ఐద్వా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తాడేపల్లిలోని ఎన్‌టిఆర్ కాలనీలో ముఖ్యమంత్రి ఇంటికి సమీపంలో అంధురాలైన దళిత బాలికను దారుణంగా హత్య చేసిన ఘటనపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పందించకపోవడం తగదని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గంజాయి, మత్తుమందు విచ్చలవిడిగా పెరగడమే బాలిక మరణానికి కారణమని అన్నారు. మద్యం, మత్తుమందును కంట్రోల్ చేయలేని ప్రభుత్వం ప్రజలపై నిర్బంధాన్ని ప్రయోగించడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి నివాసం పక్కన కూడా మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వ యంత్రాంగం నోరు తెరిచి న్యాయం కోసం అడిగితే అరెస్టులు చేయడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. బాధిత కుటుంబానికి రూ.20 లక్షలు సహాయం ప్రకటించాలని, ఇల్లు కట్టించి ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దోషిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఏ విధమైన భరోసా ప్రభుత్వం ప్రకటించకుండా బాలిక మృతదేహాన్ని తరలించడానికి సిద్ధమైన పోలీసుల వైఖరిని ఐద్వా నాయకులు శ్రీనివాసకుమారి, గిరిజ, విజయ, తెలుగు మహిళా నాయకులు ఉషారాణి తీవ్రంగా ఖండించారు.

దీక్షా శిబిరం వద్ద నినాదాలు చేస్తున్న పోరాట కమిటీ నాయకులు

రాజకీయ పార్టీల చిత్తశుద్ధితో 'ఉక్కు' పరిరక్షణ

ప్రజాశక్తి-ఉక్కునగరం, విశాఖ

విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు కోరారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 732వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో ఎఫ్‌ఎండి, ఆర్‌ఎస్ అండ్ ఆర్‌ఎస్, ప్లాంట్ డిజైన్, సిఎంఇ, స్టీల్‌ప్లాంట్ జనరల్ హాస్పిటల్ కార్మికులు కూర్చున్నారు. దీక్షలనుద్దేశించి పోరాట కమిటీ నాయకులు డి ఆదినారాయణ, వరసాల శ్రీనివాసరావు, విళ్లా రామ్మోహన్‌కుమార్, జె రామకృష్ణ, కారు రమణ, డి శ్రీనివాస్, గుమ్మడి నరేంద్ర మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలు ఆధునిక దేవాలయాలుగా నిలిచాయన్నారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ విధానాలతో దేశ ప్రజల సంపదను కారుచౌకగా ఇద్దరు కార్పొరేట్లకు ముట్టజెపుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ప్రయివేటీకరణ, ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిర్భయంగా ఎదుర్కోవడంలో ముందున్న తెలంగాణ సిఎం కెసిఆర్‌కు అభినందనలు తెలిపారు. పశ్చిమబెంగాల్, కేరళ, తమిళనాడు ముఖ్యమంత్రులు ఆయా రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు జోలికొస్తే సహించేది లేదని హెచ్చరించిన సందర్భాన్ని గుర్తు చేశారు. మన రాష్ట్రంలో అధికార, ప్రధాన ప్రతిపక్షల వైఖరి ఇందుకు భిన్నంగా ఉండడం దురదృష్టకరమన్నారు. ప్రజల ఆకాంక్షను గాలికొదిలేసిన వారికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో వరసాల బాలకృష్ణ, మధు, ఐ శ్రీను, ప్రకాష్, నాగేశ్వరరావు, ప్రదీప్, సత్యనారాయణ, కృష్ణంరాజు, పాత్రో తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ పథకాలు భేష్

అభినందించిన ఆస్ట్రేలియా ప్రతినిధి బృందం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి పథకాలను ఆస్ట్రేలియాకు చెందిన ఎంపిల వాణిజ్య ప్రతినిధుల బృందం అభినందించింది. తాడేపల్లిలోని సిఎం క్యాంప్ కార్యాలయంలో ఆస్ట్రేలియా ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సోమవారం కలిసింది. విక్టోరియా స్టేట్‌కు చెందిన లేబర్ పార్టీ ఎంపిలు, లెజిస్లేటివ్ కౌన్సిల్ ప్రభుత్వ విప్, లెజిస్లేటివ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ తదితరులు సిఎం జగన్‌ను కలిసిన వారిలో ఉన్నారు. ఎనర్జీ, విద్య, నైపుణ్యాభివృద్ధి రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని సిఎం ప్రశంసించారు. పవన, సౌరశక్తి రంగాల కింద ప్రభుత్వం కార్యక్రమాలు ఆసక్తికరంగా ఉన్నాయని ఎంపి లీ టర్మలీస్ పేర్కొన్నారు. పాఠశాల విద్యా కార్యక్రమాల కింద ప్రాథమిక మార్పులకు సంబంధించి తీసుకొస్తున్న విధానాలు, లక్ష్యాలు ఒకే విధంగా ఉన్నాయని డిప్యూటీ స్పీకరు ఎంపి మాథ్యూ ఫ్రెగోన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎపి ప్రభుత్వంతో కలిసి తాము ముందుకు వెళ్తామని ప్రతినిధుల బృందం తెలిపింది.

పాదయాత్రలో పాల్గొన్న ప్రముఖులు, విద్యార్థులు, కవులు, రచయితలు

పుస్తక ప్రియుల పాదయాత్ర

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తక మహోత్సవ్‌లో భాగంగా సోమవారం నగరంలో పుస్తక ప్రియులు పాదయాత్ర నిర్వహించారు. మొగల్‌రాజపురంలోని పిబి సిద్ధార్థ కళాశాల వద్ద నుండి ప్రారంభమైన ఈ పాదయాత్రను ప్రముఖ కవి, సాహితీవేత్త, మాజీ ఐఎఎస్ అధికారి వాడ్రేపు చినవీరభద్రుడు జెండా ఊపి ప్రారంభించారు. పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డు మీదుగా బెంజిసర్కిల్, రమేష్ హాస్పిటల్ మీదుగా పుస్తక మహోత్సవ్ జరుగుతున్న ప్రభుత్వ పాటిటెక్నిక్ కళాశాల వరకూ పాదయాత్ర సాగింది. విద్యార్థులు, రచయితలు, కవులు భాగస్వాములయ్యారు. ఆంధ్రజ్యోతి సంపాదకులు కె.శ్రీనివాస్, మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్, ఎమెస్కో బుక్ సెంటర్ అధినేత విజయకుమార్, విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ గౌరవాధ్యక్షులు బి.బాబ్జి, అధ్యక్ష, కార్యదర్శులు వి.మనోహర్‌నాయుడు, కె.లక్ష్మయ్య తదితర ప్రముఖులు పాల్గొన్నారు. "చదవడం మాకు ఇష్టం... రాయడం మాకు ఇష్టం... వి లవ్ బుక్స్" అంటూ విద్యార్థులు నినాదాలు చేసుకుంటూ పాదయాత్రలో ముందుకుసాగారు. అనంతరం పుస్తక మహోత్సవ్ ప్రాంగణంలోని చిన్నారుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ప్రతిభా వేదికపై విచిత్ర వేషదారణ, సాంస్కృతిక పోటీలు జరిగాయి.

'పోలీసుల వల్లే ట్రాఫిక్ సమస్యలు'

ప్రజాశక్తి-అమరావతి

విజయవాడలో పోలీసుల వల్లే ఎక్కువగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని అడ్వకేట్ కె జయశ్రీ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ యు దుర్గాప్రసాదరావు, జస్టిస్ వి రాధాకృష్ణ కృపాసాగర్‌తో కూడిన డివిజన్ బెంచ్ విచారణ జరిపింది. ఎక్కడపడితే అక్కడ బారికేడ్లు, పోలీస్ బూత్‌లను ఏర్పాటు చేయడం వల్ల, రూల్స్‌కు వ్యతిరేకంగా బిజినెస్‌కు చెందిన భారీ హోర్డింగుల వల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయని పిల్‌లో పేర్కొన్నారు. పోలీసులకు తగిన ఉత్తర్వులు ఇచ్చి ట్రాఫిక్ సమస్య పరిష్కారమయ్యేలా చేయాలని కోరారు. సమగ్ర వివరాలతో కౌంటర్ పిటిషన్లు దాఖలు చేయాలని హోంశాఖ ముఖ్య కార్యదర్శి, రహదారులు భవనాలశాఖ ముఖ్య కార్యదర్శి, విజయవాడ పోలీస్ కమిషనర్, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌ను హైకోర్టు ఆదేశించింది. విచారణను ఈ నెల 23కు వాయిదా వేసింది.

23 లోపు పరీక్షా ఫలితాల వెల్లడి

హైకోర్టులో వివిధ పోస్టుల భర్తీకి నిర్వహించిన రాత పరీక్షల ఫలితాలు ఈ నెల 23వ తేదీ లేదా అంతకంటే ముందుగానే వెలువడనున్నాయని హైకోర్టు రిజిస్ట్రార్ (అడ్మిన్) ఎ గిరిధర్ తెలియజేశారు. గతేడాది అక్టోబరు 21న హైకోర్టులో 208 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. దాని ప్రకారం ఈ నెల 13న ఫలితాలు వెలువడాల్సి ఉందని, అనివార్య కారణాల వల్ల విడుదల కాలేదని తెలిపారు. సెక్షన్ ఆఫీసర్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, కంప్యూటర్ ఆపరేటర్, ఓవర్సీస్, అసిస్టెంట్, ఎగ్జామినర్, టైపిస్ట్, కాపీయిస్ట్, అసిస్టెంట్ ఓవర్సీస్, డ్రైవర్, ఆఫీస్ సబార్డినేట్ పోస్టుల భర్తీకి రాత పరీక్షలు జరిగాయి.

గృహ నిర్మాణ పథకం అవినీతిమయం

- టిడిపి ఎమ్మెల్సీ అశోక్‌బాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జగనన్న గృహ నిర్మాణ పథకం అత్యంత అవినీతిమయమైన పథకం అని టిడిపి ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు విమర్శించారు. పేరుగొప్ప-ఊరుదిబ్బ అన్నతీరుగా వైసిపి దీనిని మార్చిందని పేర్కొన్నారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 30 లక్షల ఇళ్లు నిర్మిస్తానని ప్రజల్ని జగన్ నమ్మించి వారి బలహీనతను సొమ్ముచేసుకుని పార్టీ నేతలకు దోచిపెట్టారని విమర్శించారు. 2023 జూన్ నాటికి రూ.50 వేల కోట్లతో 28 లక్షల ఇళ్లు పూర్తిచేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. గడువులోగా ఇళ్లు నిర్మించకపోతే జగన్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇళ్లు నిర్మించుకున్న వారికి జగన్ ప్రభుత్వం ఇప్పటికీ బిల్లులు చెల్లించలేదన్నారు. ఎప్పటిలోగా చెల్లిస్తారో సిఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సెంటు పట్టాల పేరుతో సేకరించిన భూముల్లో వేలకోట్ల అవినీతి జరిగిందని విమర్శించారు.

జగనాసుర రక్తచరిత్ర పుస్తకం టిడిపి ముద్రణే : వర్ల రామయ్య

జగనాసుర రక్తచరిత్ర పుస్తకం టిడిపి ముద్రించేందేనని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. దీనిపై బహిరంగ చర్చకు వచ్చే ధైర్యం వైసిపి నాయకులకు ఉందా? అని విలేకరుల సమావేశంలో ప్రశ్నించారు. వివేకా హత్యపై ఆవగింజంత అవగాహన లేని వ్యక్తులు పుస్తకంపై చెత్త విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. హత్యపై అవగాహన ఉన్న నాయకులు ఈ పుస్తకంపై బహిరంగ చర్చకు వచ్చే దమ్ముందా? అని సవాల్ విసిరారు. ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, మాజీ మంత్రి పేర్నినాని వంటి వాళ్లు కాకుండా సబ్జెక్టు తెలిసిన వాళ్లను పంపాలని తెలిపారు. శంకరయ్యను సిట్ సస్పెండ్ చేస్తే జగన్ పోస్టింగ్ ఎందుకు ఇచ్చారో సమాధానం చెప్పగలరా? అని నిలదీశారు. జగనాసుర రక్తచరిత్ర పుస్తకాన్ని రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ, ప్రతి మహిళ చేతికి అందించే కార్యక్రమాన్ని టిడిపి చేపట్టబోతోందన్నారు.

ట్రిపుల్ఐటి విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి - వేంపల్లె

అఖిల (ఫైల్‌ఫొటో)

కడప జిల్లా వేంపల్లె మండలంలోని ఆర్‌జెయుకెటి ఇడుపులపాయి ట్రిపుల్ఐటిలో ఇ-4 చదివుతున్న ఇంజినీరింగ్ విద్యార్థిని మంగిర అఖిల (22) ఆత్మహత్య చేసుకున్నారు. విద్యార్థులు, అధికారుల సమాచారం మేరకు... అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం శిబ్యాల పంచాయతీ బొగంపల్లెకు చెందిన యోగాంజనేయులు, విజయ దంపతులకు కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుమార్తె అఖిల ఇడుపులపాయి ట్రిపుల్ఐటిలో ఎలక్ట్రానిక్ కంప్యూటర్ ఇంజినీరింగ్ చదువుతోంది. సోమవారం ఉదయం తల్లి విజయతో ఫోన్‌లో మాట్లాడిన అఖిల గదిలో ఎవరూ లేని సమయంలో కిటికీకి చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకొంది. విషయం తెలుసుకున్న వైస్‌ఛాన్సలర్ విజయ్ కుమార్, ట్రిపుల్ఐటి డైరెక్టర్ సంధ్యారాణి సంఘటనా స్థలానికి చేరుకొని పోలీసులకు సమాచారం ఇచ్చారు. విద్యార్థికి చెందిన సెల్‌ఫోన్, లాప్‌ట్యాప్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాన్ని వేంపల్లె ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సమస్యలతో విద్యార్థి మృతి చెందినట్లు ప్రాథమిక విచారణలో తెలిసినట్లు డైరెక్టర్ సంధ్యారాణి చెప్పారు. తమకు ఎలాంటి సమస్యలూ లేవని తాము కష్టపడి పిల్లలను చదివిస్తున్నామని మృతురాలి తల్లి విజయ వాపోయారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. బతుకుదెరువు కోసం అఖిల తండ్రి యోగాంజనేయులు కువైట్‌కు వెళ్లారు.

కనీస పెన్షన్ రూ.9 వేలివ్వాలి

- ఇపిఎఫ్-95 పెన్షనర్ల ధర్నా

గుంటూరులో పిఎఫ్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న పెన్షన్‌దారులు

ప్రజాశక్తి - యంత్రాంగం

కనీస పెన్షన్ రూ.9000 వేలు, దంపతులకు వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేస్తూ పిఎఫ్ కార్యాలయాల వద్ద ఇపిఎఫ్-95 పెన్షనర్లు ధర్నా చేశారు. ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పెన్షన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఈ కార్యక్రమం చేపట్టారు. గుంటూరులోని ప్రాంతీయ ప్రావిడెంట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

ఈ ధర్నాలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఎ.శాస్త్రి, గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల నాయకులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం ప్రావిడెంట్ ఫండ్ అసిస్టెంట్ కమిషనర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా శాస్త్రి మాట్లాడుతూ.. ప్రతి ఆరు నెలలకొకసారి డిఎ పెంచాలని డిమాండ్ చేశారు. మోడీ వచ్చాక పెన్షనర్ల పరిస్థితి మరింత దయనీయంగా మారిందన్నారు. వెయ్యి రూపాయిలకు మించి పెన్షన్ రావట్లేదని, కొందరికి వందల్లో వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.కనీస పెన్షన్ రూ.9000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. విశాఖలోని రీజనల్ పిఎఫ్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం పిఎఫ్ కమిషనర్‌కు వినతిపత్రం అందించారు.కనీస పెన్షన్ రూ.9000 వేలు, దంపతులకు వైద్య సదుపాయం, అందరికీ హయ్యర్ పెన్షన్ వర్తింపజేయాలని నినాదాలు చేశారు. విజయనగరంలోని పిఎఫ్ కార్యాలయం వద్ద పింఛన్‌దారులు ధర్నా చేశారు. పెరిగిన ధరలతో పోల్చుకుంటే ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ ఎటూ చాలడం లేదని, ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. అనంతరం పిఎఫ్ కార్యాలయ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని పిఎఫ్ రీజినల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. 1వ తేదీనే పింఛను ఇవ్వాలని, డిఎను అమలు చేయాలని, రైలు ప్రయాణాల్లో రాయితీలు కల్పించాలని నినదించారు. అనంతరం కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. ఏలూరులో పిఎఫ్ ఆఫీస్ వద్ద ఆందోళన చేపట్టారు. అనంతరం పిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.

16న కార్యదర్శుల సదస్సు

- 8 కీలకాంశాలపై చర్చ!

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఈ నెల 16వ తేదీన కార్యదర్శుల సదస్సును నిర్వహించనున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి అధ్యక్షతన ఈ సదస్సు నిర్వహించనున్నారు. దీనికోసం ఎనిమిది కీలకాంశాలతో అజెండాను కూడా సిద్ధం చేశారు. అన్ని శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు ఈ సమావేశానికి తప్పక హాజరు కావాలని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కీలకంగా మారిన గ్రామ, వార్డు సచివాలయాలను మరింత బలోపేతం చేసే అంశంపై కీలకంగా చర్చించనున్నారు. వారిలో సామర్థ్యాన్ని పెంపొందించడం, ఆయా సచివాలయాల ద్వారా సేవలను మెరుగుపరచడంపైనా చర్చ జరగనుంది. అలాగే ఎపిపిఎస్‌సి ద్వారా గ్రూప్-1, గ్రూప్-2, గ్రామ, వార్డు సచివాలయాల్లో ఖాళీగా ఉన్న కార్యదర్శుల పోస్టుల భర్తీకి కూడా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించనున్నారు. సచివాలయంలో ఫైళ్ల క్లియరెన్స్‌లో సమస్యలను అధిగమించేందుకు గానూ విభాగాల పునర్విభజనపైనా చర్చ జరగనుంది. ఇ-ఆఫీస్ ద్వారా ఫైళ్ల పరిష్కారం, ఎసిబి, విజిలెన్స్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహణ, గత కలెక్టర్ల సదస్సులో తీసుకున్న నిర్ణయాల అమలుపైనా చర్చ జరగనుంది. వచ్చే నెలలో బడ్జెట్ భేటీలు జరగనున్న నేపథ్యంలో సమన్వయంతో ముందుకు సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలు కూడా చర్చించనున్నారు. కోర్టు కేసుల నేపథ్యంలో తీసుకుంటున్న చర్యల ఫలితాలపైనా చర్చ జరగనుంది. ఇవికాకుండా అప్పటికప్పుడు తలెత్తే ఇతర అంశాలనూ కార్యదర్శుల సదస్సులో చర్చించనున్నారు.

40 రోజులు దాటినా రైతుల ఖాతాల్లో జమకాని ధాన్యం డబ్బులు

- ఎపి కౌలు రైతు సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజుల్లో రైతుల ఖాతాల్లోకి డబ్బులను జమ చేస్తామని హామీనిచ్చిందని, ధాన్యం తొలి 40 రోజులు దాటినా రైతుల ఖాతాల్లో డబ్బులు జమకాలేదని ఎపి కౌలురైతు సంఘం పేర్కొంది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వై రాధాకృష్ణ, ఎం హరిబాబు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం వెంటనే ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. రైతులు కమీషన్ వ్యాపారస్తుల వద్ద వడ్డీ లేకుండా కొంత డబ్బు తీసుకుని కోత, కట్టేత, నూర్పిడి ఇతర ఖర్చులకు సర్దుబాటు చేసుకునేవారన్నారు. టార్గెట్ పూర్తయినా రైతులకు అందుబాటులో ఉన్న మిల్లులకు ధాన్యం కొనుగోలుకు పర్మిషన్ ఇవ్వాలని, రవాణా, కాటా కూలి పెంచాలని డిమాండ్ చేశారు.

ఆటోలపై ఇ-చలానాలు రద్దు చేయాలి

- జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నా

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్టు యునియన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ

విశాఖ జిల్లాలో ఆటోలపై వేసిన ఇ - చలానాలను రద్దు చేయాలని ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్టు యునియన్ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు విశాఖ జిల్లా ఆటో రిక్షా కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యాన జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ వివిధ అక్రమ పద్ధతుల్లో ఇ - చలానాలను ప్రభుత్వం వేసిందని, స్వయం ఉపాధితో బతుకుతున్న ఆటో డ్రైవర్లపై ఈ రకమైన దాడులు అన్యాయమన్నారు. పార్కింగ్ స్థలాలు లేకుండా నాన్ పార్కింగ్ పేరుతో వేసిన ఈ చలానాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జివిఎంసి కమిషనర్ జోక్యం చేసుకొని పార్కింగ్ స్థలాలు కేటాయించాలని కోరారు. విశాఖ నగరంలో దాదాపుగా 60 వేల మంది ఆటో ఆధారంగా జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. సరుకులు తెచ్చుకునేందుకు , ప్రయాణికులు ఆపారని రోడ్డు పక్కకి ఆటో ఆపినా ఫొటోలు తీసి ఇ - చలానాలను పంపిస్తుండడం, ఆయా కేసులకు సంబంధించి డబ్బులు చెల్లించాలని ట్రాఫిక్ పోలీసులు డిమాండ్ చేస్తున్నారన్నారు. ఇప్పటికే డీజిల్, స్పేర్ పార్టుల ధరలు, స్కూలు ఫీజులు, ఆర్‌టిఒ ఫైన్‌లు, వీటికి తోడు ఇ - చలానాలతో ఆటో డ్రైవర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆటో డ్రైవర్ల పరిస్థితిని అర్థం చేసుకుని చలానాలను రద్దు చేయాలని కోరారు. 2021లో జిల్లా కలెక్టర్ ఇ చలానా రద్దుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. పక్క రాష్ట్రాల్లో ఇప్పటికే ఇ చలానాలను రద్దు చేశారని తెలిపారు. రాష్ట్రంలోనూ ఇ చలానా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బి జగన్, మోటారు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి అప్పలరాజు, ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- పిడిఎఫ్ ఎమ్మెల్సీ సాబ్జీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపిఎస్ ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ కోరారు. ఈ మేరకు ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావును విజయవాడలోని ఆర్‌టిసి హౌస్‌లో కలిసి సోమవారం వినతిపత్రం అందించారు. 2017 పిఆర్‌సి బకాయిలు చెల్లించాలన్నారు. 2022 పిఆర్‌సి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తింపజేసిన విధంగా 2022 జనవరి నుంచి ఎరియర్స్ చెల్లించాలని కోరారు. ఆర్‌టిసి ఉద్యోగులకు విలీనం కాకముందు చెల్లించాల్సిన వివిధ రకాల ఎరియర్స్ చెల్లించాలని పేర్కొన్నారు. చిన్నచిన్న కారణాలతో సస్పెండ్ చేసిన ఉద్యోగులపై సస్పెన్షన్ ఎత్తివేసి, విధుల్లో చేర్చుకోవాలని కోరారు. 2017 పిఆర్‌సి బకాయిలు చెల్లిస్తామని, 2022 పిఆర్‌సి జనవరి నుంచి వర్తింపజేస్తామని, ఎస్‌బిటి, ఎస్ఆర్‌బిసి ఖాతాల్లో నిల్వ ఉన్న సొమ్ము ఉద్యోగులకు చెల్లిస్తామని సాబ్జీకి ఎమ్‌డి తెలిపారు. ఇతర బకాయిలు ప్రభుత్వమే చెల్లించాల్సి ఉందన్నారు.

రూపాయి విలువ మరింత పతనం

న్యూఢిల్లీ : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి మారకం విలువ మరింత పడిపోయింది. సోమవారం సెషన్‌లో డాలర్‌తో రూపాయి విలువ 15 పైసలు కోల్పోయి 82.73కు దిగజారింది. దేశీయ మార్కెట్లలో స్తబ్దత, ఎఫ్ఐఐల రాకలో తగ్గుదల రూపాయిని ఒత్తిడికి గురి చేస్తుంది. శుక్రవారం సెషన్‌లో డాలర్‌తో రూపాయి విలువ 82.58 వద్ద ముగిసింది. డాలర్ విలువ పెరగడం, ఆసియన్ మార్కెట్ల పతనం రూపాయి విలువపై ఒత్తిడిని పెంచిందని బిఎన్‌పి పరిబాస్‌కు చెందిన షేర్‌ఖాన్ రీసెర్చ్ అనలిస్ట్ అనూజ్ చౌదరీ పేర్కొన్నారు.

డార్క్ చాక్లెట్ల ఉత్పత్తిలోకి మార్స్ రెగ్లీ

న్యూఢిల్లీ : కన్‌ఫెక్షనరీ తయారీలో ఉన్న మార్స్ రిగ్లీ ఇండియా కొత్తగా గెలాక్సీ ఫ్యూజన్స్ పేరుతో డార్క్ చాక్లెట్ల విభాగంలోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో ఐకానిక్ గ్లోబల్ చాక్లెట్ బ్రాండ్‌ల స్థానిక ఉత్పత్తిని విస్తరిస్తున్నట్లు పేర్కొంది. ఈ కంపెనీ దేశంలో చాక్లెట్‌లు, చూయింగ్ గమ్, పుదీనా, స్నాక్స్ తయారీలో ఉంది. దేశంలో 70 శాతం కోకోతో గెలాక్సీ ఫ్యూజన్స్ డార్క్ చాక్లెట్ల విడుదల చేస్తున్నట్లు పేర్కొంది. వీటిని స్థానికంగా ఉత్పత్తి చేస్తున్నామని వెల్లడించింది. ఇవి అన్ని ఇ-కామర్స్ పోర్టల్‌లలో రూ.90 నుంచి లభిస్తాయని తెలిపింది.

732 టన్నుల కాఫీ కొనుగోలు

- లక్ష్యానికి చేరువలో జిసిసి

ప్రజాశక్తి- అనకాపల్లి ప్రతినిధి

ఈ ఏడాది కాఫీ కొనుగోలులో గిరిజన సహకార సంస్థ (జిసిసి) మంచి ఫలితాలు సాధిస్తోంది. ఇప్పటికే లక్ష్యంలో దాదాపు 75 శాతం చేరుకుంది. గతంలో ఎన్నడూలేని విధంగా ప్రయివేటు వ్యాపారుల కంటే అధిక ధరకు కొనుగోలు చేస్తోంది. అంతర్జాతీయ మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకొని కాఫీ రైతుకు కాస్త గిట్టుబాట అయ్యేలా జిసిసి ఎండి సురేష్‌కుమార్ ధర నిర్ణయించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీలోని కాఫీ పంటను జిసిసికి విక్రయించేలా గిరిజనులకు అవగాహన కల్పించేందుకు కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపారు. ఈ నేపథ్యంలో కాఫీని జిసిసికి అమ్మడానికే గిరిజనులు మొగ్గు చూపడంతో ఈ ఏడాది మంచి ఫలితాలు వస్తున్నాయి. జిసిసి సిబ్బంది నేరుగా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కాఫీని సేకరిస్తున్నారు. దీంతో, 2022లో 150 టన్నుల కాఫీ కొనుగోలుకే పరిమితమైన జిసిసి ప్రస్తుత ఏడాది ఈ నెల పది నాటికి రూ.15.84 కోట్ల విలువైన 732 టన్నులకుపైగా కాఫీని కొనుగోలు చేసింది. ఇందులో పార్చ్‌మెంట్ కాఫీ 441 టన్నులు, చెర్రీ కాఫీ 291 టన్నులు ఉన్నాయి. ఈ ఏడాది వెయ్యి టన్నులకుపైగా కాఫీ కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. కిలో అరబిక పార్చ్‌మెంట్ కాఫీకి రూ.270, చెర్రీకి రూ.135, రొబస్టాకు రూ.60 చొప్పున గిరిజనులకు ధర చెల్లిస్తోంది. సేకరించిన కాఫీలో దాదాపు 300 టన్నుల వరకు మార్కెట్లో జిసిసి ఇప్పటికే విక్రయించింది. గిరిజన నుంచి పూర్తి స్థాయిలో కాఫీ కొనుగోలు చేస్తామని జిసిసి అధికారులు చెబుతున్నారు.

అరకులోయలో కాఫీ పండ్లను ఏరుతున్న గిరిజన మహిళలు (ఫైల్)

సొసైటీల వారీగా జిసిసి కొన్న కాఫీ వివరాలు

సొసైటీ	కాఫీ కొనుగోలు (టన్నుల్లో)
అరకు	92.11
కాశీపట్నం	8.93
పాడేరు	211.97
పెదబయలు	21.05
ముంచంగిపుట్	14.86
జి.మాడుగుల	93.49
జికెవీధి	125.39
చింతపల్లి	164.35

ఆర్థిక సాయం అందజేస్తున్న మేనేజర్, రెండు జిల్లాల సిబ్బంది

క్షతగాత్రుడైన 'ప్రజాశక్తి' విలేకరికి ఆర్థిక సాయం

- గోదావరి జిల్లాల విలేకరులు, సిబ్బంది ఆధ్వర్యాన రూ.75 వేల నగదు అందజేత

ప్రజాశక్తి - కొయ్యలగూడెం (రాజమండ్రి)

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కొయ్యలగూడెం ప్రజాశక్తి విలేకరి టి శ్రీనివాస్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం ఆ సంస్థలోని గోదావరి జిల్లాల విలేకరులు, సిబ్బంది రూ.75 వేల నగదును సోమవారం అందజేశారు. దీనికి సంబంధించిన వివరాలిలా వున్నాయి... గత డిసెంబర్ 24న బైక్‌పై నల్లజర్ల నుంచి సొంత గ్రామం కొయ్యలగూడెం వెళ్తుండగా నల్లజర్ల మండలం కవులూరు శివారులో రోడ్డు ప్రమాదంలో శ్రీనివాస్ తీవ్రంగా గాయపడ్డారు. తలకు తీవ్ర గాయం కావడంతో అపస్మారక స్థితికి చేరుకున్నారు. రాజమండ్రిలోని షన్‌షైన్ ఆస్పత్రిలో చేర్చగా తలకు ఆపరేషన్ చేశారు. ఆ సమయంలో కొంత సొమ్ము అందజేశారు. చికిత్సకు పెద్దఎత్తున ఖర్చు కావడంతో పాటు శ్రీనివాస్ కోలుకోవడానికి కొంత సమయం పట్టే పరిస్థితి ఏర్పడింది. దీంతో ప్రజాశక్తి రాజమండ్రి (గోదావరి) ఎడిషన్ పరిధిలో పని చేస్తున్న సిబ్బంది, విలేకరులు ముందుకొచ్చి రూ.75 వేలు ఆర్థిక సాయం అందించారు. సోమవారం శ్రీనివాస్‌ను పరామర్శించిన ప్రజాశక్తి బృందం ఆ నగదును కుటుంబ సభ్యులకు అందజేసింది. పరామర్శించిన వారిలో ఎడిషన్ మేనేజర్ డి.శ్రీనివాస్, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల సమన్వయ కమిటీ కన్వీనర్లు ఎన్ పావనమూర్తి, విఎస్ఎస్‌వి ప్రసాద్, ఎడివిటి పశ్చిమగోదావరి జిల్లా ఇన్‌ఛార్జి పి నారాయణరాజు, స్టాఫ్ రిపోర్టర్ గంగరాజు, సిఐటియు నాయకులు ఎస్ రాంబాబు, ఎ దుర్గారావు ఉన్నారు. శ్రీనివాస్ కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు.

రిటైల్ ద్రవ్యోల్బణం సెగ



న్యూఢిల్లీ : ధరల కట్టడికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఓ వైపున వడ్డీ రేట్లు పెంచుతుండగా.. మరోవైపు ద్రవ్యోల్బణం ఎగిసిపడుతోంది. కొత్త ఏడాది జనవరిలో భారత రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ (సిపిఐ) 6.52 శాతానికి ఎగిసి.. మూడు నెలల గరిష్ట స్థాయి వద్ద నమోదయ్యిందని సోమవారం గణంకాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇంతక్రితం డిసెంబర్‌లో ఈ సూచీ 5.72 శాతంగా చోటు చేసుకుంది. సిపిఐ పెరగడం ద్వారా కుటుంబాల పొదుపు పడిపోవడంతో పాటుగా వినిమయం కూడా తగ్గనుంది. ఇది మరింత ఆర్థిక మందగమనం వైపు దారి తీయనుంది. గడిచిన జనవరిలో గ్రామీణ ప్రాంతాల్లో సిపిఐ 6.85 శాతానికి ఎగిసింది. ఇంతక్రితం డిసెంబర్‌లో ఇది 6 శాతంగా ఉంది. అహారోత్పత్తుల ద్రవ్యోల్బణం 4.19 శాతం నుంచి 5.94 శాతానికి పెరిగింది. ద్రవ్యోల్బణం కట్టడికి ఆర్‌బిఐ వరుసగా ఆరో సారి వడ్డీ రేట్లను పెంచి రెపోరేటును 6.5 శాతానికి చేర్చింది.

ఆఫ్‌లైన్‌లోనూ డిజిటల్ చెల్లింపులు

- హెచ్‌డిఎఫ్‌సి పైలెట్ ప్రాజెక్టు

న్యూఢిల్లీ : ప్రయివేటు రంగంలోని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఇంటర్నెట్ లేనప్పటికీ ఆఫ్‌లైన్‌లో డిజిటల్ చెల్లింపులు చేసేలా సేవలను ప్రారంభించింది. ప్రయోగాత్మకంగా ఈ సేవలను ప్రారంభించినట్లు ఆ బ్యాంక్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఆర్‌బిఐ రెగ్యూలేటరీ అనుమతులతో నాలుగు నెలల పాటు దశళ వారిగా రూ.200 పరిమితి చెల్లింపులతో ఆఫ్‌లైన్ డిజిటల్ చెల్లింపులను అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది. ఆఫ్‌లైన్ పే పేరుతో ఈ సేవలను ప్రారంభించినట్లు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ వెల్లడించింది. ఈ సేవలపై స్పష్టత రావాల్సి ఉంది.

సిఏ ఫౌండేషన్‌లో అనకాడమీ విద్యార్థుల అర్హత

హైదరాబాద్ : అన్‌లైన్ ఎడ్‌టెక్ పోర్టల్ అనకాడమీకి చెందిన 1250 మందికి పైగా విద్యార్థులు సిఏ ఫౌండేషన్-2022 పరీక్షలో అర్హత సాధించారని ఆ సంస్థ తెలిపింది. 128 పైగా తమ విద్యార్థులు 300 మార్కులు సాధించారని పేర్కొంది. ముగ్గురు 350 పైగా స్కోర్ చేశారని పేర్కొంది. ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో తమ విద్యార్థులు గణితం, అకౌంట్స్, ఎకనామిక్స్, న్యాయశాస్త్రములో అసాధారణమైన మార్కులు సాధించారని తెలిపింది.

లాభాల్లో బిఒఎం టాప్

హైదరాబాద్ : ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల్లో అధిక లాభాల వృద్ధిలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) అగ్రస్థానంలో ఉంది. 2022 డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో 12 పిఎస్‌బిలు సంయుక్తంగా 65 శాతం వృద్ధితో రూ.29,175 కోట్ల నికర లాభాలు సాధించాయి. కాగా.. బిఒఎం ఏకంగా 139 శాతం వృద్ధితో రూ.775 కోట్ల నికర లాభాలు సాధించినట్లు ఆ బ్యాంక్ తెలిపింది. బిఒఎం తర్వాత స్థానంలో యూకో బ్యాంక్ 110 శాతం వృద్ధితో రూ.653 కోట్ల లాభాలు నమోదు చేసింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107 శాతం, ఇండియన్ బ్యాంక్ 102 శాతం చొప్పున పెరుగుదలను సాధించాయి. బిఒఎం స్థూల ఎన్‌పిఎలు 2.94 శాతానికి తగ్గాయి.

BGR ENERGY

బిజిఆర్ ఎనర్జీ సిస్టమ్స్ లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీసు: పా౯, పన్నంగూడ ఇండస్ట్రియల్ ఎస్టేట్, రామాపురం పోస్టు, నెల్లూరు జిల్లా, ఆం.ప్ర-524401
కార్పొరేట్ ఆఫీసు: 443, అన్నాసాలయ్, టేనంపేట్, చెన్నై-600018. ఫోన్:+91 44 24301000, ఫ్యాక్స్: +91 44 24364656
కార్పొరేట్ గుర్తింపు నంబరు:L40106AP1985PLC005318 **ఇమెయిల్:**complince@bgrenergy.com **వెబ్‌సైట్:** www.bgrcorp.com

31 డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలు ఆడిట్‌చేయని స్టాండలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల నివేదిక

రూ/- లక్షలు

క్ర.సం	వివరాలు	స్టాండలోన్			కన్సోలిడేటెడ్		
		త్రైమాసిక ముగింపు 31.12.2022 (ఆడిట్‌చేయనివి)	తొమ్మిది నెలలు ముగింపు 31.12.2022 (ఆడిట్‌చేయనివి)	త్రైమాసిక ముగింపు 31.12.2021 (ఆడిట్‌చేయనివి)	త్రైమాసిక ముగింపు 31.12.2022 (ఆడిట్‌చేయనివి)	తొమ్మిది నెలలు ముగింపు 31.12.2022 (ఆడిట్‌చేయనివి)	త్రైమాసిక ముగింపు 31.12.2021 (ఆడిట్‌చేయనివి)
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	24617	69960	25043	24617	69960	25043
2.	కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	(7526)	(35293)	(7707)	(7627)	(35553)	(7810)
3.	పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	(7526)	(35293)	(7707)	(7627)	(35553)	(7810)
4.	పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	(5821)	(26764)	(5867)	(5922)	(27025)	(5970)
5.	కాలవ్యవధిలో (పన్ను తరువాత) కాలవ్యవధి (సమీకృత లాభం/(నష్టం) లో పూర్తి సమగ్ర ఆదాయం మరియు ఇతర సమగ్ర ఆదాయం(పన్ను తరువాత)	(5829)	(26803)	(6224)	(5930)	(27064)	(6327)
6.	ఈక్విటీ వాటా మూలధనం (పూర్తిగా చెల్లించిన, రూ.10/-చొ॥న ముఖ విలువ)	7216	7216	7216	7216	7216	7216
7.	వాటా ఒక్కింటికి రాబడులు (రూ.10/-చొ॥న)						
	1. బేసిక్: రూ.	(8.07)	(37.09)	(8.13)	(8.16)	(37.34)	(8.23)
	2. డైల్యూటెడ్: రూ.	(8.07)	(37.09)	(8.13)	(8.16)	(37.34)	(8.23)

గమనిక:
1. పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినది మరియు 13 ఫిబ్రవరి, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్క్లోజర్ రిక్వైర్మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేయబడిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక వివరాల నివేదిక పై విధంగా ఉన్నది. ఆర్థిక ఫలితాల పూర్తి ఫార్మేట్ స్టాక్ ఎక్స్ఛేంజి వెబ్‌సైట్స్ **www.nseindia.com** మరియు **www.bseindia.com** మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ పై **www.bgrcorp.com** పై అందుబాటులో ఉంటాయి.

బిజిఆర్ ఎనర్జీ సిస్టమ్స్ లిమిటెడ్ తరపున

ప్రదేశం: చెన్నై
తేది: 13 ఫిబ్రవరి, 2023.

అరుణ్ గోవింద్ రఘుపతి
మేనేజింగ్ డైరెక్టర్

సంపాదకీయం

పేదల కూటికి ఎసరు

దేశంలో కోట్లల్లో ఉన్న బీద బిక్కి జనానికి కాస్తంత ఆహార ఆసరా కల్పించే ప్రజాపంపిణీ వ్యవస్థ (పిడిఎస్)ను నిర్వీర్యం చేసి పేదల నోటికాడి ముద్ద లాగేసే కుట్రలకు కేంద్ర ప్రభుత్వం ఒడిగట్టడం దారుణం. పిడిఎస్‌కు అవసరమైన ఆహార సేకరణను ప్రైవేటీకరించేందుకు అడుగులు వేస్తున్న మోడీ సర్కార్, పంపిణీని సైతం ప్రైవేటీకరించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. లక్ష్యం పిడిఎస్‌లోనూ కార్పొరేట్లను ప్రవేశపెట్టి లాభాలు దోచిపెట్టడం. మోడీ ప్రభుత్వ అంతరంగం మొన్న ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో ఆవిష్కృతమైంది. ఆహార సబ్సిడీకి రూ.90 వేల కోట్లు కోత పెట్టడంతో ప్రభుత్వ కుతంత్రం ప్రజలకు బోధ పడింది. పిడిఎస్ వ్యయ నియంత్రణలు, ఉచిత ఆహార పథకం పరిధి కుదింపునకు నీతి ఆయోగ్ చేసిన సిఫారసులకు అనుగుణంగానే బడ్జెట్‌లో కేంద్రం ఆ పద్దుకు కత్తెర వేసిందని 'ది రిపోర్టర్స్ కలెక్టివ్' ఆధారాలతో బట్టబయలు చేసింది. ఆహార భద్రతా కార్యక్రమాలకు, పిడిఎస్ అమలుకు నీతి ఆయోగ్ వ్యతిరేకంగా ఉందని వెల్లడించింది. రిపోర్టులోని అంశాల ఆధారంగానే సుప్రీం కోర్టుకు కేంద్ర ప్రభుత్వం అఫిడవిట్ ఇవ్వగా, తోసిపుచ్చిన సర్వోన్నత న్యాయస్థానం, 2021 జనాభా ప్రాతిపదికన ఆహార భద్రతా చట్టాన్ని అమలు చేయాలంది. సుప్రీం సూచన అమలుకు బడ్జెట్‌లో నిధులు పెంచాల్సి ఉండగా తగ్గించడాన్నిబట్టి అత్యున్నత న్యాయస్థానం కంటే నీతి ఆయోగ్ నివేదికనే మోడీ సర్కార్ గీటురాయిగా పరిగణించింది.

జాతీయ ఆహార భద్రతా చట్టం 2013లో యుపిఎ-2 హయాంలో వచ్చింది. కిలో రూ.3 కు బియ్యం, రూ.2 కు గోధుమలు పేదలకు ఒక్కొక్కరికి నెలకు ఐదు కిలోల వంతున అందించడం యాక్ట్ లక్ష్యం. చట్టానికి కొన్ని పరిమితులు వున్నప్పటికీ గ్రామీణ ప్రజల్లో 75 శాతం, పట్టణాల్లో 50 శాతం చట్టం పరిధిలోకొచ్చారు. దాదాపు 81 కోట్లకుపైన ప్రజలు కాస్తయినా ఊరట పొందుతున్నారు. మోడీ ప్రభుత్వం వచ్చింది లగాయతు ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్‌ను పలచన చేసేందుకు కంకణం కట్టుకుంది. పేదలకు నేరుగా ఆహార ధాన్యాలను పంపిణీ చేయకుండా నగదు బదిలీ (డిబిటి) నినాదం ఎత్తుకుంది. ఆహార ధాన్యాలు పంపిణీ చేయకుండా ఇచ్చే సబ్సిడీని లెక్కకట్టి నగదు బదిలీ చేస్తే, బహిరంగ మార్కెట్‌లో నిత్యావసరాల ధరలు పెరిగితే, ఆ ధరలకు ధాన్యాలను పేదలు కొనుక్కోలేక ఆహారానికి దూరమవుతారు. డిబిటి కోసం రాష్ట్రాలపై కేంద్రం ఒత్తిడి చేస్తోంది. ప్రజలు వ్యతిరేకిస్తుండటంతో మన రాష్ట్రం సహా చాలా చోట్ల అమలు తాత్కాలికంగా వాయిదా పడింది. పిడిఎస్‌ను కుదించే చర్యల్లో మరొకటి 'ఒకే దేశం- ఒకే రేషన్ కార్డు'. దీని లక్ష్యమూ వీలైన మేరకు కార్డులను, లబ్ధిదారులను కుదించి నిధులు మిగుల్చుకోవడం. పేదలందరికీ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ వర్తించట్లేదు. పేదరికం కొలబద్దలు అసంబద్ధంగా ఉన్నాయి. రాష్ట్రాలు తమ పరిధిలో రేషన్ కార్డులిస్తున్నాయి. వాటన్నింటికీ కేంద్రం సబ్సిడీపై ఆహార ధాన్యాలు సరఫరా చేయట్లేదు. కేంద్రం ఇచ్చేది పోను మిగతా ఖర్చు రాష్ట్రాలే భరిస్తున్నాయి. పేదలకు చేసే ఆ కొద్ది సాయానికీ మోడీ ప్రభుత్వం ఎసరు పెట్టాలని చూస్తోంది.

2023-24 బడ్జెట్‌లో ఆహార సబ్సిడీ పద్దు కుదించుకుపోయింది. ఈ ఏట సవరించిన అంచనాలు రూ.2.14 లక్షల కోట్లు కాగా వచ్చే ఏడాదికి రూ.1.37 లక్షల కోట్లకు తగ్గింది. ఆహార భద్రతా చట్టం అమలుకు ఆహార ధాన్యాల సేకరణకు రూ.72 వేల కోట్ల నుంచి 59 వేల కోట్లకు తగ్గించారు. కరోనా ఇక్కట్లు ఇంకా తొలగలేదు. ఉచిత ఆహార ధాన్యాలు కొనసాగించాల్సి ఉంది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్‌లో మన దేశం పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక కంటే దిగువన 107వ స్థానంలో ఉంది. పోషకాహార లోపంతో శిశువులు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. మరణాలూ సంభవిస్తున్నాయి. కోట్లాది మంది ఒక్కపూట తిండికీ నోచక ఆకలికి అలమటిస్తున్నారు. ప్రభుత్వ నయా-ఉదారవాద విధానాల వలన అంతరాలు పెరిగి పేదరికం తీవ్ర రూపం దాల్చుతోందని పలు గణాంకాలు చెబుతున్నాయి. ఈ తరుణంలో ఆహార సబ్సిడీ పెంచాల్సి ఉంది. సార్వజనీన పిడిఎస్ అవశ్యంగా మారింది. మోడీ సర్కారు కార్పొరేట్ల లాభాల కోసం పరితపించి పేదల కడుపు కాల్చడాన్ని ప్రజలు ప్రతిఘటించాలి.

మహనీయుల మాట

తప్పులు దిద్దుకోవడానికి కమ్యూనిస్టులు ఎల్లప్పుడూ సిద్ధంగా వుండాలి. ఎందుకంటే, తప్పులు ప్రజా ప్రయోజనాలకు వ్యతిరేకమైనవి.

\- మావో

毛澤東

క్రోనీ కేపిటలిజమే ఒక ఆర్థిక వ్యూహమైతే?

హిండెన్‌బర్గ్ సంస్థ తనపై చేసిన ఆరోపణలు నిజానికి భారతదేశం మీద ఎక్కుపెట్టిన దాడి అని గౌతమ్ అదానీ అభివర్ణించడం ప్రాధాన్యత గల అంశం. ఈ ఉదంతం జరగడానికి కొద్ది రోజుల ముందే బిబిసి మోడీ మీద ఒక డాక్యుమెంటరీని విడుదల చేసింది. ఆ డాక్యుమెంటరీ బ్రిటిష్ ప్రభుత్వపు వలసవాద దృక్పథానికి అద్దం పడుతోందని, అందుచేత అది వాస్తవానికి భారతదేశం మీద చేసిన దాడి అని దానికి ముద్ర వేశారు. సరిగ్గా మోడీ ప్రకటించిన మాదిరిగానే తనపై దాడిని మొత్తం దేశం మీదే జరిగిన దాడితో సమానంగా ప్రకటించే ధైర్యం అదానీకి వచ్చిందంటే దానికి కారణం అటువంటి ప్రకటనతో మోడీ పూర్తిగా ఏకీభవిస్తాడనే భరోసా అదానీకి ఉండబట్టే. మోడీ, అదానీ ఇద్దరూ తమని దేశానికి ప్రతిరూపంగా పరిగణించుకుంటున్నారు. కార్పొరేట్-హిందూత్వ కూటమికి కేంద్ర బిందువుగా మోడీ-అదానీ కూటమి ఉంది. అందుచేత వారి దృష్టిలో దేశం అంటే వారిద్దరే. ఈ దేశం భవిష్యత్తు బాగుండడం అంటే రాజకీయంగా మోడీ తిరుగులేని స్థానంలో కొనసాగుతూ వుండడం, ఆర్థిక రంగంలో అదానీ నిరంతరం సంపద పెంచుకుంటూ వుండడం. వారి దృష్టిలో ఈ రెండూ జరగకపోతే దేశానికి భవిష్యత్తు లేనట్టే.

ప్రభాత్ పట్నాయక్

ఆ సిద్ధాంతాన్ని అంగీకరిస్తే, మోడీని గాని, అదానీని గాని అనైతికంగా వ్యవహరిస్తున్నారనో, నీతివిరుద్ధంగా ప్రవర్తిస్తున్నారనో విమర్శించలేం. ఎందుకంటే వారిద్దరూ ఏం చేసినా అది తప్పకుండా దేశ ప్రయోజనాల కోసమే చేసినట్టు. తక్కిన అన్ని అంశాలకన్నా దేశ ప్రయోజనాలే అత్యంత ప్రధానం. దేశ ప్రయోజనాలను కేవలం దేశద్రోహులో, దేశానికి శత్రువులుగా ఉన్నవారో మాత్రమే వ్యతిరేకిస్తారు. కనుక వారిద్దరినీ ఏ విధంగా విమర్శించినా అది దేశద్రోహమే ఔతుంది.

తనను విమర్శించడం అంటే అది దేశ వ్యతిరేకమే అని అదానీ చేసిన ప్రకటనను హిండెన్‌బర్గ్ సంస్థ కొట్టిపారేసింది. మోసం చేసినవాడు దేశభక్తి ముసుగు వేసుకున్నంత మాత్రాన చేసిన మోసం చెరిగిపోదని ప్రకటించింది. దేశ ప్రయోజనాలు అంటే ఏమిటో, దేశ భక్తి అంటే ఏమిటో వ్యక్తులతో నిమిత్తం లేకుండా స్వతంత్రంగా ముందు నిర్వచించి ఆ తర్వాత ఆ కొలబద్ద ప్రకారం ఏదైనా ఒక ఘటనను పరిశీలించి అది దేశానికి ప్రయోజనకరమో కాదో నిర్ధారించాలి. కాని ఇక్కడ దేశ ప్రయోజనం అంటేనే మోడీ-అదానీ ద్వయం అన్నంతగా మమేకం అయిపోయాక ఇక విమర్శించడం అనేది సాధ్యమే కాదు. తనను తాను సమర్థించుకోడానికి అదానీ వాడుకున్న వాదన ఇదే.

మోడీ ప్రభుత్వం అనుసరించిన ఆర్థిక విధానం ప్రజల ప్రయోజనాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. కేవలం తన 'ఆశ్రిత' కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే పని చేస్తున్నది. జాతీయ ఆర్థిక సంస్థలైన ఎస్‌బిఐ, ఎల్‌ఐసి వంటి సంస్థలను అడ్డగోలుగా వాడుకుని ప్రైవేటు వ్యక్తుల సామ్రాజ్యాలను నిర్మించుకున్నారు. బడా పెట్టుబడిదారులకు పన్నులలో భారీ రాయితీలను కల్పిస్తున్నారు. దాని వలన ఏర్పడే లోటును పూడ్చుకోడానికి పేద ప్రజల సంక్షేమం కోసం చేయవలసిన ఖర్చులో కోతలు పెడుతున్నారు. మామూలుగా పెట్టుబడిదారులకోసం పని చేసే ప్రభుత్వాలు కూడా ఆ విధంగా చేయవు. అందుకే ఈ ప్రభుత్వ విధానాలను 'ఆశ్రిత పెట్టుబడిదారీ' విధానం (క్రోనీ కేపిటలిజం) అని విమర్శిస్తాం. ఈ 'ఆశ్రిత పెట్టుబడిదారీ' విధానాన్ని సమర్థించుకోడానికే వాళ్ళు "ఇదంతా దేశ ప్రయోజనాల కోసమే' అన్న సిద్ధాంతాన్ని ముందుకు తెస్తున్నారు. దేశం అంటే ఏమిటో, ఆ దేశాన్ని ఏ విధంగా నిర్మించాలో హిందూత్వ సిద్ధాంతం చెప్పిదానిని వాడుకుంటున్నారు.

కొద్దిమంది ఎంపిక చేసుకున్న వ్యక్తుల సంపదలను పెంచుకోడానికి అనుసరిస్తున్న వికృతమైన తప్పుడు విధానాలను మామూలుగా ఎవ్వరూ బాహాటంగా చెప్పుకోరు, సమర్ధించుకోరు. ఒకవేళ తప్పుడు విధానాలను అనుసరించినా, వాటిని ఏదో ఒక విధంగా కప్పిపుచ్చడానికి, చాటుమాటుగా చేయడానికి పూనుకుంటారు. కాని మోడీ హయాంలో 'ఆశ్రిత పెట్టుబడిదారీ' విధానం ఏకంగా ఒక ఆర్థిక వ్యూహంగా మారిపోయింది. దానిని కప్పిపుచ్చుకోడానికి మోడీ ప్రభుత్వం ఏమాత్రమూ ప్రయత్నించడం లేదు సరికదా 'దేశ ప్రయోజనాల' ముసుగులో సమర్ధించుకోజూస్తున్నది.

గతంలో దక్షిణ కొరియా లో కూడా ఇదే విధంగా జరిగిందన్నట్టుగా చరిత్రకారుడు ఆడమ్ టూజె వంటి వారు అంటున్నారు. కాని అక్కడికీ, ఇక్కడ ఇప్పుడు జరుగుతున్నదానికీ మౌలికంగానే ఒక తేడా ఉంది. దక్షిణ కొరియాలో గాని, రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం జపాన్‌లో గాని యావత్తు ప్రభుత్వ వ్యవస్థలన్నీ గుత్త పెట్టుబడిదారీ గ్రూపులతో సమన్వయం చేసుకుని వ్యవహరించాయి. ప్రభుత్వం గాని, ప్రభుత్వ వ్యవస్థలు గాని తీసుకునే నిర్ణయాలను గుత్త సంస్థలు నిర్దేశించడం, ఈ వ్యవస్థలన్నీ ఆ గుత్త సంస్థల సంపదలను వృద్ధి చేయడానికి తోడ్పడడం జరిగింది. ఐతే అందుకు ఒక వ్యవస్థాపరమైన ఏర్పాటు అమలులో ఉండేది. కాని మన దేశంలో అటువంటి ఏర్పాటు అంటూ ఏదీ లేదు. ఉన్నది కేవలం దేశాధినేతకి, ఆ వ్యాపార దిగ్గజానికి మధ్య ఉన్న సంబంధం మాత్రమే. దాని కారణంగానే ఆ వ్యాపార దిగ్గజానికి సకల వ్యవహారాలూ జరిగిపోతున్నాయి.

> అదానీ వ్యవహారాల మీద విచారణ జరపకుండా ఉండడం అసాధ్యం. అలా జరపకపోతే అంతర్జాతీయ మదుపరులలో మన మీద విశ్వాసం పోతుంది. ఒకవేళ ఏదో నామమాత్రపు విచారణ జరిపి అదానీ ఏ తప్పూ చేయలేదని నివేదికను తీసుకువచ్చినా, అటువంటి విచారణ పట్ల అంతర్జాతీయ పెట్టుబడిదారులలో ఎటువంటి నమ్మకమూ ఉండదు. అందుచేత అదానీలకు ఏదో ఒక శిక్ష తప్పదు. అది చిన్న శిక్షే అయినా, ఆ తర్వాత రాజకీయ అధినేతకు, ఈ వ్యాపారదిగ్గజానికి మధ్య పాత స్థాయిలో లంకె కొనసాడం కష్టం ఔతుంది.



> ప్రతీ దేశ ఆర్థిక వ్యవస్థకూ విదేశీ నిధుల ప్రవాహం కొనసాగడం చాలా అవసరం. ఒకసారి మన దేశ ప్రభుత్వం తప్పుడు పద్ధతులకు పాల్పడిన వ్యాపార దిగ్గజాన్ని నియంత్రించలేని చేతకానితనాన్ని ప్రదర్శించాక విదేశీ మదుపరుల విశ్వాసం మన దేశం మీద లేకుండా పోతుంది. అప్పుడు విదేశీ నిధుల ప్రవాహం తగ్గిపోతుంది. అందువలన విదేశీ వ్యాపార చెల్లింపులలో లోటు పెరుగుతుంది. దాని పర్యవసానాలను తట్టుకోవడం కష్టసాధ్యం ఔతుంది.

ఇక నాజీ జర్మనీలో కూడా పాలక పార్టీకి, వ్యాపార సంస్థలకు మధ్య ఒక సన్నిహిత కూటమి ఉండేది. యుద్ధం ప్రారంభానికి ముందు నాజీ జర్మనీలో ఒక్కో వ్యాపార సంస్థతో ఒక్కో నాజీ నేత సంబంధం పెట్టుకుని వ్యవహరించేవాడు. ఆ వ్యాపార సంస్థల మధ్య పోటీ ఉండేది. ఒకానొక వ్యాపార సంస్థతో సంబంధం కలిగివుండే నాయకుడు గనుక పార్టీలో పట్టు కోల్పోతే ఆ సంస్థ కూడా నష్టపోయేది. లూషినో విస్కొంటీ తీసిన 'ది డామ్డ్' అన్న సినిమాలో దీనిని బాగా చూపించారు (ఒకసారి యుద్ధం మొదలయ్యాక ఉత్పత్తి యావత్తూ యుద్ధావసరాలకోసం ఒక కేంద్రీకృత ప్లాన్ ప్రకారం జరిగింది.).

అన్ని రకాల ఫాసిస్టు ప్రభుత్వాల పాలనలోనూ గుత్త పెట్టుబడిదారులకు, ప్రభుత్వానికి నడుమ ఒక కూటమి (ఒక లాలూచీ) ఉండడం చూశాం. అందుకే ముస్సోలినీ "రాజ్యం, కార్పొరేట్ శక్తులు కలగలిసిపోవడమే ఫాసిజం" అని నిర్వచించాడు. మన దేశంలో సైతం ఇప్పుడు మనం చూస్తున్నది అదే.

ఐతే కొద్దిమంది రాజకీయ నాయకులు, మరికొద్దిమంది బడా వ్యాపారవేత్తలు కూడబలుక్కుని వ్యవహరించడం ద్వారా పెట్టుబడిదారీ వ్యవస్థను తమ చిత్తం వచ్చినట్టు నడిపించడం, ఆ వ్యవస్థను పూర్తిగా తమ కనుసన్నలలోనే నడిపించడం సాధ్యం కాదు. ఒక దేశంలోని పెట్టుబడిదారీ వ్యవస్థను తక్కిన ప్రపంచంతో సంబంధం లేనివిధంగా దానిచుట్టూ ఒక కోటగోడను కట్టేయగలిగితే, అప్పుడు ఆ దేశంలో రాజకీయ అధినేత, వ్యాపార దిగ్గజం కలిసి తమ పెత్తనాన్ని చెలాయించడం సాధ్యపడవచ్చునేమో. కాని పెట్టుబడి ప్రపంచీకరణ జరిగిన తర్వాత అటువంటిది సాధ్యం కాదు.

దేశం మీద పట్టు సంపాదించిన తర్వాత ఆ వ్యాపార దిగ్గజం కేవలం దేశీయ ఆర్థిక వ్యవస్థ పరిధి లోపలే తన ఆర్థిక కార్యకలాపాలను పరిమితం చేసుకోడు. అలా పరిమితం అయితే, దేశం లోపల ఉన్న పోటీలో అతడు తన పైచేయిని కోల్పోయే ప్రమాదం ఉంది. తక్కిన వ్యాపార దిగ్గజాలు అతడిని స్వాహా చేసే అవకాశం ఉంటుంది. అందుకే రాజకీయ అగ్ర అధినేత ప్రాపకం సంపాదించిన తర్వాత ఆ వ్యాపార దిగ్గజం అంతర్జాతీయ రంగంలోకి అడుగుపెడతాడు. ఒకసారి ఆ విధంగా అడుగుపెట్టగానే ఇక అతగాడి లావాదేవీలన్నీ అంతర్జాతీయంగా వివిధ దిగ్గజాల పరిశీలనకు గురవుతాయి. అంతర్జాతీయ పోటీ లోకి అతడు దిగగానే ఆ అంతర్జాతీయ పోటీ నియమాలన్నీ పాటించవలసి వుంటుంది. ఒకవేళ ఆ నియమాలను గనుక అతిక్రమిస్తే వెంటనే అందరి చూపూ అతడిపైన పడుతుంది. అతడు శిక్షకు పాత్రుడౌతాడు. తక్కినవారందరికీ ఏవో నీతి నియమాలు ఉండినందువలన కాదుగాని, ఆ యా దిగ్గజాల మధ్య ఉండే పోటీ కారణంగా ఈ విధంగా జరుగుతుంది. ఇప్పుడు అదానీ విషయంలో జరిగిందదే.

అతడి సంస్థను కాపాడేందుకు ప్రభుత్వం తన తోడ్పాటును అందించి వుండొచ్చు. కాని ఒకసారి అందరి దృష్టిలో పడి, అంతర్జాతీయ "అభిప్రాయం" అతడి సంస్థకు ప్రతికూలంగా మారిన తర్వాత అటువంటి తోడ్పాటును కొనసాగించడం కూడా కష్టం అవుతుంది. ప్రతీ దేశ ఆర్థిక వ్యవస్థకూ విదేశీ నిధుల ప్రవాహం కొనసాగడం చాలా అవసరం. ఒకసారి మన దేశ ప్రభుత్వం తప్పుడు పద్ధతులకు పాల్పడిన వ్యాపార దిగ్గజాన్ని నియంత్రించలేని చేతకానితనాన్ని ప్రదర్శించాక విదేశీ మదుపరుల విశ్వాసం మన దేశం మీద లేకుండా పోతుంది. అప్పుడు విదేశీ నిధుల ప్రవాహం తగ్గిపోతుంది. అందువలన విదేశీ వ్యాపార చెల్లింపులలో లోటు పెరుగుతుంది. దాని పర్యవసానాలను తట్టుకోవడం కష్టసాధ్యం ఔతుంది.

ఒకవేళ ఈ వ్యాపార దిగ్గజం ఏదో ఒక విధంగా ఈ పరిస్థితుల్లో నిలదొక్కుకోగలిగినా, మోడీ ప్రభుత్వం ప్రదర్శించే పొగరుమోతుతనం మాత్రం కొనసాగడం కుదరదు. అదానీ వ్యవహారాల మీద విచారణ జరపకుండా ఉండడం అసాధ్యం. అలా జరపకపోతే అంతర్జాతీయ మదుపరులలో మన మీద విశ్వాసం పోతుంది. ఒకవేళ ఏదో నామమాత్రపు విచారణ జరిపి అదానీ ఏ తప్పూ చేయలేదని నివేదికను తీసుకువచ్చినా, అటువంటి విచారణ పట్ల అంతర్జాతీయ పెట్టుబడిదారులలో ఎటువంటి నమ్మకమూ ఉండదు. అందుచేత అదానీలకు ఏదో ఒక శిక్ష తప్పదు. అది చిన్న శిక్షే అయినా, ఆ తర్వాత రాజకీయ అధినేతకు, ఈ వ్యాపార దిగ్గజానికి మధ్య పాత స్థాయిలో లంకె కొనసాడం కష్టం ఔతుంది. తన 'ఆశ్రితుడికి" శిక్ష పడిన తర్వాత దేశ ప్రయోజనాలంటే ఆ ఆశ్రితుడి ప్రయోజనాలే అన్న సిద్ధాంతమూ పలచబడుతుంది. ఒక విధంగా కార్పొరేట్-హిందూత్వ కూటమి దూకుడు కొనసాగడం కష్టం అవుతుంది.

పెట్టుబడి ప్రపంచీకరణ క్రమానికి, జాతి రాజ్యానికి మధ్య ఉండే వైరుధ్యం ఈ అదానీ ఉదంతం రూపంలో బైటపడింది. అది హిందూ రాజ్యమే కావొచ్చు. కాని, ప్రపంచీకరణ జరిగే క్రమంలో, అంతర్జాతీయంగా నెలకొన్న పోటీ నడుమ ఒక రాజ్యం ఆ అంతర్జాతీయ పోటీ నిబంధనలకు అతీతంగా వ్యవహరించడం సాధ్యం కాదు.

(స్వేచ్ఛానుసరణ)

సమస్య

వరద నీటిని వాడుకోలేమా!

రాయలసీమ రాళ్లసీమగా మారిందని, గుక్కెడు నీటి కోసం తపిస్తుంటారని, ఉపాధి లేక గ్రామాలకు గ్రామాలు వలస పోతున్నాయని చెబుతుంటాము. కాని కృష్ణా నది నీళ్లు అటుంచగా వర్షపు నీళ్లతో పాటు పెన్నా వరద నీరు కూడా మూడేళ్ల కాలంలో 965 టియంసిలు సముద్రంపాలు కావడమే నేటి విషాదం! వందలాది టియంసిల నీరు సముద్రంపాలు కాకుండా వాటిని ఒడిసి పట్టి నిల్వ చేసుకొనే మినీ జలాశయాలు రాయలసీమలో నిర్మించి వుంటే రెండేళ్లకొక సారైనా క్షామ పీడిత ప్రాంత ప్రజలు కొద్దిపాటి పంటలు పండించుకొనే అవకాశం లభించేది. ఎప్పుడో కాంగ్రెస్ హయాంలో పెన్నా నదిపై నిర్మించిన మధ్య తరహా జలాశయాలు తప్ప తదుపరి వచ్చిన ప్రభుత్వాలు పెన్నా బేసిన్‌లో కొత్తగా ఒక్క ప్రాజెక్టు నిర్మించలేదు. గండికోట గాలేరు-నగరి పథకంలో భాగంగా నిర్మింపబడింది. రాయలసీమ లోనే కాదు వర్షాభావ ప్రాంతాల్లో ఈ విధానం అమలు చేయాలని గతంలో ఫ్యామిన్ కమిషన్ చేసిన సూచనలను ఎవరూ పట్టించుకోలేదు.

వి. శంకరయ్య

కర్ణాటకలో పడే భారీ వర్షాలతో తరచూ పెన్నా నదిలో వచ్చే వరద నీరు పూర్తిగా నిల్వ చేసుకొనే వనరులు లేవు. కర్ణాటక నుండి అనంతపురం జిల్లాలో ప్రవేశించే పెన్నా నది ఆఖరుగా నెల్లూరు జిల్లాలో సముద్రంలో కలుస్తుంది. గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వ గణాంకాలు తీసుకొంటే ఈ సంవత్సరం నెల్లూరు జిల్లా లోని సోమశిల జలాశయం (పెన్నాపై ఆఖరు రిజర్వాయర్) నుండి 200 వందల టియంసిలు నీరు సముద్రం పాలైనది. అంత క్రితం నీటి సంవత్సరంలో అనూహ్యంగా 415 టియంసిలు నీరు అంత క్రితం సంవత్సరం 350 టియంసిలు నీరు సముద్రంలో కలసింది. పెన్నా బేసిన్ లో అనంతపురం, కర్నూలు, కడప, నెల్లూరు ఉమ్మడి జిల్లాలున్నాయి. ఇన్ని వందల టియంసిలు నీరు సముద్రం పాలు కావడానికి బాధ్యులెవరు? పాలకులే కదా! పెన్నా నదిపై కొన్నేళ్ల క్రితం నిర్మించిన మూడు నాలుగు జలాశయాలను విస్తరించ లేకపోయినా వున్నవి వున్నట్లు పటిష్టపరిచే చర్యలు చేపట్టలేదు! శిధిలావస్థలో వున్న ఈ జలాశయాల కింద మెయిన్ కాలువలు డిస్ట్రిబ్యూటరీలు పరమ అధ్వానంగా వున్నాయి. రిజర్వాయర్‌లలో కొద్దిపాటి నీళ్లు వున్నా పొలాలకు పారుదల సదుపాయం లేదు. వేదవతిపై నిర్మింపబడి వున్న భైరవాణితిప్ప జలాశయంలో రెండు టిఎంసిల నీళ్లు వున్నా కాలువలు సరిగా లేవని ఇటీవల రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు.

గతంలో తీవ్ర వివాదాల మధ్య అయినా సోమశిల నిర్మాణం జరిగింది కాబట్టి దాని నీటి నిల్వ సామర్థ్యం 78 టియంసిలైతే ప్రస్తుతం 66.85 టియంసిలు నీరు వుంది. మరి సముద్రం పాలైన వందలాది టియంసిల నీళ్లు కూడా "సీమ" కెందుకు ఉపయోగ పడ లేదు? ఈ ఏడు పెన్నా బేసిన్ నుండి 200 టియంసిలు నీరు సముద్రం పాలైతే నేడు బేసిన్ లోని అన్ని జలాశయాల్లో (గండికోట గాలేరు నగరిలో భాగం) నీళ్లు పాతిక టియంసిలు కూడా వుండవు. పెన్నా నదిపై తొలి పథకం అప్పర్ పెన్నా (పేరూరు డ్యాం అంటారు). అప్పర్ పెన్నార్ నీటి నిల్వ సామర్థ్యం 1.81 టియంసిలైతే ప్రస్తుతం 1.45 టియంసిలు వున్నాయి. ఇన్ని నీళ్లు వున్నాయంటే ఈ రిజర్వాయర్ కింద కాలువలు, డిస్ట్రిబ్యూటరీలు పరమ అధ్వానంగా వుండటమే. పెన్నా, అహోబిలం కథ మరీ దయనీయంగా వుంది. పైగా ఈ జలాశయానికి తుంగభద్ర ఎగువ కాలువ నీళ్లు కూడా వస్తాయి. 11.4 టియంసిలు నిల్వ సామర్థ్యంతో దీని నిర్మాణం జరిగితే ప్రస్తుతం 4.86 టియంసిలు నీరు వుంది. మిడ్ పెన్నార్ కథ అంతకు మించి లేదు. దీని నిల్వ సామర్థ్యం 5.17 టియంసిలైతే ప్రస్తుతం 3.39 టియంసిలు వున్నాయి. వీటన్నింటి తలదన్నే విధంగా మైలవరం జలాశయముంది. దీని నిల్వ సామర్థ్యం 9.98 టియంసిలైతే ప్రస్తుతం కేవలం 1.36 టియంసిలు వున్నాయి. ప్రభుత్వాల నిర్వాకం ఇలా వుంది.

ఇదిలా వుండగా కృష్ణానదీ జలాల్లో తమకు న్యాయమైన వాటా లేదని సీమవాసులు ఆందోళన చేస్తుంటారు. నికర జలాలు దేవుడెరుగు. కనీసం వరద జలాలనైనా నిల్వ చేసే జలాశయాలు సీమలో లేవు. శ్రీశైలం జలాశయం నుండి వందలాది టియంసిలు నీరు సాగర్ తదుపరి కృష్ణ బ్యారేజీ చేరి తుదకు సముద్రంలో కలిసిపోతున్నాయి.

ఈ సంవత్సరం శ్రీశైలం జలాశయానికి వంద సంవత్సరాల రికార్డును బద్దలు చేస్తూ 2018.16 టియంసిలు నీరు వచ్చి చేరింది. ఇప్పుడు కేవలం 55.75 టియంసిలు నీరు మాత్రమే వుంది. శ్రీశైలం కింద భాగంలో నీటి అవసరం లేకున్నా రెండు రాష్ట్రాలు పోటీ పడి విద్యుదుత్పత్తి కింద వదిలేశాయి. కాని రాష్ట్ర ప్రభుత్వం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండీ తీసుకున్న నీళ్లు కేలవం 118.72 టియంసిలు మాత్రమే. శ్రీశైలం జలాశయంలో 854 అడుగుల మేర నీరు వుంటేనే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి నీళ్లు తీసుకొనే వీలు వుంటుందని సీమను కోన సీమ చేస్తామని చెప్పి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎత్తిపోతల పథకం కోర్టు వివాదంలో చిక్కుకున్నది. కాని వందలాది టియంసిలు వరద నీరు శ్రీశైలం చేరినా కేవలం 118.72 మాత్రం తీసుకొన్నారంటే ప్రభుత్వ డొల్ల తనం బహిర్గతమౌతోంది. అదే విధంగా హంద్రీనీవా నుండి డిసెంబరు ఆఖరుకు కేవలం 15.21 టియంసిలు ఎత్తిపోశారు. ఫలితంగా పత్తికొండ ప్రాంతాల్లో పెట్టిన పంటలు బాగా దెబ్బ తిని రైతులు తీవ్రంగా నష్టపోయారు.

(వ్యాసకర్త : విశ్రాంత పాత్రికేయులు,
సెల్ : 9848394013)

★

సెటైర్

చెవి..కన్ను..నోరు..

"అదో కొత్త ఆసుపత్రి. అదేమీ ధర్మాసుపత్రి కాదు. పైసలు తీసుకునే ఆసుపత్రీ కాదు. అందులో ఒక ప్రత్యేక విభాగం ఉంది. దాని గురించికూడా చెబుతా"

"మరి ఎలాంటి ఆసుపత్రి చెప్పు"

"చెప్తా చెప్తా...అన్నీ చెప్తా వినడానికి చెవులున్నాయా... "

"ఉన్నాయ్"

"చూడడానికి కళ్లున్నాయా...."

"ఉన్నాయ్"

"చెప్పడానికి నోరుందా...."

"ఉంది"

"అన్నీ సరిగ్గా ఉన్నాయా..."

"ఉన్నాయి"

"అన్నీ పని చేస్తున్నాయా"

"చేస్తున్నాయి"

"మరి దేశంలో జరిగేవన్నీ చూస్తున్నావా, వింటున్నావా, వాటి గురించి మాట్లాడుతున్నావా"

"లేదు"

"ఎందుకని?"

"ఎందుకనంటే మరి....."

"చెప్పు ఎందుకని?"

"ఎందుకంటే దేశభక్తి మరి!!"

సరే ఆ ఆసుపత్రిని చూద్దామని పోతే ఒక్కో రూముకు ఒక్కో పేరుంది. అన్నీ మామూలుగా చూసేవే అవి. ఇంకా పోతూ పోతూ ఉంటే కనిపించింది ఒక డిపార్టుమెంటు. చెవి, కన్ను, నోరు శాఖ అని. మామూలుగా చెవి, ముక్కు, గొంతు కదా ఉండాల్సింది, ఇదేమిటి ఇలా ఉంది. ఏమో ఇదో కొత్త శాఖనేమో. ప్రపంచ ఆరోగ్య సంస్థ వాళ్ళు కొత్తగా ప్రవేశ పెట్టారేమో? ఐనా ఎవరినైనా అడిగితే పోలా అనుకుంటూ అక్కడ ఓ పెద్దాయన కనిపిస్తే అడిగా "ఈ శాఖ ఎప్పటినుండి మొదలు పెట్టారూ" అని.

"ఈరోజే మొదలు బాబూ" అన్నాడు.

"ఎందుకు..." అని అడిగా

"చూడు బాబూ మనిషికి చెవి, కన్ను ఉండేది బాగా వినమని, బాగా చూడమని. అందుకే అవి రెండు రెండు ఉంటాయి. నోరు మాత్రం ఒక్కటే, తక్కువ మాట్లాడమని. ఇది మా సారు చిన్నప్పుడు క్లాసులో చెప్పింది"

"అవును మా టీచరమ్మ కూడా చెప్పింది" నేనూ నా టీచర్ గురించి చెప్పుకోవాలి కదా

"కదా..... మరి నేడు జరుగుతున్నది ఏమిటి?"

"అందరూ బాగా వింటున్నారు, చూస్తున్నారు కదా?!"

"చూడ్డమంటే ఊరికే చూడడం కాదు బాబూ"

"మరి......?"

"ఏమి జరుగుతోందో, ఎందుకు జరుగుతోందో చూస్తున్నారా?"

"ఇప్పుడే కొద్దిగా అర్థమవుతోంది, మీరే చెప్పండి క్లియరుగా......"

"చెబుతా బాబూ. చెప్పడమే కాదు ఈ దవాఖానాలో కొత్తగా పెట్టిన ఈ శాఖలో కూడా అదే చేయబోతున్నా"

"ఏది...?"

"చెవితో సరిగ్గా వినడం ఎట్లా, ఎవరు చెప్పింది బాగా వినాలి, ఏది మెదడుకు పంపాలి, ఏది ఇంకో చెవి లోంచి వదిలేయాలి. పనిగట్టుకొని కొందరు పొద్దున లేచినప్పటి నుండి చెప్పే విషయాలను ఎలా వినాలి అన్నవి చెవికి సంబంధించి. ఇక కన్ను... రోజూ పేపర్లలో, టీవీల్లో, వాట్సప్పుల్లాంటి ఎలక్ట్రానిక్ మీడియాలో పెట్టే వార్తలు, దేశభక్తి సందేశాలు చదివి వాటిలో నిజమైనది ఏది అన్న విషయాన్ని కంటితో చూడడమే కాదు ఎలా అన్వయించుకోవాలో చెబుతాం. ఇక ముఖ్యమైనది నోరు. ఊరకే నోరుంది కదా అని మాట్లాడడం ఎంత తప్పో, అవసరమైనప్పుడు ఎలా మాట్లాడాలో కూడా తెలుసుకోవాలి. అదే ఇక్కడ చేస్తాం".

"మీరు వినిందే నిజమని, మీరు చదివిందే నిజమని, మీరు మాట్లాడిందే నిజమని మేమెందుకు అనుకోవాలి?"

"అసలైన పాయింటుకే వచ్చావు. అది నేర్పడానికే ఈ ప్రయత్నం. అలా ఎందుకు చేస్తున్నారో చూపాలన్నదే మా తాపత్రయం. మేము చెప్పేవే కాదు...ఇతరులు చెప్పేవీ బాగా వినమంటున్నాం, అలాగే చూసేవి, చదివేవి కూడా ".

"ఐతే ఎవరివైపూ ఉండరన్నమాట"

"ప్రజలవైపు ఉందామనే కదా ప్రయత్నమంతా. కృష్ణుడు కుచేలుడిని చేరదీసే రోజులు పోయాయి. కుబేరుడికి షేక్ హ్యాండిచ్చే రోజులు, కుబేరుడిని ఆలింగనం చేసుకొనే రోజులు, అతడి ఆస్తులను కాపాడే రోజులొచ్చాయి. ఆ విషయాన్నే చూసేటట్టు, వినేటట్టు, మాట్లాడేటట్లు చేస్తాం ఈ ఆసుపత్రిలోని ఈ విభాగంలో......"

"ప్రొసీడ్ సార్ ప్రొసీడ్ . గాంధీ గారి మూడు కోతుల కథను తారుమారు చేయండి".

\- జంధ్యాల రఘుబాబు
సెల్ : 9849753298

'జవాన్'లో అల్లు అర్జున్

బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్ అట్లీ దర్శకత్వంలో రానున్న చిత్రం 'జవాన్'. హీరోయిన్‌గా లేడీ సూపర్ స్టార్ నయన తార నటిస్తోంది. ఈ సినిమాలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించనున్నారనే ప్రచారం జరుగుతోంది. చిత్రంలో అతిథి పాత్ర కోసం బన్నీని చిత్రబృందం సంప్రదించిందనే వార్త సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఒకవేళ బన్నీ ఈ ప్రాజెక్టులో నటించేందుకు అంగీకరిస్తే బీటౌన్‌తో పాటు ఇటు తెలుగులోనూ సినిమా హైప్ అవుతుందని అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం అల్లు అర్జున్ 'పుష్ప2' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు.

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
Gr. & 1st Floor, Sri Narayana Bhawan, Sai Baba Street,
Daba Gardens, Visakhapatnam-530020.

O.A No.907 / 2022

Between: Union Bank of India, Satyanarayanapuram Branch, Vijayawada. Rep by its Authorised Officer. ......Applicant Bank
And
Syed Mohiddin and Another .... Defendants

NOTICE TO

DEFENDANTS: 1) Syed Mohiddin, S/o. Syed Karimuddin, Door No.77-38-15, Santhinagar, Prakashnagar, Payakapuram, Vijayawada-520015. **2) Syed Sirjuddin, S/o. Syed Mohiddin,** Door No.77-38-15, Santhinagar, Prakashnagar, Payakapuram, Vijayawada-520015.

SUBSTITUTED SERVICE OF SUMMONS TO THE DEFENDANT BY WAY OF PAPER PUBLICATION

Whereas, the Applicant Bank instituted an Application Under Section19 of The Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against the Defendants for Recovery of sum of mentioned therein together with current and future interest, costs and for other relief's. You are hereby summoned to appear and file written statement before this tribunal at **10.30 AM**. or at such time immediately thereafter according to the convenience of tribunal on **01-03-2023.**

If you intend to file any documents you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the tribunal either in person or by a Pleader/Advocate duly instructed.

Take Notice that, in default of your appearance on the day mentioned herein before the proceedings will be heard and determined in your absence.

Given under my hand and seal of the Tribunal on this date **03rd day of February-2023.**

SIGNATURE OF THE OFFICER AUTHORIZED TO ISSUE SUMMONS

మూడు పాత్రల్లో బాలకృష్ణ

బాలకృష్ణ, అనిల్ రావిపూడి కలయికలో రాబోతున్న సినిమాలో బాలకృష్ణ మూడు పాత్రల్లో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ మూడు పాత్రలు మూడు స్టేజ్‌ల్లో వస్తాయని సమాచారం. ముప్పై ఏళ్ల యువకుడి గెటప్‌తో పాటు ఏభై ఏళ్ల వ్యక్తిగా.. అలాగే డబ్బై ఏళ్ల పెద్దాయనగా కూడా బాలకృష్ణ లుక్ ఉండనుంది. కథ విషయాని కొస్తే.. ముప్పై ఏళ్ల వయసులో ఆవేశంలో చేసిన గొడవల కారణంగా హీరోకి 14 ఏళ్లు శిక్ష పడుతుందట. అలా జైలు నుంచి ఏభై ఏళ్ల వయసులో విడుదలైన హీరో జీవితంలో చోటు చేసుకునే సంఘటనల ఆధారంగా ఈ సినిమా సాగేలా కథ రాసుకున్నారని సమాచారం.

రెమ్యూనరేషన్ లేదంట!

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో ఓ సినిమా రాబోతోన్న సంగతి తెలిసిందే. ప్రభాస్ ప్రస్తుతం వరుస పాన్ ఇండియా చిత్రాలు చేస్తుండటంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఓ వార్త వైరలవుతోంది. ప్రభాస్ ఈ చిత్రానికి ఎలాంటి రెమ్యూనరేషన్ తీసుకోవడం లేదని సమాచారం. సినిమా బడ్జెట్ పరిమితికి మించి పెరగకుండా ఉండేందుకు ఈ సినిమా కోసం ప్రభాస్ ఒక్క పైసా కూడా తీసుకోవడం లేదని వార్తలు వినిపిస్తున్నాయి.



నెట్‌ఫ్లిక్స్‌కి 'రానా నాయుడు' వార్నింగ్

దగ్గుబాటి వెంకటేశ్, రానా ప్రధాన పాత్రల్లో కలిసి నటిస్తున్న యాక్షన్ క్రైమ్ డ్రామా వెబ్ సిరీస్ 'రానా నాయుడు'. అమెరికన్ క్రైమ్ డ్రామా సిరీస్ 'రే డోనవన్' ఆధారంగా తెరకెక్కుతున్న.. ఈ వెబ్ సిరీస్‌కి సుపర్ణ వర్మ, కరణ్ అన్షుమన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సిరీస్ త్వరలో 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో నెట్‌ఫ్లిక్స్ ప్రమోషన్స్ ప్రారంభించింది. అయితే ప్రమోషన్స్‌లో భాగంగా రానాకు, నెట్‌ఫ్లిక్స్‌కు వార్నింగ్ ఇస్తున్నట్లు 'వెంకీమామ' ట్విట్టర్‌లో ఓ వీడియోను షేర్ చేశాడు. 'చాలా పెద్ద తప్పు చేస్తున్నావు నెట్‌ఫ్లిక్స్.. రానా నాయుడులో హీరో ఎవరు? నేను. అందంగా కనిపించేది ఎవరు? నేను. స్టార్ ఎవరు? అది కూడా నేనే. ఫ్యాన్స్ కూడా నా వాళ్లే ఉన్నారు కాబట్టి ఈ షోకి రానా నాయుడు కాదు 'నాగా నాయుడు' అని టైటిల్ పెట్టండి. నాతో మజాక్‌లొద్దు.. మజాక్ మజాక్ మే అబ్దుల్ రజాక్ అవుతుంది అని నెట్‌ఫ్లిక్స్‌కి వార్నింగ్ ఇచ్చాడు. అయితే ఈ వీడియో కొద్ది సేపటికే వైరల్‌గా మారింది. కాగా ఈ వీడియోలో వెంకీ లుక్ బాగుందంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. దీనికి నెట్‌ఫ్లిక్స్ ట్విట్టర్‌లో స్పందిస్తూ.. ఈ సమస్యను ఎలా పరిష్కరించగలం అంటూ రానాని ట్యాగ్ చేసింది.

త్వరలో తారల క్రికెట్

త్వరలో తారల క్రికెట్ పోటీ మొదలుకానుంది. సెలబ్రిటీ క్రికెట్ లీగ్ (సిసిఎల్) పేరుతో రానున్న ఈ సీజన్‌లో 8 ప్రాంతాల నుండి జట్లు పోటీపడనున్నాయి. రాయ్‌పూర్, బెంగళూరు, హైదరాబాద్, జోధ్‌పూర్, త్రివేండ్రం, జైపూర్ సహా ఆరు నగరాలు 19 గేమ్‌లు జరగనున్నాయి. సల్మాన్ ఖాన్ (బ్రాండ్ అంబాసిడర్‌గా), రితేష్ దేశ్‌ముఖ్ కెప్టెన్‌గా ముంబై హీరోస్, ఆర్య కెప్టెన్‌గా చెన్నై రైనోస్, వెంకటేష్ కో ఓనర్– అఖిల్ కెప్టెన్‌గా తెలుగు వారియర్స్, మనోజ్ తివారీ కెప్టెన్‌గా భోజ్‌పురి దబాంగ్స్, మోహన్ లాల్ కో ఓనర్‌గా కుంచాకో బోబన్ కెప్టెన్‌గా కేరళ స్ట్రైకర్స్, బోనీ కపూర్ ఓనర్‌గా జిసుసేన్ గుప్తా కెప్టెన్‌గా బెంగాల్ టైగర్స్, సుదీప్ కెప్టెన్‌గా కర్ణాటక బుల్డోజర్స్, సోనూసూద్ కెప్టెన్‌గా పంజాబ్ దే షేర్ టీమ్‌లు పోటీలో తలపడనున్నాయి.

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
Gr. & 1st Floor, Sri Narayana Bhawan, Sai Baba Street,
Daba Gardens, Visakhapatnam-530020.

O.A No.918 / 2022

Between: Union Bank of India, Satyanarayanapuram Branch, Vijayawada. Rep by its Authorised Officer. ......Applicant Bank
And
Vemuri Kalyana Chakravarthy and two others .... Defendants

NOTICE TO

DEFENDANTS: 1) Vemuri Kalyan Chakravarthi, S/o. Srinivasa Rao. **2) Vemuri Srinivasa Rao, S/o. Vemuri Srinivasa Rao,** S/o. Venkteswara Rao, **3) Vemuri Lakshmi,** W/o. Srinivasa Rao, Door No.41-27-61/2, Kothamachine Road, Krishnalanka, Vijayawada-520013.

SUBSTITUTED SERVICE OF SUMMONS TO THE DEFENDANT BY WAY OF PAPER PUBLICATION

Whereas, the Applicant Bank instituted an Application Under Section19 of The Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against the Defendants for Recovery of sum of mentioned therein together with current and future interest, costs and for other relief's. You are hereby summoned to appear and file written statement before this tribunal at **10.30 AM**. or at such time immediately thereafter according to the convenience of tribunal on **24-02-2023.**

If you intend to file any documents you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the tribunal either in person or by a Pleader/Advocate duly instructed.

Take Notice that, in default of your appearance on the day mentioned herein before the proceedings will be heard and determined in your absence.

Given under my hand and seal of the Tribunal on this date **03rd day of February-2023.**

SIGNATURE OF THE OFFICER AUTHORIZED TO ISSUE SUMMONS

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా

అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచి, ఫస్ట్ ఫ్లోర్, ప్లాట్ నెం.50, శ్రీనగర్ కాలనీ, రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073.
ఫోన్ : 040-23755686/23745686 ఇ-మెయిల్ : hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్ : www.karnatakabank.com CIN : L85110KA1924PLC001128

స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన

స్థిరాస్తులు అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు లోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన, రుణదాతకు మార్టిగేజి చేసిన / చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు బ్రాంచి (ఫోన్: 99852 02444)** అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడిందని, సదరు ఆస్తులను రుణదాతచే ''ఎక్కడ ఉన్నది అక్కడే'' ''ఉన్నది ఉన్నట్లే'' మరియు ''యదాతథం'' ప్రాతిపదికపై **తేది.03.03.2023** అమ్మకానికి తెలిపిన తేదీన విక్రయించబడునని దిగువ పేర్కొనబడిన **ఋణగ్రహీతలు / హామీదారులు / సహపూచీదారులు** బకాయిపడిన మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవనీ సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రస్తుడు(లు) మరియు గ్యారంటీదారుడు(లు)లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

వ.నెం.1: ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు యొక్క పేరు & చిరునామా, సింబాలిక్ స్వాధీనత యొక్క తేదీ మరియు సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు:
(1) మెస్సర్స్ మారం కాటన్ సిండికేట్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న **యజమాని: శ్రీ అంజిరెడ్డి మారం,** చిరునామా నెం.27, ఏటుకూరు రోడ్డు, గుంటూరు-522003. **(2) శ్రీ అంజిరెడ్డి మారం, తండ్రి: శ్రీ హనుమా రెడ్డి, (3) శ్రీ బాల అంజిరెడ్డి మారం, తండ్రి: శ్రీ పెద్ద హనుమరెడ్డి** మరియు **(4) శ్రీమతి మారం సుజాత, భర్త: అంజిరెడ్డి మారం, మొత్తం నెం.(2), (3) మరియు (4) అందరి నివాసం:** నెం.20-18-17, మేనకా గాంధీ నగర్, 3వ లైను, ఏటుకూరు రోడ్డు, గుంటూరు-522003. **సింబాలిక్ స్వాధీనత తేది:** 08.07.2022.
బకాయి మొత్తం: i) **PSOD A/C NO.2557000600475001** క్రింద **రూ.2,83,33,454.89 (అక్షరాల రెండు కోట్ల ఎనభైమూడు లక్షల ముప్పైమూడు వేల నాలుగు వందల యాభై నాలుగు రూపాయలు మరియు ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే) + 01.02.2023** తేదీనుండి వడ్డీ + వ్యయాలు. ii) **PSTL A/C NO. 2557001801150301** క్రింద **రూ.43,02,988.27 (అక్షరాల నలభై మూడు లక్షల రెండు వేల తొమ్మిది వందల ఎనభై ఎనిమిది రూపాయలు మరియు ఇరవై ఏడు పైసలు మాత్రమే) + 01.02.2023** తేదీనుండి వడ్డీ + వ్యయాలు వెరశి మొత్తంబకాయి: **రూ.3,26,36,443.16 (అక్షరాల మూడు కోట్ల ఇరవై ఆరు లక్షల ముప్పై ఆరు వేల నాలుగు వందల నలభై మూడు రూపాయలు మరియు పదహారు పైసలు మాత్రమే)**
ఆస్తి యొక్క వివరము: గుంటూరు, బైపాస్ రోడ్డు, వాల్కాట్ డాబా నగర్, వాల్కాట్ దాదాసాహెబ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, పట్టా నెం.1053, సర్వే నెం.43/5, 43/6, 43/7 &44/7 నందు **శ్రీ అంజిరెడ్డి మారం కి చెందిన** 1733.33 చ॥గ॥ విస్తీర్ణముగల ఇండస్ట్రియల్ ప్లాట్‌కు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** బి.నవీన్‌కుమార్ మరియు ఇతరుల యొక్క ఆస్తి; **దక్షిణం:** 30' అ॥ వెడల్పు గల రోడ్డు; **పడమర:** 40' అ॥ వెడల్పుగల రోడ్డు; **ఉత్తరం:** వేముల పద్మావతి యొక్క స్థలము.

రిజర్వుధర : రూ.2,08,28,927/- (అక్షరాల రెండు కోట్ల ఎనిమిది లక్షల ఇరవై ఎనిమిది వేల తొమ్మిది వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే) (టిడియస్ కలుపుకొని)
చెల్లించవలసిన బయానా : రూ.20,82,892/- (అక్షరాల ఇరవై లక్షల ఎనభైరెండు వేల ఎనిమిది వందల తొంభై రెండు రూపాయలు మాత్రమే)

వ.నెం.2: ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు యొక్క పేరు & చిరునామా, సింబాలిక్ స్వాధీనత యొక్క తేదీ మరియు సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు:
(1) శ్రీమతి ఝాన్సీ రాణి నల్లాక, భర్త: శ్రీ శివనాగేశ్వరరావు నల్లాక, నివాసం: డి.నెం.5-58, నల్లాక వారి వీధి, ఏటుకూరు, గుంటూరు-522017. **(2) శ్రీమతి అనుపమ నల్లాక, భర్త: లేటు శ్రీ మార్కండేయులు నల్లాక,** నివాసం: డి.నెం.5-58/1, నల్లాక వారి వీధి, ఏటుకూరు, గుంటూరు-522017. **(3) శ్రీ కిరణ్‌కుమార్ నల్లాక, తండ్రి: శ్రీ శివ నాగేశ్వరరావు,** నివాసం: డి.నెం.5-58/1, నల్లాక వారి వీధి, ఏటుకూరు, గుంటూరు-522017. **(4) శ్రీ శివ నాగేశ్వరరావు నల్లాక, తండ్రి: శ్రీ మస్తాన్ రావు,** నివాసం: డి.నెం.5-58, నల్లాక వారి వీధి, ఏటుకూరు, గుంటూరు-522017. **(5) శ్రీ మార్కండేయులు జిడుగు, తండ్రి: శ్రీ వెంకట నారాయణ,** నివాసం: నెం.1-189, సాయిబాబా టెంపుల్ దగ్గర, ఏటుకూరు, గుంటూరు-522017. **(6) శ్రీమతి స్రవంతి నల్లాక, భర్త: కిరణ్‌కుమార్ నల్లాక,** నివాసం: డి.నెం.5-58/1, నల్లాక వారి వీధి, ఏటుకూరు, గుంటూరు-522017. **(7) శ్రీ నల్లాక జోషిత, తండ్రి: లేటు శ్రీ మార్కండేయులు నల్లాక,** నివాసం: డి.నెం.5-58/1, నల్లాక వారి వీధి, ఏటుకూరు, గుంటూరు-522017. **(8) శ్రీ నల్లాక భాను హరిప్రసాద్, తండ్రి: లేటు శ్రీ మార్కండేయులు నల్లాక,** నివాసం: డి.నెం.5-58/1, నల్లాక వారి వీధి, ఏటుకూరు, గుంటూరు-522017. **సింబాలిక్ స్వాధీనత తేది:** 06.07.2022.
బకాయి మొత్తం: TL A/c No. 2557001600314701 క్రింద **రూ.49,11,393.33 (అక్షరాల నలభై తొమ్మిది లక్షల పదకొండు వేల మూడు వందల తొంభై మూడు రూపాయలు మరియు ముప్పైమూడు పైసలు మాత్రమే)** 04.02.2023 తేదీనుండి భవిష్యవడ్డీ ప్లస్ వ్యయాలు.
ఆస్తి యొక్క వివరము: గుంటూరు, న్యూ గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, ఏటుకూరు గ్రామము, డి.నెం.119/1ఎ, డోర్ నెం.4-84/4 నందు **శ్రీమతి ఝాన్సీ రాణి నల్లాక కు చెందిన** 236.11 చ॥గ॥ విస్తీర్ణము మరియు అందులో నిర్మించిన భవనమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** 18 వెడల్పుగల రోడ్డు; **దక్షిణం:** ప్లాట్ నెం.13; **పడమర:** యన్.మార్కండేయులు యొక్క ప్లాట్ నెం.8; **ఉత్తరం:** 20 వెడల్పుగల రోడ్డు.

రిజర్వుధర : రూ.1,31,30,000/- (అక్షరాల ఒక కోటి ముప్పై ఒక్క లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే) (టిడియస్ కలుపుకొని)
చెల్లించవలసిన బయానా : రూ.13,13,000/- (అక్షరాల పదమూడు లక్షల పదమూడు వేల రూపాయలు మాత్రమే)

వ.నెం.3: ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు యొక్క పేరు & చిరునామా, సింబాలిక్ స్వాధీనత యొక్క తేదీ మరియు సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు:
(1) మెస్సర్స్ జి కోటిరెడ్డి సన్స్ & కో తరఫున పార్టనర్ శ్రీ మార్కండేయులు జిడుగు, చిరునామా: డి.నెం. 24-11-111, మిర్యాలవారి వీధి, పట్నంబజారు, గుంటూరు-522003. **(2) శ్రీ మార్కండేయులు జిడుగు, తండ్రి: శ్రీ వెంకట నారాయణ, (3) శ్రీ శివ నాగేశ్వరరావు నల్లాక, తండ్రి: శ్రీ మస్తాన్ రావు, (4) శ్రీమతి ఝాన్సీ రాణి నల్లాక, భర్త: శ్రీ శివనాగేశ్వరరావు నల్లాక, (5) శ్రీమతి అనుపమ నల్లాక, భర్త: లేటు శ్రీ మార్కండేయులు నల్లాక, (6) శ్రీమతి జిడుగు శివజోత్స్న, భర్త: శ్రీ మార్కండేయులు జిడుగు, (7) శ్రీ నల్లాక జోషిత, తండ్రి: లేటు శ్రీ మార్కండేయులు నల్లాక మరియు (8) శ్రీ నల్లాక భాను హరిప్రసాద్, తండ్రి: లేటు శ్రీ మార్కండేయులు నల్లాక,** నెం.(2)&(6) నివాసం: నెం.1-189, సాయిబాబా టెంపుల్ దగ్గర, ఏటుకూరు, గుంటూరు-522003. నెం.(3)&(4) నివాసం: డి.నెం.5-58, నల్లాక వారి వీధి, ఏటుకూరు, గుంటూరు-522003. నెం.(5), (7)&(8) చిరునామా: డి.నెం.5-58/1, ఏటుకూరు, గుంటూరు-522017. **సింబాలిక్ స్వాధీనత తేది:** 05.07.2022.
బకాయి మొత్తం: PSOD A/c No. 2557000600469701 క్రింద **రూ.3,99,41,626.59 (అక్షరాల మూడు కోట్ల తొంభై తొమ్మిది లక్షల నలభై ఒక్క వేల ఆరు వందల ఇరవై ఆరు రూపాయలు మరియు యాభై తొమ్మిది పైసలు మాత్రమే)** 01.02.2023 తేదీనుండి భవిష్యవడ్డీ ప్లస్ వ్యయాలు.
ఆస్తి-I యొక్క వివరము: గుంటూరు సిటీ, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ లిమిట్స్, సాయిబాబా టెంపుల్ దగ్గర, ఏటుకూరు గ్రామము, డి.నెం.113, డోర్ నెం.1-189 నందు **శ్రీ మార్కండేయులు జిడుగుకి చెందిన** 210 చ॥గ॥ విస్తీర్ణము మరియు అందులో గల రెసిడెన్షియల్ భవనమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** దాసరి సూర్యారావుకు చెందిన ఆస్తి; **దక్షిణం:** రోడ్డు; **పడమర:** జిడుగు సీతారామయ్యకు చెందిన ఆస్తి; **ఉత్తరం:** జిడుగు మధుసూధనరావుకు చెందిన ఆస్తి.

రిజర్వుధర : రూ.50,00,000/- (అక్షరాల యాభై లక్షల రూపాయలు మాత్రమే)
చెల్లించవలసిన బయానా : రూ.5,00,000/- (అక్షరాల ఐదు లక్షల రూపాయలు మాత్రమే)

ఆస్తి-II యొక్క వివరము: గుంటూరు, ఏటుకూరు గ్రామపంచాయతీ, డి.నెం.106/6 నందు **శ్రీ మార్కండేయులు జిడుగు మరియు శ్రీ శివనాగేశ్వరరావు నల్లాక కి చెందిన** 362.50 చ॥గ॥ విస్తీర్ణము గల ఖాళీ రెసిడెన్షియల్ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: విస్తీర్ణం: 201 చ॥గ॥: తూర్పు:** యన్.శివనాగేశ్వరరావు & కిరణ్‌కుమార్ యొక్క ఆస్తి; **దక్షిణం:** పంచాయతీ రోడ్డు; **పడమర:** ఇతరుల ఆస్తి; **ఉత్తరం:** యన్.రామకృష్ణారావు యొక్క ఆస్తి. **విస్తీర్ణం: 161.50 చ॥గ॥: తూర్పు:** యల్.పెద్దన్న యొక్క ఆస్తి; **దక్షిణం:** పంచాయతీ రోడ్డు; **పడమర:** యన్.మార్కండేయులు యొక్క ఆస్తి; **ఉత్తరం:** యన్.శివనాగేశ్వరరావు & కిరణ్‌కుమార్ యొక్క ఆస్తి. **మొత్తం విస్తీర్ణం: 362.50 చ॥గ॥**

రిజర్వుధర : రూ.24,65,000/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల అరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)
చెల్లించవలసిన బయానా : రూ.2,46,500/- (అక్షరాల రెండు లక్షల నలభైఆరు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)

ఆస్తి-III యొక్క వివరము: గుంటూరు, ఏటుకూరు గ్రామపంచాయతీ, సిజిజిబి బ్యాంక్ దగ్గర, సమీప డి.నెం.4-81-1&2, డి.నెం.119/1ఎ నందు **శ్రీ మార్కండేయులు జిడుగుకి చెందిన** 164.70 చ॥గ॥ విస్తీర్ణము గల ఖాళీ రెసిడెన్షియల్ స్థలము ప్లాట్ నెం.27కు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.26; **దక్షిణం:** యు.చంద్రం; **పడమర:** 18అ॥ వెడల్పుగల రోడ్డు; **ఉత్తరం:** 18అ॥ వెడల్పుగల రోడ్డు.

రిజర్వుధర : రూ.12,50,000/- (అక్షరాల పన్నెండు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)
చెల్లించవలసిన బయానా : రూ.1,25,000/- (అక్షరాల ఒక లక్ష ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)

ఆస్తి-IV యొక్క వివరము: గుంటూరు, ఏటుకూరు, ఏటుకూరు గ్రామపంచాయతీ, రామాలయం దగ్గర, డి.నెం.104-8-1150, న్యూ జియమ్‌సి, డి.నెం.5-58, అసెస్‌మెంట్ నెం.789, డి.నెం.109 నందు **శ్రీ మార్కండేయులు జిడుగు మరియు శ్రీ శివనాగేశ్వరరావు నల్లాక కి చెందిన** 67.50 చ॥గ॥ విస్తీర్ణము గల స్థలము మరియు అందులోని రెసిడెన్షియల్ ఇంటికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ఉమ్మడి గల్లీ బజారు; **దక్షిణం:** యన్.రాధాకృష్ణమూర్తి యొక్క ఆస్తి; **పడమర:** టి.దానారావు యొక్క ఆస్తి; **ఉత్తరం:** డి.మస్తాన్ యొక్క ఆస్తి.

రిజర్వుధర : రూ.16,00,000/- (అక్షరాల పదహారు లక్షల రూపాయలు మాత్రమే)
చెల్లించవలసిన బయానా : రూ.1,60,000/- (అక్షరాల ఒక లక్ష అరవై వేల రూపాయలు మాత్రమే)

ఆస్తి-V యొక్క వివరము: గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, గోరంట్ల, బాలకృష్ణ టవర్స్ దగ్గర, శివాలయం దగ్గర, గోరంట్ల డి.నెం.446 నందు **శ్రీమతి అనుపమ నల్లాక కి చెందిన** 149.6 చ॥గ॥ విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** డి.నరసింహారావు యొక్క ఆస్తి; **దక్షిణం:** 15 అ॥ వెడల్పుగల రోడ్డు; **పడమర:** వై.వెంకటేశ్వర్లు యొక్క ఆస్తి; **ఉత్తరం:** బి.సుబ్బారావు యొక్క ఆస్తి.

రిజర్వుధర : రూ.15,25,000/- (అక్షరాల పదిహేను లక్షల ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)
చెల్లించవలసిన బయానా : రూ.1,52,500/- (అక్షరాల ఒక లక్ష యాభైరెండు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)

ఆస్తి-VI యొక్క వివరము: గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, గోరంట్ల, బాలకృష్ణ టవర్స్ దగ్గర, శివాలయం దగ్గర, గోరంట్ల డి.నెం.446 నందు **శ్రీమతి జిడుగు శివజోత్స్న కి చెందిన** 200.6 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం.4 ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** యమ్.పద్మావతి యొక్క ఆస్తి; **దక్షిణం:** 15 అ॥ వెడల్పుగల రోడ్డు; **పడమర:** వై.వెంకటేశ్వర్లు యొక్క ఆస్తి; **ఉత్తరం:** డి.నరసింహారావు యొక్క ఆస్తి.

రిజర్వుధర : రూ.19,00,000/- (అక్షరాల పంతొమ్మిది లక్షల రూపాయలు మాత్రమే)
చెల్లించవలసిన బయానా : రూ.1,90,000/- (అక్షరాల ఒక లక్ష తొంభై వేల రూపాయలు మాత్రమే)

వ.నెం.4: ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు యొక్క పేరు & చిరునామా, సింబాలిక్ స్వాధీనత యొక్క తేదీ మరియు సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు:
(1) శ్రీ మార్కండేయులు జిడుగు, తండ్రి: శ్రీ వెంకట నారాయణ, నివాసం: నెం.1-189, సాయిబాబా టెంపుల్ దగ్గర, ఏటుకూరు, గుంటూరు-522017. **(2) శ్రీమతి ఝాన్సీ రాణి నల్లాక, భర్త: శ్రీ శివనాగేశ్వరరావు నల్లాక,** నివాసం: డి.నెం.5-58, నల్లాక వారి వీధి, ఏటుకూరు, గుంటూరు-522003. **(3) శ్రీమతి జిడుగు శివజోత్స్న, భర్త: శ్రీ మార్కండేయులు జిడుగు,** నివాసం: నెం.1-189, సాయిబాబా టెంపుల్ దగ్గర, ఏటుకూరు, గుంటూరు-522017. **(4) శ్రీమతి అనుపమ నల్లాక, భర్త: లేటు శ్రీ మార్కండేయులు నల్లాక,** నివాసం: డి.నెం.5-58/1, నల్లాక వారి వీధి, ఏటుకూరు, గుంటూరు-522017. **(5) శ్రీ నల్లాక జోషిత, తండ్రి: లేటు శ్రీ మార్కండేయులు నల్లాక,** నివాసం: డి.నెం.5-58/1, నల్లాక వారి వీధి, ఏటుకూరు, గుంటూరు-522017. **(6) శ్రీ నల్లాక భాను హరిప్రసాద్, తండ్రి: లేటు శ్రీ మార్కండేయులు నల్లాక,** నివాసం: డి.నెం.5-58/1, నల్లాక వారి వీధి, ఏటుకూరు, గుంటూరు-522017. **సింబాలిక్ స్వాధీనత తేది:** 06.07.2022.
బకాయి మొత్తం: i) **PSOD A/c No. 2557000600479801** క్రింద **రూ.47,17,884.82 (అక్షరాల నలభై ఏడు లక్షల పదిహేడు వేల ఎనిమిది వందల ఎనభై నాలుగు రూపాయలు మరియు ఎనభై రెండు పైసలు మాత్రమే)** 01.02.2023 తేదీనుండి భవిష్యవడ్డీ ప్లస్ వ్యయాలు. ii) **TL A/c No. 2557001600306501** క్రింద **రూ.33,22,688.92 (అక్షరాల ముప్పైమూడు లక్షల ఇరవైరెండు వేల ఆరు వందల ఎనభైఎనిమిది వేల తొంభై రెండు పైసలు మాత్రమే)** 18.01.2023 తేదీనుండి భవిష్యవడ్డీ ప్లస్ వ్యయాలు. వెరశి మొత్తము **రూ.80,40,573.74 (అక్షరాల ఎనభై లక్షల నలభై వేల ఐదు వందల డెబ్భై మూడు రూపాయలు డెబ్భై నాలుగు పైసలు మాత్రమే).**
ఆస్తి యొక్క వివరము: I) గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, ఆర్.అగ్రహారం, బ్లాక్ నెం.9, పట్టా నెం.354, 314 & 293, డి.నెం.33/6 నందు **శ్రీ మార్కండేయులు జిడుగు & శ్రీ నల్లాక మార్కండేయులు కి చెందిన** 1408.55 (990.33+418.22) చ॥గ॥ విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** 40' వెడల్పుగల రోడ్డు; **దక్షిణం:** దుమ్మర్లపాటి సుబ్రమణ్యంకు అమ్మకందారునిచే అమ్మిన స్థలము; **పడమర:** బొల్లం రాములు, మేకల సాంబయ్య మరియు ఇతరుల యొక్క స్థలములు; **ఉత్తరం:** భీమిశెట్టి రామారావు యొక్క స్థలము.

రిజర్వుధర : రూ.1,56,55,000/- (అక్షరాల ఒక కోటి యాభై ఆరు లక్షల యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే) (టిడియస్ కలుపుకొని)
తేది : 10-02-2023
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ADITYA BIRLA CAPITAL
ఆర్థిక పెట్టుబడుల రక్షిత సలహా

ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీసు: ఇండియన్ రాయన్ కాంపౌండు, వేరవల్, గుజరాత్ 362266.
బ్రాంచి ఆఫీసు: ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నం.40-2-5ఎ, సి.వి.ఆర్ చాంబర్, 6వ అంతస్తు, కళానికేతన్ ప్రక్కన, ఎం.జి.రోడ్, విజయవాడ-520010.
సంప్రదించాల్సిన నం.: 1.ఎబిహెచ్ఎఫ్ఎల్ : ఆధీకృత అధికారి శ్రీ. యం. వసంత్, సంప్రదించు నెం. +918939943443, చిరాగ్ లోకాండె : 9773758208
2. ఆక్షన్ సర్వీస్ ప్రొవైడర్ (ఎఎస్‌పి) మెస్సర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్- ఆక్షన్ టైగర్, శ్రీ. రామ్ శర్మ, సంప్రదించు నెం. +91 8000023297

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద, స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి, రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అదికారి, **సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సర్ఫేసీ), యొక్క సెక్షన్ 13(2) కింద** సెక్యూర్ క్రెడిటార్ యొక్క సెక్యూర్డ్ డెబ్ట్ రివకరీ కొరకు రుణగ్రహీతలు సహ రుణగ్రహీతలు ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/సెక్యూర్డ్ క్రెడిటర్‌కు బకాయిగా ఉన్న తదుపరి చార్జీలు మరియు దానిపై వ్యయాల కొరకు క్రింద వివరించిన ఆస్తి వివరాల ప్రకారం "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా అమ్మకానికి పెట్టబడుతుంది.

క్ర. సం.	రుణగ్రహీతలు & సహ-రుణగ్రహీతల పేరు	ఆస్తులు/సెక్యూర్డ్ అసెట్స్ వివరణ	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తాలు	రిజర్వు ధర (ఆర్‌పి)	బయానా	ధరావత్తుకు చివరి తేది:	పరిశీలించు తేది & సమయం	ఇ-వేలం తేది
1.	శ్రీ శేష గిరి బాబు బదుగు, శ్రీమతి ఉష బదుగు మరియు జి.ఆర్. కలర్ స్టూడియో	కృష్ణా రిజిస్ట్రార్ (తూర్పు)జిల్లా, ఉయ్యూరు సబ్ రిజిస్ట్రార్, ఉయ్యూరు మండలం, ఉయ్యూరు నగర పంచాయతీ వద్ద ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఫ్లాట్ నం.403, 3వ అంతస్తు, "రామ్ ఎన్‌క్లేవ్"తో 1154 చ.అడుగులు., ప్లింత్ ఏరియాతో పాటు కామన్ ఏరియా మరియు పార్కింగ్ ఏరియాతో కలిసి 44 చ.గజాలు. లేదా 36.78 చ.మీటర్లు. మొత్తం నుండి బయటకు విస్తీర్ణం 1066.66 చ.గజాలు. తో అన్నీ సౌలభ్యాలు ఆర్.ఎస్.నం.648, 993, 649 లో కుదించబడిన బేరింగ్ ప్లాట్ నం.139, 140,145 మరియు 146 మరియు ఫ్లాట్ హద్దులు: ఉత్తరం: లిఫ్ట్ మరియు ఓపెన్ టు స్కై, దక్షిణం: మెట్లకేస్ మరియు ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కామన్ కారిడార్.	22-11-2021 నాటికి రూ. 43,45,975.95 (నలభై మూడు లక్షల నలభై ఐదు వేల తొమ్మిది వందల డెబ్బై ఐదు రూపాయల తొంభై ఐదు పైసలు) మరియు దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు	Rs.26,10,695/- (ఇరవై ఆరు లక్షల పది వేల ఆరువందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే)	Rs. 2,61,069.48/- (రెండు లక్షల అరవై ఒక్క వేల అరవై తొమ్మిది రూపాయల నలభై ఎనిమిది పైసలు)	06-03-2023.	04-03-2023న ఉదయం 11:00 గం.ల నుండి 04:00 గం.ల మధ్య	07-03-2023
2.	శ్రీ రామకృష్ణా కుతడ మరియు శ్రీమతి సుజాత కుతడ	కృష్ణా జిల్లా, మైలవరం సబ్ రిజిస్ట్రీ, మైలవరం గ్రామం, గ్రామ పంచాయతీ మరియు మండలం వద్ద ఉన్న సైట్ యొక్క విస్తీర్ణం 197 చ.గజాలు. తో ఆర్.ఎస్.నం.166/1 లో ఆర్‌సిసి రూఫ్ నిర్మాణం, డో.నం.8-97, మూల్యాంకనం నం.1500 మరియు హద్దులు: ఉత్తరం: వేముల నరసింహ సైట్, దక్షిణం: పోరంబోక (కెనాల్), తూర్పు: వేముల నాగేశ్వరరావు యొక్క సైట్, పడమర: పంచాయతీ బజార్.	12-05-2021 నాటికి 41,01,377.14/- (నలభై ఒక్క లక్షల ఒక వెయ్యి మూడు వందల డెబ్బై ఏడు రూపాయల పద్నాలుగు పైసలు) మరియు దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు	23,58,257/- (ఇరవై మూడు లక్షల యాభై ఎనిమిది వేల రెండు వందల యాభై ఏడు రూపాయలు మాత్రమే)	2,35,825/- (రెండు లక్షల ముప్పై ఐదు వేల ఎనిమిది వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే)	06-03-2023.	04-03-2023న ఉదయం 11:00 గం.ల నుండి 04:00 గం.ల మధ్య	07-03-2023

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ& నిబంధనల కొరకు, దయచేసి ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క వెబ్‌సైట్ అనగా., https://homefinance.adityabirlacapital.com- సర్ఫేసీ యాక్ట్ క్రింద వేలం కొరకు ఆస్తులు లేదా https://sarfaesi.auctiontiger.net లో ఇవ్వబడిన లింకును పరిశీలించండి.

ప్రదేశం : విజయవాడ
తేది: 14-02-2023

అధీకృత అధికారి,
ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రభుత్వానికి డెడ్‌లైన్

- ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను తక్షణమే పరిష్కరించాలి
- లేకుంటే 26 తర్వాత ఉద్యమం
- సిఎస్‌కు ఎపి జెఎసి అమరావతి వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వానికి ఉద్యోగులు డెడ్‌లైన్ విధించారు. ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, దీర్ఘకాలిక సమస్యలను ఈ నెల 26లోపు పరిష్కారం కాకపోతే ఉద్యమం తప్పదని ఎపి జెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ వలిశెట్టి దామోదరరావు పేర్కొన్నారు. ఈ మేరకు సిఎస్ కెఎస్ జవహర్‌రెడ్డిని కలిసి ఉద్యోగుల సమస్యలపై జాయింట్ యాక్షన్ కమిటీ నేతృత్వంలో ప్రతినిధుల బృందం సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం బొప్పరాజు మీడియాతో మాట్లాడుతూ.. ఉద్యోగులు దాచుకున్న డబ్బులు తమ సొంత అవసరాలకు ప్రభుత్వం చెల్లించకపోవడంతో పిల్లల పెళ్లిళ్లు, ఆస్పత్రులకు వెళ్లి దీర్ఘకాలిక వ్యాధులు నయం చేయించుకోలేక, సొంత ఇల్లు రిపేర్లు చేయించుకోలేక అన్నీ వాయిదాలు వేసుకోవాల్సిన పరిస్థితులు ప్రస్తుతం ఉన్నాయన్నారు. 11వ పిఆర్‌సిలో పొందుపరచిన క్యాడర్ వారి స్కేల్స్‌ను సంబంధిత శాఖాధిపతులకు పంపలేదంటే ఉద్యోగుల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత అర్థమవుతోందన్నారు. 11వ పిఆర్‌సిలో నేటికీ చాలా శాఖల్లో ఉద్యోగులకు స్పెషల్ పేలు, అలవెన్స్‌లు సంగతి తేలలేదన్నారు. 11వ పిఆర్‌సి (అమలు తేదీ 1.4.2020 నుంచి 31.12.21 మధ్య కాలానికి) ఎరియర్స్ నేటికీ చెల్లించలేదన్నారు. పెండింగ్ డిఎలు (1.7.18, 1.1.19, 1.1.23 కాలాలకు) చెల్లించకపోవడం, కొత్త డిఎలు 1.1.22, 01.07.22, 1.1.23 కాలాలకు ఊసేలేదన్నారు. గతేడాది పదవీ విరమణ, మరణించిన ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎవరికీ ఎలాంటి బెనిఫిట్స్ అందలేదన్నారు. ఎరెండ్ లీవ్‌లు, సరెండర్ లీవులు, గ్రూప్ ఇన్సూరెన్స్ లోన్లు, విత్‌డ్రాలు, లీవ్ శాలరీలు, సప్లిమెంట్ బిల్లులు, టూర్ టిఎ బిల్లులు గత రెండేళ్లుగా రావడం లేదన్నారు. రెవెన్యూశాఖలో విఆర్‌ఎలుగా పనిచేస్తూ విఆర్‌ఒ గ్రేడ్-2లుగా పదోన్నతి పొందిన వారందరికీ పరీక్షలతో సంబంధం లేకుండా ప్రొబేషన్ డిక్లేర్ చేసి జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎపి జెఎసి అమరావతి కో ఛైర్మన్లు జి ఓంకార్‌యాద్, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఆర్లయ్య పాల్గొన్నారు.

స్వేచ్ఛాయుత వాతావరణంలో
త్రిపుర ఎన్నికలు నిర్వహించాలి

- ఎన్నికల కమిషన్‌కు సిపిఎం విజ్ఞప్తి

అగర్తలా : ఈ నెల 16న త్రిపుర అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో సిపిఎం ప్రతినిధి వర్గం సోమవారం ఎన్నికల కమిషన్ సభ్యులను కలిసింది. ఎన్నికల సందర్భంగా పెద్ద ఎత్తున హింస చెలరేగగలదని మెజారిటీ ఓటర్లు భయపడుతున్నారని ప్రతినిధి బృందం ఎన్నికల కమిషన్‌కు తెలియజేసింది. ఈ ప్రతినిధి బృందంలో పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్‌బ్యూరో సభ్యులు నీలోత్పల్‌బసు, కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు మురళీధరన్ వున్నారు. ఇటీవల త్రిపురలోకి పెద్ద సంఖ్యలో మోటార్ సైకిళ్లు దిగుమతి అయ్యాయన్న వాస్తవం నుండే ఇలాంటి భయాలు తలెత్తుతున్నాయని వారు చెప్పారు. ఈ మోటార్ సైకిళ్లను నడుపుతూ కిరాయి ముఠాలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడానికి ప్రయత్నిస్తాయని, తద్వారా ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఓటర్లలో పాలక బిజెపి భయాన్ని కలుగజేస్తోందని విమర్శించారు. ఓటర్లను ప్రభావితం చేయడానికి ఇతర బెదిరింపు పద్ధతులు కూడా ఉపయోగిస్తున్నారని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో, ఫ్లాగ్ మార్చ్‌లతో సహా ప్రజల్లో విశ్వాస పునరుద్ధరణ చర్యలు తీసుకోవాలని ప్రతినిధి బృందం ఎన్నికల కమిషన్‌ను కోరింది. ఈ ఫ్లాగ్ మార్చ్‌లనేవి ప్రధాన రహదారులకు మాత్రమే పరిమితం కాకుండా మారుమూల ప్రాంతాల్లో కూడా జరగాలని ప్రతినిధి బృంద సభ్యులు కోరారు. స్వేచ్ఛగా, సక్రమంగా ఎన్నికలు జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఎన్నికల కమిషన్, ప్రతినిధి బృంద సభ్యులకు హామీ ఇచ్చింది. శాంతియుతమైన, సానుకూలమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించబడతాయని తెలిపింది.

అధికారంలోకి వస్తే పాత పెన్షన్ పునరుద్ధరిస్తాం

- త్రిపుర ఎన్నికల ర్యాలీలో ప్రకాశ్ కరత్

అగర్తలా : త్రిపురలో అధికారంలోకి వస్తే పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించడమే ప్రభుత్వం తీసుకోబోయే మొదటి నిర్ణయంగా వుంటుందని సిపిఎం సీనియర్ నేత ప్రకాష్ కరత్ చెప్పారు. పశ్చిమ త్రిపుర జిల్లాలోని ఖాయెర్‌పూర్‌లో ఎన్నికల ర్యాలీలో ఆదివారం కరత్ ప్రసంగించారు. రాష్ట్రంలో వామపక్ష సంఘటన ప్రభుత్వం అధికారంలో వున్నంతవరకు కొత్త పెన్షన్ పథకం అమలు కాలేదని గుర్తు చేశారు. 2018లో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో కొత్త పెన్షన్‌ను అమలు చేసిందని విమర్శించారు. హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని, అక్కడ పాత పెన్షన్ పథకాన్ని తిరిగి పునరుద్ధరించారని గుర్తు చేశారు. త్రిపురలో కూడా వామపక్షాలు అధికారంలోకి వస్తే అదే జరుగుతుందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి దిగజారిందని, 2020 జనవరి నుండి 2022 డిసెంబరు మధ్య కాలంలో 707 అత్యాచార కేసులు నమోదయ్యాయని కరత్ పేర్కొన్నారు. మహిళలపై నేరాలు పెరగడంతో రాష్ట్రానికి చెడ్డపేరు వచ్చిందన్నారు. ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలుపొందాలని బిజెపి పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు చేస్తోందని కరత్ విమర్శించారు. బిజెపి వ్యవహరిస్తున్న ఈ తీరు పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించేందుకు గానూ బిజెపి కుట్రలను భగ్నం చేయాలన్నారు. త్రిపుర వంటి చిన్న రాష్ట్రంలో ప్రతిపక్షాలు విజయం సాధిస్తే, జాతీయవ్యాప్తంగా దాని ప్రభావం, పర్యవసానాలు వుంటాయన్నారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదాన్ని కాపాడేందుకు దేశవ్యాప్తంగా జరిగే ఉద్యమాలు ఊపందుకునేందుకు ఈ రాష్ట్రంలో వామపక్షాల విజయం దోహదం చేస్తుందని తెలిపారు.

ఎన్నో అవకాశాలకు రన్‌వే : ప్రధాని మోడీ

బెంగళూరు : ఏరో ఇండియా-2023 ప్రదర్శన ఎన్నో అవకాశాలకు రన్‌వేగా నిలుస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. కర్ణాటకలోని బెంగళూరు వేదికగా ఏరో ఇండియా-2023 ప్రదర్శనను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'నవ భారత సామర్థ్యాలను చాటిచెప్పేందుకు బెంగళూరు గగనతలం వేదికైంది. ఏరో ఇండియా మన బలాన్ని, సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోంది. ఇది కేవలం ప్రదర్శన మాత్రమే కాదు.. మన ఆత్మవిశ్వాసానికి ప్రతీక. ఈ రోజు దాదాపు 100 దేశాలు మన ప్రదర్శనలో పాల్గొంటున్నాయంటే.. భారత్‌పై ఈ ప్రపంచం ఎంత విశ్వాసంగా ఉందో స్పష్టమవుతోంది. ఇప్పుడు విదేశీ రక్షణ రంగ ఉత్పత్తులకు మన దేశం కేవలం మార్కెట్ మాత్రమే కాదు.. ఎన్నో దేశాలకు బలమైన రక్షణ భాగస్వామిగా మారింది. ప్రపంచంలోనే అతిపెద్ద రక్షణ రంగ ఎగుమతిదారుగా ఎదిగే దిశగా భారత్ ముందడుగు వేస్తోంది' అని అన్నారు.

ఈ ఎయిర్‌షోలో భాగంగా భారత్, విదేశీ రక్షణ కంపెనీల మధ్య రూ.75 వేలకోట్ల విలువైన 251 ఒప్పందాలు జరగనున్నట్లు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ఈ షోలో చివరి రెండు రోజులైన 16,17 తేదీల్లో సామాన్యులు తిలకించేందుకు కర్నాటక ప్రభుత్వం అవకాశం కల్పించనుంది. నిర్వాహకులు ఎంట్రీ టికెట్‌ను రూ.1000గా నిర్ణయించారు. భారతీయ, విదేశీ రక్షణ రంగ సంస్థలు ఈ ప్రదర్శనలో.. భారీ ప్రదర్శనకారుల విభాగంలో తమ ఉత్పత్తులను ప్రదర్శించనున్నాయి. వీటిల్లో ఎయిర్‌బస్, బోయింగ్, లాక్హీడ్ మార్టిన్, ఇజ్రాయిల్ ఏరోస్పేస్, బ్రహ్మోస్ ఏరోస్పేస్, ఆర్మీ ఏవియేషన్, హెచ్‌సి రోబోటిక్స్, సాబ్, సఫ్రాన్, రోల్స్ రాయిస్, ఎల్‌అండ్‌టి, భారత్ ఫోర్జ్ లిమిటెడ్, హెచ్‌ఎఎల్, బిఇఎల్, బిడిఎల్, బిఇఎంఎల్ వంటి సంస్థలున్నాయి.

సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా
బిందాల్, అరవింద్ కుమార్ ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ : జస్టిస్ రాజేష్ బిందాల్, జస్టిస్ అరవింద్ కుమార్ సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా ప్రమాణస్వీకారం చేశారు. సోమవారం ఉదయం వారితో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ ప్రమాణ స్వీకారం చేయించారు. వీరి నియామకంతో సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 34కి చేరింది. అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ బిందాల్, గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న అరవింద్ కుమార్‌లను జనవరి 31 సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే.

ఎపిలో సగటు రైతు అప్పు రూ.2,45,554

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో సగటు రైతు అప్పు రూ.2,45,554 అని కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి భగవత్ ఖరాడ్ తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. తెలంగాణలో సగటు రైతు అప్పు రూ.1,52,113 ఉందని తెలిపారు. జాతీయ స్థాయిలో సగటు రైతు అప్పు రూ.74,121 ఉందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనే సగటు రైతు అప్పు అత్యధికంగా ఉందని కేంద్ర మంత్రి అన్నారు.

డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ ప్రతిపాదన లేదు

ఆంధ్రప్రదేశ్‌లో డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదీ తమ వద్ద లేదని కేంద్ర రక్షణశాఖ సహాయ మంత్రి అజయ్ భట్ వెల్లడించారు. వైసిపి రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి రాతపూర్వకంగా బదులిస్తూ ఎన్‌సిసి కేడెట్లకు సాంకేతిక శిక్షణ ఇచ్చే ఆలోచన లేదని చెప్పారు. యువతలో సత్ప్రవర్తన, క్రమశిక్షణ, వివేకం, జ్ఞానం, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం పెంపొందించి తద్వారా వారు సమాజానికి నిస్వార్థమైన సేవలు అందించడంతో పాటు, రక్షణ దళాల వైపు మొగ్గు చూపే లక్ష్యంతోనే ఎన్‌సిసి కేడెట్లకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

వైజాగ్ స్టీల్ ప్లాంట్‌లో 16,368 మంది కాంట్రాక్టు కార్మికులు

వైజాగ్ స్టీల్ ప్లాంట్‌లో 16,368 మంది కాంట్రాక్టు కార్మికులు ఉన్నారని కేంద్ర ఉక్కు సహాయ మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. సెయిల్‌లో 65,898 మంది కాంట్రాక్టు కార్మికులు ఉన్నారని అన్నారు. గత ఐదేళ్లలో ఒక స్టీల్ యూనిట్ కూడా మూసివేయలేదని, అయితే వైజాగ్ స్టీల్ ప్లాంట్‌లో వంద శాతం పెట్టుబడులు ఉపసంహరించుకునేందుకు సూత్రప్రాయ అంగీకారం తెలిపామని వైసిపి ఎంపి వేంరెడ్డి ప్రభాకర్ రెడ్డి అడిగిన మరో ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. దేశంలో స్టీల్ పరిశ్రమకు ఎటువంటి విద్యుత్ అంతరాయం కలగలేదని వైసిపి ఎంపి పెరుమాళ్ నత్వానీ అడిగిన మరో ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. సెయిల్‌లో 2,472 అవినీతి, అసమర్థత, ఉల్లంఘన వంటి ఫిర్యాదులు అందాయని చెప్పారు.

16.3 శాతం విద్యార్థులు డ్రాపౌట్స్

ఆంధ్రప్రదేశ్‌లో సెకండరీ లెవెల్‌లో విద్యార్థుల డ్రాపౌట్స్ 16.4 శాతం ఉందని కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి సుభాష్ సర్కార్ అన్నారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా గత ఐదేళ్ల డ్రాపౌట్స్ వివరాలు ఇచ్చారు. ఎపిలో సెకండరీ లెవెల్‌లో 2017-18లో 22.9 శాతం, 2018-19లో 16.4 శాతం, 2019-20లో 14.8 శాతం, 2020-21లో 16.7 శాతం, 2021-22లో 16.3 శాతం విద్యార్థుల డ్రాపౌట్స్ ఉందని తెలిపారు. ప్రైమరీ లెవెల్‌లో జీరో డ్రాపౌట్స్ ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో సెకండరీ లెవెల్‌లో 2017-18లో 17.1 శాతం, 2018-19లో 13.5 శాతం, 2019-20లో 12.3 శాతం, 2020-21లో 13.9 శాతం, 2021-22లో 13.7 శాతం విద్యార్థుల డ్రాపౌట్స్ ఉందని తెలిపారు. ప్రైమరీ లెవెల్‌లో 2017-18లో 3.5 శాతం, 2018-19లో 1.9 శాతం డ్రాపౌట్స్ కాగా, తరువాత మూడేళ్లు జీరో డ్రాపౌట్స్ ఉన్నట్లు మంత్రి తెలిపారు. జాతీయ స్థాయిలో 12.6 శాతం డ్రాపౌట్స్ ఉన్నట్లు పేర్కొన్నారు.

ఎపికి రైల్వే హామీలన్నీ నెరవేర్చాలి

- కేంద్రం సాకులు చెప్పడం సరికాదు
- లోక్‌సభలో ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌ను విభజించే సమయంలో కేంద్రం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గత 9 ఏళ్లుగా డిమాండ్ చేస్తూనే ఉన్నామని, హామీలను నెరవేర్చకుండా కేంద్రం తాత్సారం చేస్తూనే ఉందని ఎంపి శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ.. రైల్వే విషయంలో కేంద్రం ఇచ్చిన హామీల్లో సౌత్‌కోస్ట్ రైల్వేజోన్ నిర్మించలేదని, కనీసం ఒక్క బిల్డింగ్ కట్టిన పరిస్థితి లేదని విమర్శించారు. ఎపి యువత ఉద్యోగాల ఎంపిక కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, కేంద్రం ఇచ్చిన హామీ మేరకు వైజాగ్‌లో రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గతేడాది బడ్జెట్‌లో రూ.7,000 కోట్లు కేటాయించామన్నామని, ఈ ఏడాది రూ.8,400 కోట్లు కేటాయించామంటున్నా, కేటాయింపులు అమలు చేసి అభివృద్ధి సాధించాలన్నారు. కొత్త రైల్వే లైన్ల నిర్మాణ ఒప్పందాలు 2014కు ముందే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంతో చేసుకుందని, కానీ అభివృద్ధి గురించి ప్రశ్నిస్తే నిర్మాణాలకు రాష్ట్రం స్థలాలు కేటాయించలేదని సాకులు చెబుతున్నారని విమర్శించారు. స్థలం ఇచ్చి అన్ని ఒప్పందాలూ రాష్ట్రం పూర్తి చేసుకుందని, కానీ నిధుల విషయంలో రాష్ట్రం ఇబ్బందిపడుతోందని అన్నారు. ఒప్పందాలు సడలించి రాష్ట్రానికి అదనపు నిధులు కేటాయించాలన్నారు. రాష్ట్రంలో నడికుడి-శ్రీకాళహస్తి కొత్త రైలుమార్గం నిర్మాణం జరగలేదన్నారు. రైల్వే వ్యవస్థను కేంద్రం బిజినెస్‌గా కాకుండా.. సర్వీస్‌గా చూడాలని సూచించారు. కోవిడ్‌కు ముందు చాలా స్టేషన్‌లలో రైళ్లు ఆగేవని, ప్రస్తుతం ఆ పరిస్థితులు లేవని అన్నారు. ఉదాహరణకు పల్నాడు జిల్లాలో పిడుగురాళ్ల విషయానికొస్తే.. గతంలో 17 రైళ్లు ఆగేవని, ఇప్పుడు 7 రైళ్లు ఆగుతున్నాయని అన్నారు. ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, వందేభారత్ వంటి రైళ్లు, అందులోని ధరలు సామాన్యునికి అందుబాటులో లేవని అన్నారు. గతంలా అన్ని స్టేషన్లలో రైళ్లు ఆగేలా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

పాఠశాలల్లో 9,86,565 పోస్టులు ఖాళీ

- ఉన్నత విద్యా సంస్థల్లో 14,606

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలోని పాఠశాలల్లో 9,86,565 పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి సుభాష్ సర్కార్ తెలిపారు. లోక్‌సభలో సోమవారం ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఎలిమెంటరీ స్కూల్స్‌లో 7,47,565 పోస్టులు, సెకండరీ స్కూల్స్‌లో 1,46,334 పోస్టులు, హయ్యర్ సెకండరీ స్కూల్స్‌లో 92,666 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఉన్నత విద్యా సంస్థల్లో 14,606 ఫ్యాకల్టీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు.

నల్లధనాన్ని నిర్వచించలేదు

'నల్లధనం' అనే పదాన్ని చట్టాల్లో నిర్వచించలేదని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి పేర్కొన్నారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 'నల్లధనం' అనే పదాన్ని ఆదాయపు పన్ను చట్టం-1961, కస్టమ్స్ చట్టం-1962, సిజిఎస్‌టి చట్టం-2017, సెంట్రల్ ఎక్సైజ్ చట్టం-1944, ఆర్థిక చట్టం పూర్వ అధ్యాయం వి. 2017 (సేవా పన్నుకు సంబంధించినది)లో నిర్వచించబడలేదని మంత్రి తెలిపారు.

మైనింగ్ కోసం 19,267 ఎకరాల అటవీ భూమి మళ్లింపు

దేశంలో మైనింగ్ కార్యకలాపాల కోసం 19,267 ఎకరాల అటవీ భూమిని మళ్లించినట్లు కేంద్ర మైనింగ్‌శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. మైనింగ్ కార్యకలాపాల కోసం ఎపిలో 31.21 ఎకరాలు, తెలంగాణలో 2,350 ఎకరాల అటవీ భూమిని మళ్లించినట్లు మంత్రి తెలిపారు. దేశంలో మొత్తం 133 ప్రైవేట్, 16 ప్రభుత్వ ప్రాజెక్టులకు అనుమతించగా, అందులో ఎపిలో ఎనిమిది ప్రైవేటు, ఒక ప్రభుత్వ ప్రాజెక్టును అనుమతించినట్లు తెలిపారు.

ఏ భాషనూ రుద్దకూడదు

దేశంలో ఏ రాష్ట్రంలోనైనా.. ఏ భాషనైనా రుద్దకూడదని కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి సుభాష్ సర్కార్ అన్నారు. లోక్‌సభలో అడిగిన ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. విద్యార్థులకు మూడు భాషల ఫార్ములా ఉందని, అందులో రెండు భాషలను ఎంపిక చేసుకోవచ్చని అన్నారు.

అగస్టా వెస్ట్‌లాండ్ స్కామ్‌తో అదానికి లింక్..!

- సింగపూర్ కంపెనీకి సంబంధాలు
- హిండెన్‌బర్గ్ వెల్లడి

న్యూఢిల్లీ : అదానీ గ్రూపునపై హిండెన్‌బర్గ్ మరో బాంబ్ పేల్చింది. దేశంలో సంచలనం సృష్టించిన రూ.3,600 కోట్ల అగస్టా వెస్ట్‌ల్యాండ్ వివిఐపి హెలికాప్టర్ల కుంభకోణం కేసుతో అదాని గ్రూపునకు సంబంధాలున్నాయని పేర్కొంది. ఈ కుంభకోణంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దాఖలు చేసిన మొదటి ఛార్జిషీట్, రెండవ అనుబంధ ఛార్జిషీట్‌లోనూ చేర్చిన సింగపూర్‌కు చెందిన కంపెనీ అదానీ గ్రూప్ సంబంధిత సంస్థ అని హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదికలో పేర్కొంది. కాగా.. 2018లో ఇడి దాఖలు చేసిన మూడో ఛార్జిషీట్‌లో అనుహ్యంగా ఆ పేరును తొలగించారని వెల్లడించింది. సింగపూర్‌లోని అధికారులు పంపిన లేఖ ఆధారంగా ఆ స్కామ్ నుంచి పేరును తొలగించారని సమాచారం.

సింగపూర్ కేంద్రంగా పని చేస్తున్న గుడామి ఇంటర్నేషనల్ పిటిఇ సంస్థ అదాని ఎక్స్‌పోర్ట్స్ కంపెనీ సంబంధిత సంస్థగా ఉంది. అదాని ఎక్స్‌పోర్ట్స్ కంపెనీనే 2002లో అదానీ ఎంటర్‌ప్రైజెస్‌గా మార్చుతూ ఆ కంపెనీ బిఎస్‌ఇకి సమాచారం ఇచ్చింది. గుడామి ఇంటర్నేషనల్ కంపెనీలో అదానికి చెందిన డైరెక్టర్ కీలక వాటాదారులుగా ఉన్నారు. గుడాని ఇంటర్నేషనల్ కంపెనీ నిలిచిపోయిందని, పొరపాటున పేరు ఇచ్చామని 2017లో సింగపూర్ అధికారులు లేఖ ఇచ్చారు. దీంతో ఇడి తన ఛార్జిషీట్ నుంచి అదాని సంబంధిత కంపెనీ పేరును తొలగించడం విశేషం.

అగస్టావెస్ట్‌ల్యాండ్ వివిఐపి హెలికాప్టర్ కేసులో 2014లో ఇడి దాఖలు చేసిన తొలి ఛార్జిషీట్‌లో సింగపూర్‌కు చెందిన కంపెనీ పేరు ఉంది. ప్రధాన నిందితుడు గౌతమ్ ఖైతాన్ కన్సల్టెన్సీ సర్వీసెస్‌తో నకిలీ ఇన్‌వాయిస్‌లను పెంచడం ద్వారా గుడామి వ్యాపారం చేస్తున్నాడని ఛార్జిషీట్ ప్రధానంగా ఆరోపించింది. 2017లో దాఖలు చేసిన రెండవ అనుబంధ ఛార్జిషీట్‌లో కూడా గుడామి ఇంటర్నేషనల్ పిటిఇ లిమిటెడ్‌ను ప్రస్తావించింది. మధ్యవర్తి రాజీవ్ సక్సేనాపై దాఖలు చేసిన ఈ ఛార్జిషీట్‌లోనూ ఆ కంపెనీల గురించి మరోసారి చేర్చింది. ఖైతాన్‌పై 2009లో ఇడి అధికారులు దాడి చేసినప్పుడు ఆ సమయంలో ఆ కంపెనీ ఉద్యోగి నుండి ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకుంది. ఫోరెన్సిక్ పరీక్షల్లో గుడామితో సహా డొల్ల కంపెనీల ద్వారా నిధులు పొందిన అనేక కంపెనీల పేర్లను గుర్తించారు. అగస్టావెస్ట్‌ల్యాండ్ స్పా 2.43 కోట్ల యూరోలను ట్యునీషియా ఆధారిత కంపెనీ ఐడిఎస్ టాన్సియాకు బదిలీ చేసింది. ఇందులోంచి 1.24 కోట్ల యూరోలను కైతాన్‌కు చెందిన ఇంటర్‌స్టెల్లర్ టెక్నాలజీస్‌కు బదిలీ చేయబడ్డాయి. ఇంటర్‌స్టెల్లర్ నగదు తీసుకోవడం, చెల్లింపుల ఆధారంగా చేసుకుని ఇడి ఛార్జిషీట్‌లో చేర్చింది.

రెవెన్యూ లక్ష్యాలకు కోత

హిండెన్‌బర్గ్ రిపోర్ట్ ప్రభావం నేపథ్యంలో అదాని గ్రూపు తన రెవెన్యూ వృద్ధి లక్ష్యం అంచనాలకు కోత పెట్టుకుందని సమాచారం. అదే విధంగా తాజా పెట్టుబడుల వ్యయాలను నిలిపివేసినట్లు తెలుస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి అదాని గ్రూపు రెవెన్యూ వృద్ధి లక్ష్యాన్ని 15-20 శాతానికి తగ్గించుకుంది. ఇంతక్రితం 40 శాతం వృద్ధి అంచనా వేసింది. మరోవైపు అదాని గ్రూపు షేర్ల పతనం కొనసాగింది. సోమవారం అదాని ఎంటర్‌ప్రైజెస్ షేర్ 7.63 శాతం తగ్గి రూ.1,706కు పడిపోయింది. అదాని పవర్ 4.99 శాతం, అదాని విల్మర్ 5 శాతం, అదాని పోర్ట్ 5.39 శాతం, ఎన్‌డిటివి 4.98 శాతం చొప్పున నష్టపోయాయి.

నిపుణుల కమిటీ నియామకానికి అభ్యంతరం లేదు

- అదానీ కేసు విచారణపై సుప్రీంకు తెలిపిన కేంద్రం, సెబీ
- కమిటీ పరిధి, సభ్యుల పేర్లను సూచిస్తామంటూ మెలిక
- శుక్రవారానికల్లా సమాచారంతో రావాలన్న సిజె

న్యూఢిల్లీ : అదానీ గ్రూపు వ్యవహారంలో చూసినట్లుగా షేర్ విలువ ఒక్కసారిగా కుప్పకూలడం వంటి వాటి ముప్పుల నుండి ఇన్వెస్టర్లను రక్షించేందుకు గానూ సెక్యూరిటీస్ మార్కెట్‌లో ప్రస్తుతమున్న నియంత్రణా వ్యవస్థ, నిబంధనలను పరిశీలించేందుకు సుప్రీంకోర్టు, నిపుణుల కమిటీని వేయడానికి తమకెలాంటి అభ్యంతరం లేదని కేంద్ర ప్రభుత్వం, సెబి సోమవారం తెలిపాయి. అయితే, ఎలాంటి ఒడిదుడుకుల నుండైనా మార్కెట్‌ను కాపాడేందుకు గానూ కమిటీ పరిధిని, నిపుణుల కమిటీ సభ్యుల పేర్లను కోర్టుకు సూచించేందుకు తమను అనుమతించాలని కేంద్రం, సెబిలు సుప్రీంకోర్టును కోరాయి. "కమిటీ పరిధి చాలా చాలా సందర్భోచితంగా వుండాలి, ఎందుకంటే అంతర్జాతీయ, దేశీయ ఇన్వెస్టర్లకు వెళ్లే అనాలోచిత సందేశం వల్ల నగదు చలామణిపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడవచ్చు, అందువల్ల సుప్రీంకోర్టు నియమించే నిపుణుల కమిటీ దీన్ని నిశితంగా పర్యవేక్షించాల్సిన అవసరం వుంది. కాబట్టి మీరు అనుమతించినట్లైతే, కమిటీ పరిధిని, సభ్యుల పేర్లను సూచిస్తూ సీల్డ్ కవర్‌లో అందజేస్తాం." అని కేంద్రం, సెబిల తరపున వాదనలు వినిపిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలిపారు. ప్రభుత్వం సూచించే ఆ సభ్యులు నైపుణ్యత కలిగిన వారై వుంటారని హామీ ఇచ్చారు. ప్రభుత్వం చేసే సూచనలు బహిరంగ కోర్టులో చర్చించడం సముచితం కాదని మెహతా పేర్కొన్నారు. ప్రస్తుతమున్న నియంత్రణా వ్యవస్థ, నియమ నిబంధనలతో సహా సంస్థల సామర్థ్యం దెబ్బతినాలని తాము భావించబోమని చెప్పారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ స్పందిస్తూ, ప్రతిపాదిత కమిటీ పరిధి, వివరాలపై నోట్‌ను సిద్ధం చేసి తదుపరి విచారణ జరిగే శుక్రవారానికల్లా తీసుకురావాల్సిందిగా సొలిసిటర్ జనరల్‌ను కోరింది. రాతపూర్వకంగా వుంటే దాన్ని తాము పరిశీలించి, చర్చించి, ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు. హిండెన్‌బర్గ్ నివేదిక సృష్టించిన ప్రకంపనలపై ఇప్పటికే తాము దర్యాప్తు ప్రారంభించామని సెబీ తెలిపింది.

చైనా గగనతలంపై పదిసార్లకు పైగా
అక్రమంగా ఎగిరిన అమెరికా విమానాలు

- చైనా విదేశాంగ ప్రతినిధి వాంగ్ విమర్శ

బీజింగ్ : చైనా అధికారుల నుంచి ఎలాంటి అనుమతి లేకుండానే గతేడాది జనవరి నుంచి పదిసార్లకు పైగా అమెరికా బెలూన్లు చైనా గగనతలంపై అక్రమంగా ఎగిరాయని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్ సోమవారం చెప్పారు. ఎదుటివారిపై అపవాదులు వేయడం, దూషించడం, ఘర్షణలు రెచ్చగొట్టేలా వ్యవహరించడానికి బదులుగా, ముందుగా తన ప్రవర్తన, వ్యవహార శైలి ఎలా వుందో అమెరికా పరిశీలించుకోవాలని సూచించారు. ఇటీవల అమెరికా గగనతలంపై ఎగురుతున్న చైనా బెలూన్‌ను అమెరికా కూల్చివేసింది. ప్రమాదవశాత్తూ ఆ బెలూన్ అమెరికా గగనతలంలోకి ప్రవేశించిందే తప్ప దాంట్లో ఎలాంటి ఉద్దేశ్యాలు లేవని చైనా ఇప్పటికే స్పష్టం చేసింది. పైగా అమెరికా అతిగా స్పందించి, తమ బెలూన్‌ను కూల్చివేయడాన్ని వాంగ్ వ్యతిరేకించారు. సాంకేతికరంగంలో తనకున్న నైపుణ్యాలను అవకాశంగా తీసుకుని అమెరికా, ప్రపంచవ్యాప్తంగా విచక్షణారహితంగా రహస్య కార్యకలాపాలకు పాల్పడడం, ఇతర దేశాల రహస్యాలను దొంగిలించడం చేస్తోందని, దీర్ఘకాలం నుండి ఇది జరుగుతోందని వాంగ్ విమర్శించారు. ఇతర దేశాల, ప్రాంతాల సార్వభౌమాధికారాన్ని, వారి ప్రయోజనాలను ఉల్లంఘించడం సర్వసాధారణమై పోయిందని విమర్శించారు. అంతర్జాతీయ చట్టాలను అతిక్రమిస్తూ, అంతర్జాతీయ సంబంధాలకు సంబంధించి మౌలిక నిబంధనలను ఉల్లంఘిస్తోందని వాంగ్ పేర్కొన్నారు. చైనాపై నిశిత నిఘాను నిర్వహించేందుకు అమెరికా తరచుగా విమానాలు, యుద్ధనౌకలను పంపుతూనే వుందన్నారు. ఈ ఏడాది జనవరి నెలలోనే దక్షిణ చైనా సముద్ర జలాల్లో 64 విమానాలు ఎగిరాయని చెప్పారు. గతేడాది వీటి సంఖ్య 657గా వుందన్నారు.

తిరస్కరించిన వైట్‌హౌస్

చైనాపై నిఘా కోసం తామెలాంటి బెలూన్లు పంపలేదని అమెరికా పేర్కొంది. దీనిపై చైనా చేసిన ఆరోపణలను అమెరికా జాతీయ భద్రతా మండలి ప్రతినిధి అండరీన్ వాట్సన్ ట్విట్టర్‌లో తిరస్కరించారు.

7,75,386 స్కూల్స్‌లో
ఇంటర్నెట్ సదుపాయం లేదు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో 7,75,386 స్కూల్స్‌లో ఇంటర్నెట్ సదుపాయం లేదని కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి సుభాష్ సర్కార్ తెలిపారు. దేశంలో 10,22,386 స్కూల్స్ ఉండగా, అందులో 2,47,000 స్కూల్స్‌లో మాత్రమే ఇంటర్నెట్ సదుపాయం ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో 45,137 స్కూల్స్ ఉండగా, 20,313 స్కూల్స్‌కు ఇంటర్నెట్ సదుపాయం ఉందన్నారు. 24,824 పాఠశాలలకు ఇంటర్నెట్ సదుపాయం లేదన్నారు. తెలంగాణలో 30,023 స్కూల్స్ ఉండగా, కేవలం 2,772 పాఠశాలలకే ఇంటర్నెట్ సదుపాయం ఉందని తెలిపారు. 27,251 పాఠశాలలకు ఇంటర్నెట్ సదుపాయం లేదన్నారు.

35వేలు దాటిన టర్కీ, సిరియా భూకంప మృతులు

ఇస్తాంబుల్ : గత సోమవారం టర్కీ, సిరియాల్లో సంభవించిన పెను భూకంపంలో మృతుల సంఖ్య ఇప్పటికే 35వేలు దాటిందని అధికారులు, వైద్య బృందాలు తెలిపాయి. ప్రకృతి విపత్తు సంభవించి వారం రోజులు గడిచినందున ఇక శిథిలాల్లో చిక్కిన వారు జీవించి వుండే అవకాశాలు మృగ్యమవుతాయని గాలింపు, సహాయక బృందాలు తెలిపాయి. అందువల్ల తమ కార్యకలాపాలను ముగించాలని భావిస్తున్నాయి. టర్కీలో ఇప్పటివరకు 31,643మంది మరణించగా, సిరియాలో 3,581మంది చనిపోయారు. దీంతో మొత్తంగా మృతుల సంఖ్య 35,224కి చేరింది. భూకంప కేంద్రం భూమిలో 18 కిలోమీటర్ల లోతున వుందని అమెరికా భౌగోళిక సర్వే తెలిపింది. పైగా గాజియన్‌తాపెకి 33కిలోమీటర్ల దూరంలో ఈ భూకంపం కేంద్రం వుంది. ఈ ప్రాంతంలో పెళుసైన కాంక్రీటుతో కట్టిన భవనాలు ఎక్కువ. దీనివల్ల త్వరగా పగుళ్లు రావడానికి లేదా కూలిపోవడానికి, లేదా ఉక్కు తుప్పు పట్టడానికి అవకాశాలు వుంటాయని అమెరికా భౌగోళిక సర్వే (యుఎస్‌జిఎస్) తెలిపింది. ఈ కారణంగానే భూకంపంలో నష్టం కూడా ఎక్కువగా వుంది. టర్కీ సహజంగానే భూకంపాలు తరచుగా వచ్చే ప్రాంతం, 2020లో వచ్చిన భూకంపంలో 33వేల మంది చనిపోయారు.

దేశంలో పలుచోట్ల
భూకంపాలు

- పరుగులు తీసిన జనం

న్యూఢిల్లీ : దేశంలోని పలుచోట్ల సోమవార భూకంపాలు సంభవించాయి. దేశ రాజధాని ఢిల్లీ, జమ్ము కాశ్మీర్, ఘజియాబాద్, పంజాబ్, గురుగ్రామ్, నోయిడాల్లో ఈ భూకంపం సంభవించింది. ఈ భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.9గా నమోదైనట్లు జాతీయ భూకంప అధ్యయన కేంద్రం వెల్లడించింది. అయితే, ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం సంభవించలేదు. ఢిల్లీ వాసులు భూకంపం కారణంగా తమకు ఎదురైన అనుభవాలను ట్విటర్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా నెటిజెన్స్‌తో షేర్ చేసుకుంటున్నారు.

ఆఫ్ఘనిస్తాన్‌లో 4.3 తీవ్రతతో భూకంపం

ఆఫ్ఘనిస్తాన్‌లో నెల రోజుల వ్యవధిలోనే మరోసారి భూకంపం సంభవించింది. భూకంప తీవ్రత 4.3గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ (ఎన్‌సిఎస్) వెల్లడించింది. 'సోమవారం ఉదయం 6.47గంటల సమయంలో ఫైజాబాద్‌కు దక్షిణ- ఆగ్నేయంగా 4.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈ భూకంపం పొడవు 71. 40, 135 కి.మీ లోతులో ఫజియాబాద్‌కి 100 కిలోమీటర్ల దూరంలో సంభవించింది' అని ఎన్‌సిఎస్ తన అధికారిక ట్విటర్‌లో ఈ మేరకు పోస్టు చేసింది. కేవలం నెల రోజుల వ్యవధిలోనే మరోసారి భూకంపం సంభవించినట్లు ఎన్‌సిఎస్ పేర్కొంది. గత నెలలో జనవరి 22వ తేదీన ఫైజాబాద్‌కు 79 కిలో సమీపంలో 4.2 తీవ్రతతో భూకంపం సంభవించింది.

జమ్ముకాశ్మీర్‌లో నియోజకవర్గాల పునర్విభజన కమిషన్
సవాలు పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం

న్యూఢిల్లీ : జమ్ము కాశ్మీర్‌లో నియోజకవర్గాల పునర్విభజన కమిషన్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం కొట్టివేసింది. పూర్వపు జమ్ముకాశ్మీర్ రాష్ట్రంలో 370వ అధికరణను రద్దు చేసిన తర్వాత ఏర్పడిన కేంద్ర పాలిత ప్రాంతంలో నియోజకవర్గాల సర్దుబాటును నిర్వహించేందుకు పునర్విభజన కమిషన్‌కు అధికారాన్ని కట్టబెట్టిన జమ్ము కాశ్మీర్ పునర్విభజన చట్టంలోని నిర్దిష్ట నిబంధన రాజ్యాంగ చెల్లుబాటును పిటిషనర్లు సవాలు చేయలేదని జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ ఎ.ఎస్.ఓఖాలతో కూడిన బెంచ్ పేర్కొంది. శ్రీనగర్ వాసులు హాజి అబ్దుల్ ఖాన్, డాక్టర్ మహ్మద్ అయూబ్ మట్టూ ఈ పిటిషన్ దాఖలు చేశారు. జమ్ము కాశ్మీర్ పునర్విభజన కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ 2020 మార్చిలో కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌ను, అలాగే 2021 మార్చిలో కమిషన్ కాలపరిమితిని పొడిగిస్తూ జారీ చేసిన నోటిఫికేషన్లను మాత్రమే వారు సవాలు చేశారని తెలిపారు. ప్రభుత్వం నోటిఫికేషన్లు జారీ చేయడానికి మూలమైన సెక్షన్ 62(2)ను పిటిషనర్లు ఎందుకు సవాలు చేయలేదంటూ కోర్టు, విచారణ సందర్భంగా వారిని ప్రశ్నించింది. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను చేపట్టేందుకు భారత ఎన్నికల కమిషన్‌కు మాత్రమే సాధికారత వుందని పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదించారు. పైగా 2011 జనాభా లెక్కల ప్రాతిపదికగా ఈ ప్రక్రియను నిర్వహించడాన్ని రాజ్యాంగంలోని 170వ అధికరణ నిషేధిస్తోందని వారు బెంచ్‌కు తెలియజేశారు. 2001 జనాభా లెక్కల ఆధారంగా జరగాలని లేదా 2026 తర్వాత జరిగే జనాభా లెక్కల వరకైనా ఆగాలని వారు వాదించారు.

మీకోసం

ఇడ్లీ, దోశల పిండి త్వరగా పులిసిపోకుండా ఉండాలంటే అందులో రెండు తమలపాకులు వేయాలి.

జీవన సౌరభం

ఆలోచించి తీసుకున్న నిర్ణయం, కష్టపడి తెచ్చుకున్న అవకాశం, ఓటమి తర్వాత వచ్చే అనుభవం, గొప్ప వ్యక్తిత్వం వల్ల వచ్చే అభిమానం ఎప్పటికీ వృధాపోవు.

బాల్యం

ఉరుకుల పరుగుల బాల్యం
చదువుల చట్రంలో బందీ అయిన వైనం
బండెడు పుస్తకాల భయం
ఆటల పాటలకు దూరం

బట్టీ పట్టే చదువుల తత్వం
మార్పులు, ర్యాంకులకై గమ్యం
పిల్లలలో సృజనాత్మక స్వేచ్ఛ లోపం
నైపుణ్యం శూన్యం..
సమాజ ప్రగతికి అవరోధం..

సినిమా, టీవీ, సెల్ ఫోన్ ప్రభావం
పిల్లల మనసులో విష సంస్కృతికి బీజం
వ్యసనాల వలయంలో
చిక్కుకుంటున్న భావితరం
బలవుతున్న బాల్యం.. భవిష్యత్తు ప్రశ్నార్థకం

స్వేచ్ఛకు అర్థం తెలియని కూనలు
విలువలు మరిచిన చిన్నారులు

ఏమీ ఎరగని పువ్వులు
రివ్వున ఎగిరే తూనీగలు..

మీలో ప్రగతిశీల మార్పు అవసరం
లోపాలు సరిదిద్దుకోవాలి అందరం
రేపటి భవితవ్యం కోసం
శాస్త్రీయ విద్యా విధానం తక్షణ కర్తవ్యం!

- ఎస్. కె. బాజీ సైదా
8897282981

ఖాళీలు పూరించండి

పిల్లలూ, ఇక్కడ కొన్ని బొమ్మలు, వాటి పక్కనే వాటి పేర్లూ ఉన్నాయి. అయితే, స్పెల్లింగ్‌లో కొన్ని అక్షరాలు లేవు. వాటిని నింపండి.



నేను గీసిన బొమ్మ

- కె. వెంకట్ ,
7వ తరగతి,
జడ్.పి. ఉన్నత పాఠశాల,
మైదుకూరు, కడప జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

గట్టి బంధానికి ఆ మూడూ ఉండాలి..

'ప్రేమ లేకపోతే ఆ జీవితం వ్యర్థం. ప్రేమ మనిషిని చెడిపోకుండా కాపాడుతుంది' అంటాడు ఓ సినీ రచయిత. మరి కొంతమంది 'ప్రేమ జీవితాలను నాశనం చేస్తుంది. నమ్మిన వాళ్లను మోసం చేస్తుంది' అంటారు. ద్వేషాన్ని వ్యక్త పరుస్తారు. ఓ కత్తికి రెండు వైపులా పదును ఉన్నట్లు చూసే దృష్టిని, ఆయా వ్యక్తుల అనుభవాన్ని బట్టి అది కనిపిస్తుంది. ఒక్కొక్కరికి ఒక్కో విధంగా జీవితంలో అనుభవం అవుతుంది. దాంతో ప్రేమ పట్ల రకరకలా అభిప్రాయాలు ఏర్పరుచుకుంటారు. మనిషి మానవ సంబంధాలకు, కుటుంబ బంధాలకు ఎక్కువ విలువ ఇస్తాడు. ఆ అనుబంధాల నుంచి పుట్టిందే ప్రేమ.

యుక్త వయసులో హార్మోన్ల ప్రభావం వల్ల ఆకర్షణ, ఆసక్తి సహజం. నచ్చిన వ్యక్తి కనిపించిన వెంటనే ఆకర్షణకు గురవుతారు. అదే ప్రేమగా భ్రమపడతారు. కుల, మత, ప్రాంతాల భేదం లేకుండా ప్రేమించుకుంటున్నారు. ఒకరి పట్ల మరొకరు ప్రేమను వ్యక్తపరచడంలో తప్పులేదు. 'ఏ స్వార్థం లేనిది... ఏ మలినం లేనిది.. ఏ కపటం లేనది ప్రేమ' అంటాడు ఓ గేయ కవి. ఒకరి ఇష్టాలను మరొకరు గౌరవించుకుంటూ ఉంటే ఆ ప్రేమ సక్రమంగా ముందుకు సాగుతుంది. నిత్యం ఎదుటివారిని అర్థం చేసుకోవడమే ప్రేమలో మొదటి గుణం. అలాకాకుండా 'నా నిర్ణయాలకు లోబడి నువ్వు ఉండాలి. ఇలాగే నడచుకోవాలి' అంటే స్వార్థమే అవుతుంది.

ప్రేమించిన మనిషి దూరం అయితే దేవదాసుగా మారడం అనేది సినిమాలో చూపించే ఓ సంఘర్షణ. నిజంగా ఆ మనిషి ఏ పరిస్థితుల్లో దూరమవ్వాల్సి వచ్చిందో పరిపక్వంతో ఆలోచన చేయాలి యువత. మోసం చేసిందని, ప్రేమని అంగీకరించలేదని కత్తితో పీక కోయడం, యాసిడ్ పోయడం ఈ కాలపు పోకడలు క్షమించలేనివి. 'ప్రేమ బాధలను సహిస్తుంది కాని ఎన్నడూ ప్రతీకారాన్ని తలపెట్టదు' అంటారు మహాత్మా గాంధీ.

ప్రేమించిన వ్యక్తే జీవితభాగస్వామి అవ్వాలని చాలామంది ఇంట్లో గొడవపడి, పెద్దలను ఒప్పించి పెళ్లిళ్ల చేసుకుంటున్నారు. ప్రేమించి పెళ్లిళ్ల చేసుకున్న కొందరు తొలినాటి శ్రద్ధ, మాటలూ, బాసలూ మర్చిపోయి గొడవలు పడుతుంటారు. కొందరు విడిపోవడానికి సైతం సిద్ధమవుతారు. అందుకే భార్యభర్తలుగా మారిన ప్రేమికుల మధ్య 3సి (కమిట్‌మెంట్, కమ్యూనికేషన్, కాంప్రమైజ్,) ఉండాలంటున్నారు నిపుణులు. ప్రేమించిన వ్యక్తి పట్ల అహం, అధికారం కనబరిస్తే అక్కడ ప్రేమ ఉండదు. భాగస్వామి/ ప్రేమించిన వ్యక్తి ప్రవర్తన పట్ల విసుగు పుడుతుంది. కలిసి ఉండాలన్న ఆసక్తి తగ్గుతుంది. దాంతో దూరం పెరిగి విడిపోతున్నారు. సినిమాలో చూపించనట్లుగా ప్రేమించిన వ్యక్తి అలాగ ఉండాలి. ఇలాగే తనని చూసుకోవాలి అనుకోవడం, డబ్బుతో ముడిపడి కోరికలు కోరడం ఈ కాలం యువత చేస్తున్న పొరపాట్లు. ఏ అంశాన్నయినా వాస్తవ కోణంలో నుంచి చూడాలి. ఏ అంశమ్మీదయినా ఇద్దరూ కలిసి మాట్లాడుకోవాలి. భిన్నాభిప్రాయాలు ఉంటే తార్కికంగా చర్చించుకోవాలి. అలా చేసినప్పుడు ఏ సమస్యకైనా పరిష్కారం దొరుకుతుంది. అలా కాకుండా ఉద్వేగంతో స్పందించటం, ఆ ఉరవడిలో మాటలు తూలటం, తీవ్రంగా ప్రవర్తించటం ...

సమస్యను మరింత జటిలం చేస్తాయి. అలా కాకుండా సంయమనం, చర్చ, సమన్వయం ఉంటే ... ఏ సమస్యనైనా చక్కదిద్దుకోవొచ్చు.

ప్రేమలో ఉండాల్సింది నమ్మకం, నిబద్ధత. మన ప్రవర్తనలో, మాటల ద్వారా ఎదుటివ్యక్తిలో ఈ అభిప్రాయాలు కలుగుతాయి. అది లోపించినప్పుడు బంధం సన్నగిల్లుతుంది. ఒక్కోసారి దూరమవుతుంది. కలిసి ఉన్నా ఒకరిపట్ల మరొకరికి గౌరవం ఉండదు. భారతదేశంలో చాలా మంది భార్యభర్తలు పిల్లలు వల్లే కలిసి జీవిస్తున్నారని నిపుణులు అంటున్నారు. ఇద్దరూ రచ్చ చేసుకోకుండా చర్చకు, సామరస్యపూర్వక సంభాషణకు అవకాశం ఇచ్చుకుంటే ఇలాంటి బలవంతపు రాజీల అవసరం ఉండదు. 'నీవ్వే నా ప్రాణం. నీవు లేకుంటే నేను లేను.. నీవే నా జీవితం' అనే మాటలు అనకపోయినా పర్వాలేదు. కానీ, మీ వల్ల పొరపాటు జరిగితే మాత్రం దానిని గ్రహించి ఒప్పుకోవటంలో తప్పులేదు. అప్పుడే ఏ బంధమైనా ఆరోగ్యంగా ఉంటుంది.

ప్రతి సంవత్సరంలాగే ఈ రోజు వాలెంటైన్స్ డేని జరుపుకుంటారు ప్రేమికులు. ప్రేమించిన వారికి కానుక ఇచ్చి తమ ప్రేమను వ్యక్తపరుస్తారు. ఇప్పుడు ప్రదర్శించే నమ్మకాన్ని, ఇష్టాన్ని పరస్పరం నిలబెట్టుకోవడమే నిజమైన ప్రేమకు అర్థం.. పరమార్థం. అలా అని భవిష్యత్తు అంతా సాఫీగా సాగిపోకపోవొచ్చు. భిన్నాభిప్రాయాలు రావొచ్చు. అప్పుడు కూడా ఒకరి పట్ల ఒకరు నమ్మకాన్ని, అర్థం చేసుకునే వైఖరిని, స్నేహపూర్వక సంభాషణ నీ కొనసాగించాలి. అలాంటి పరస్పర ఇష్టమైన గౌరవప్రదమైన ప్రయాణమే ప్రేమంటే ..!

రాగి పాత్రలో నీరు తాగుతున్నారా..

రాగి పాత్రలోని నీరు తాగడం వల్ల రాగిలోని పోషకాలు నీటిలోకి చేరి.. శరీరంలోని ఇన్ఫెక్షన్లు, బ్యాక్టీరియాతో పోరాడి అనారోగ్య సమస్యలను మన దరికి రాకుండా చేస్తాయి.. అలాగే రాగిలోని యాంటీ బాక్టీరియల్ లక్షణాల వల్ల లివర్, కిడ్నీల పనితీరు మెరుగుపడి శరీరంలోని వ్యర్థాలు బయటికి వెళ్లిపోతాయి. అయితే రాగి పాత్రలోని నీరు తాగితే కలిగే ప్రయోజనాలే కాదు.. వాటితో వచ్చే ప్రమాదాలను కూడా తెలుసుకోవాలి. ప్రముఖ పోషకాహార నిపుణురాలు కిరణ్ కుక్రేజా.. రాగి బాటిల్ లేదా పాత్రలో ఉంచిన నీటిని సరైన పద్ధతిలో తాగాలని.. అప్పుడే అది శరీరానికి మేలు చేస్తుందంటున్నారు.. రాగి పాత్రలో నీరు తాగే అలవాటు ఉన్నవారు ఈ తప్పులు చేయొద్దు అంటున్నారు.

ఇలా చేయొద్దు..

❖ మొత్తం ఆ నీటినే వాడొద్దు : రాగి పాత్రలోని నీళ్ల తాగితే ఆరోగ్యానికి మంచిదే.. కానీ, రోజంతా రాగి సీసాలో లేదా పాత్రలో నిల్వ ఉంచిన నీళ్ల మాత్రం తాగొద్దు.. దాని వల్ల కాపర్ టక్సిసిటీ అయి వికారం, మైకం, కడుపు నొప్పి వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉండడమే కాదు. లివర్, కిడ్నీల వైఫల్యానికి కూడా దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు.

❖ **ఇవి కలపొద్దు :** రాగి పాత్రలోని నీరు చాలా మంచిదని.. కొందరు ఉదయాన్నే ఖాళీ కడుపుతో నిమ్మరసం, తేనె కలిపి తాగేస్తున్నారు.. కానీ ఆ పద్ధతి మంచిదికాదు. నిమ్మరసంలోని యాసిడ్.. కాపర్‌తో రియాక్ట్ అవుతుంది. దీని కారణంగా.. కడుపు నొప్పి, ఎసిడిటీ, వాంతులు అవుతాయని పోషకాహార నిపుణులు హెచ్చరిస్తున్నారు.

❖ **ప్రతి రోజూ శుభ్రంచేయొద్దు :** రాగి పాత్రలను ప్రతిరోజూ శుభ్రం వల్ల ప్రయోజనకరమైన లక్షణాలు క్రమంగా తగ్గిపోతాయి. ప్రతి రోజూ నీటితో శుభ్రం చేసుకుంటే చాలు. అయితే, నెలకొసారి ఉప్పు, నిమ్మరసం వేసి శుభ్రం చేసుకోవాలి.

మంధానకు రికార్డు ధర

- రూ.3.40కోట్లకు బెంగళూరు కొనుగోలు
- గార్డినర్, స్కీవర్‌లకూ అత్యధిక ధర
- ముగిసిన మహిళల ప్రిమియర్ లీగ్ వేలం
- 87 ఆటగాళ్లకు జాక్‌పాట్.. 322మందికి నిరాశ

ముంబయి

ఢిల్లీ క్యాపిటల్స్

గుజరాత్

బెంగళూరు

యుపి

మంధాన, దీప్తి శర్మ, రోడ్రిగ్స్

ముంబయి: మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్)లో భారత ఓపెనర్ స్మృతి మంధాన రికార్డు ధర పలికింది. భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు(బిసిసిఐ) తొలిసారిగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వేలంలో మంధానాను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రూ.3.40కోట్ల రికార్డు ధరకు కొనుగోలు చేసింది. దీంతో డబ్ల్యూపిఎల్ తొలి సీజన్ వేలంలో మంధాన అత్యంత విలువైన ప్లేయర్‌గా రికార్డు నమోదు చేసింది. ముంబయిలోని జియో వరల్డ్ సెంటర్‌లో తొలి సీజన్‌కు 409మంది ప్లేయర్‌కు వేలం రేసులో నిలువగా.. కేవలం 87మంది ఆటగాళ్ల మాత్రమే అమ్ముడయ్యారు. మిగిలిన 322మందికి మొండిచెయ్యి లభించింది. ఆరంభ సీజన్‌లో ఆడే అవకాశం దక్కిన క్రికెటర్ల కుటుంబ సభ్యులు బంధువులకు మిఠాయిలు తినిపించి ఆనందోత్సవాల్లో మునిగారు. ఇక విదేశీ క్రికెటర్లలో బ్యాటర్ అష్లీ గార్డ్‌నర్(ఆస్ట్రేలియా), నటాలియా స్కీవర్(ఇంగ్లండ్) రూ.3.20 కోట్ల ధరతో రెండో స్థానంలో నిలిచారు. గార్డ్‌నర్‌ను గుజరాత్ జెయింట్స్, నటాలియాను ముంబయి ఇండియన్స్ కొనుగోలు చేశాయి. ఐదు ఫ్రాంచైజీలు కనీసం 24మంది తగ్గకుండా ప్లేయర్స్‌ను కొనుగోలు చేసుకోవాల్సి ఉంది. ఒక్కో ఫ్రాంచైజీ రూ.12కోట్లకు తగ్గకుండా నగదును ఖర్చుచేయాల్సి ఉంది.

అండర్ -19 ప్లేయర్స్ హవా

మహిళల ప్రీమియర్ లీగ్ వేలంలో భారత క్రికెటర్ల పంట పండింది. ముఖ్యంగా అండర్ -19 జట్టులోని కీలక ప్లేయర్స్ హవా కొనసాగింది. వీళ్లను కొనుగోలు చేసేందుకు ఫ్రాంఛైజీలు పోటీ పడ్డాయి. కోట్లు కుమ్మరించేందుకు సిద్ధపడ్డాయి. అండర్ -19 టీమ్ కెప్టెన్, లేడీ సెహ్వాగ్‌గా పేరొందిన షఫాలీ వర్మ భారీ ధర పలికింది. ఆమెను రూ.2 కోట్లకు ఢిల్లీ క్యాపిటల్స్ దక్కించుకుంది. వికెట్ కీపర్ రీచా ఘోష్‌ను రూ.1.90 కోట్లకు ఆర్సీబీ, హర్మన్‌ప్రీత్ కౌర్(ఆల్‌రౌండర్) రూ.1.80 కోట్లు, యస్టికా భాటియా (వికెట్ కీపర్) రూ.1.50 కోట్లు, రేణుకా సింగ్(పేసర్) రూ.1.50 కోట్లు, స్నేహ్ రాణా (ఆల్‌రౌండర్) రూ.75 లక్షలు పలికారు.

ఫ్రాంఛైజీలు కొనుగోలు చేసిన దేశ, విదేశీ ఆటగాళ్లు

	దేశీయ	విదేశీ	మిగులు నగదు
1. ముంబయి	17	6	---
2. గుజరాత్	18	6	రూ.5లక్షలు
3. యుపి	16	6	---
4. ఢిల్లీ	18	6	రూ.35లక్షలు
5. బెంగళూరు	18	6	రూ.10లక్షలు

అత్యధిక ధర పలికిన టాప్-5 భారత మహిళా క్రికెటర్లు..

1. స్మృతి మంధాన(బెంగళూరు) : రూ.3.40కోట్లు
2. దీప్తి శర్మ(యుపి వారియర్స్) : రూ.2.60కోట్లు
3. జెమిమా రోడ్రిగ్స్(ఢిల్లీ క్యాపిటల్స్): రూ.2.20కోట్లు
4. షెఫాలీ వర్మ(ఢిల్లీ క్యాపిటల్స్) : రూ.2.00కోట్లు
5. పూజా వస్త్రాకర్(ఢిల్లీ క్యాపిటల్స్) : రూ.1.90కోట్లు
6. హర్మన్‌ప్రీత్ కౌర్(ముంబయి) : రూ.1.80కోట్లు

అత్యధిక ధర పలికిన టాప్-5 విదేశీ మహిళా క్రికెటర్లు..

1. అష్లీ గార్డినర్(ఆస్ట్రేలియా) గుజరాత్ : రూ.3.20కోట్లు
2. ఎన్.స్కీవర్ బ్రంట్(ఇంగ్లండ్) ముంబయి: రూ.3.20కోట్లు
3. బెత్ మూనీ(ఆస్ట్రేలియా) గుజరాత్ : రూ.2.0కోట్లు
4. సోఫియా ఎక్లెస్టోన్(ఇంగ్లండ్) యుపి : రూ.1.80కోట్లు
5. ఎలిస్సా పెర్రీ(ఆస్ట్రేలియా) బెంగళూరు : రూ.1.70కోట్లు

మూడో టెస్ట్‌కు ఇండోర్ ఆతిథ్యం

ముంబయి: బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లో భాగంగా భారత్, ఆస్ట్రేలియా మధ్య మార్చి 1 నుంచి ధర్మశాలలో జరగాల్సిన మూడో టెస్టు వేదిక మారింది. మూడో టెస్టుకు ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనున్నట్లు బిసిసిఐ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ధర్మశాలలో ఔట్‌ఫీల్డ్ సిద్ధంగా లేకపోవడమే అందుకు కారణమని బిసిసిఐ ఆ ప్రకటనలో పేర్కొంది. బిసిసిఐ క్యూరేటర్ తపోష్ ఛటర్జీ ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్ క్రికెట్ సంఘం (హెచ్‌పిసిఎ) స్టేడియం పిచ్, ఔట్‌ఫీల్డ్‌ను తనిఖీ చేసి బోర్డుకు నివేదిక అందించాడు. అయితే, తొలుత ఈ మ్యాచ్‌ని విశాఖపట్నం లేదా బెంగళూరుకు మార్పు చేస్తారని పేర్కొన్న విషయం తెలిసిందే.

ఇంగ్లండ్ సునాయాసంగా..

- ఐర్లాండ్‌పై నాలుగు వికెట్ల తేడాతో గెలుపు

కేప్‌టౌన్: ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్‌లో ఇంగ్లండ్ జట్టు రెండో విజయాన్ని సొంతం చేసుకుంది. తొలి మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై నెగ్గిన ఇంగ్లండ్.. సోమవారం ఐర్లాండ్‌పై 4వికెట్ల తేడాతో గెలిచి గ్రూప్-2లో అగ్రస్థానంలో నిలిచింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఐర్లాండ్ జట్టు 18.2 ఓవర్లలో 105పరుగులకు కుప్పకూలింది. లెవీస్(36), అమె హంటర్(15) బ్యాటింగ్‌లో రాణించగా.. ఎక్లేస్టోన్, గ్లెన్‌కు మూడేసి, ఛార్లీ డీన్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఛేదనలో ఇంగ్లండ్ జట్టు 14.2 ఓవర్లలో 6వికెట్లు కోల్పోయి 107పరుగులు చేసి గెలిచింది. క్యాప్సే(51), వాట్(16) బ్యాటింగ్‌లో రాణించారు. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ క్యాప్సేకు లభించింది.

శ్రీలంకకు రెండో విజయం

న్యూలాండ్స్ వేదికగా ఆదివారం జరిగిన మరో మ్యాచ్‌లో శ్రీలంక జట్టు 7వికెట్ల తేడాతో బంగ్లాదేశ్‌పై ఘన విజయం సాధించింది. బంగ్లాజట్టు 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 126పరుగులు చేయగా.. లంక జట్టు 18.2 ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి 129పరుగులు చేసి గెలిచింది. హర్షిత(69), డిసిల్వ(41) బ్యాటింగ్‌లో రాణించారు. హర్షితకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

మహిళల టి20 ప్రపంచకప్‌లో నేడు..
ఆస్ట్రేలియా × బంగ్లాదేశ్(రాత్రి 10.30గం॥లకు)

ఆంధ్రప్రదేశ్
ప్రజల సౌకర్యార్థం
మెరుగైన రైలు అనుసంధానత

"భారతీయ రైల్వేలు దూర ప్రాంతాలను అనుసంధానం చేయగల ఒక మాధ్యమం మాత్రమే కాదు, దేశ సంస్కృతి, పర్యాటకం మరియు తీర్థయాత్ర కేంద్రాలను కలిపేందుకు కూడా ఇది ఒక ముఖ్యమైన మాధ్యమంగా మారుతోంది".

- నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

మచిలీపట్నం వరకు పొడిగించిన రైలు నం. 17216
ధర్మవరం - విజయవాడ ఎక్స్‌ప్రెస్
జెండా ఊపి ప్రారంభం

ప్రయోజనాలు
- మొదటిసారిగా తాడిపత్రి, యర్రగుంట్ల, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు తదితర ముఖ్యమైన ప్రాంతాలను మచిలీపట్నంతో అనుసంధానం
- రాష్ట్రంలో పర్యాటకం, వ్యవసాయం & ఆక్వా-కల్చర్ పరిశ్రమల బలోపేతం
- పాండురంగ స్వామి ఆలయాన్ని సందర్శించే యాత్రికులకు నేరుగా ప్రయాణించే అవకాశం
- అనుకూలమైన సమయాలలో వేగంగా మరియు సౌకర్యవంతంగా ప్రయాణం

జి. కిషన్ రెడ్డి
సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి
భారత ప్రభుత్వం
గారిచే

14 ఫిబ్రవరి 2023 | మధ్యాహ్నం 03:00 గంటలకు | విజయవాడ రైల్వే స్టేషన్

అందరూ ఆహ్వానితులే

A0207 PUB0139



దక్షిణ మధ్య రైల్వే

www.scr.indianrailways.gov.in | South Central Railway-S.C.R | @SCRailwayIndia | scrailwayindia | @scrailwayindia | SouthCentralRailway

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68